పుట్టలగండి తండా వద్ద మౌనిక హత్య కేసు ఛేదన: ప్రేమకు ముగింపుగా దారుణ హత్య 2


# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక


గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. శరత్ నాయక్ ఎన్ ఈ ఎస్ టి ఎస్ సభ్యుడిగా ఎంపిక 3

సూర్యాపేట | గురువారం | 26-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 213 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## బోటు కుట్రదారులను వదలబోం

- అనంతలో దేవుడి రథం కాల్చేశారు
- ఎవరు తప్పచేసినా తప్పించుకోలేరు
- వరదసాయం అందచేసిన సిఎం చంద్రబాబు

విజయవాడ,సెప్టెంబర్25 నిజం చెపుతాం

ప్రకాశం బ్యారేజీని ఢీకొన్న బోట్ల ఘటనలో ఖచ్చితంగా వైసీపీ కుట్ర ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బోట్లతో ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టించారని మండిపడ్డారు. విజయవాడ కలెక్టరేట్‌లో వరద బాధితులకు నష్టపరిహారాన్ని సీఎం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... కనీస బాధ్యత లేకుండా ఆంబోతుల మాదిరి వ్యవహరించారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలో రథం కాల్చేశారన్నారు. బోట్ల విషయంలో కుట్ర పన్నిన వారిని అరెస్ట్ చేస్తామని స్పష్టం చేశారు. నేను అసమర్థుణ్ని కాను.. ఎవరు ఏం తప్పు చేసినా తెలిసేలా వ్యవస్థను ఎస్టాబ్లిష్ చేస్తున్నాం. ఎవరైనా కుట్రలు పన్నితే ఖబడ్దార్ అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు.వరద నష్ట పరిహారం కోసం 13వేల మంది అదనంగా దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులకు సాయం అందిస్తామన్నారు. అనర్హులు ఉంటే ఎందుకివ్వలేక పోయామో చెబుతామన్నారు. నేనిక్కడ బటన్ నొక్కడం లేదు.. బటన్ నొక్కి ఫూల్స్ చేయడం లేదు. నేరుగా బాధితుల ఖాతాలకే సాయం అందిస్తున్నాం. కుమ్మరిపాలెంలోని 38 వార్డులోకి నీరే రాలేదు.. ఇళ్లు మునగలేదు. కొందరు రెచ్చగొట్టి గొడవలు సృష్టించే ప్రయత్నం చేశారు. వరద సాయంలో ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించను. ఎవరైనా డబ్బులు తీసుకుంటే తిరిగి ఇచ్చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్డీఆర్ఎఫ్ గైడ్ లైన్స్ మించిన స్థాయిలో ఆర్థిక సాయం అందించామన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా బాధితులకు సాయం అందిస్తున్నామని వెల్లడించారు. చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో ఆర్థిక ప్యాకేజీ ఇచ్చామన్నారు. అర్బన్ ప్రాంతాల్లో ఆర్థిక సాయం అనేది కేంద్రం నిబంధనల్లో లేదని.. కానీ బాధితులను ఆదుకోవడానికి ముందుకొచ్చామన్నారు. పంట నష్టాన్ని కూడా భారీగా పెంచామని.. సేవల్లో టెక్నాలజీని వివియోగించుకున్నామని తెలిపారు. నారాయణ, నిమ్మల రామానాయుడు, అనిత ఫీల్డులో బాగా పని చేశారని కొనియాడారు. సీనియర్ ఆఫీసర్ సిసోడియా కూడా బాగా పని చేశారన్నారు. సేవల విషయంలో ఎవ్వరూ ఊహించని విధంగా చేశామన్నారు. గృహోపకరణాలు రిపేర్లు చేయించామని.. వాహనాలకు బీమా ఇప్పించామన్నారు. గ్యాస్ స్టౌలు కూడా బాగు చేయించాం. చిన్న వ్యాపారస్తులకు సాయం అందించాం. లోన్లు రీ-షెడ్యూల్ చేయించాం. కొత్త లోన్లు ఇప్పించాం. సర్టిఫికెట్లని ఉచితంగా ఇప్పిస్తున్నాం.

## ప్రమాణాలు లేని కాలేజీల

# మూసివేతకు వెనకాడం

- స్కిల్ లేకుండా డిగ్రీ పట్టాలతో రోడ్డెక్కుతున్న విద్యార్థులు
- నాణ్యమైన విద్యను అందించడంలో కాలేజీలు విఫలం
- గంజాయికి బానిసలుగా..పెడ్లర్స్‌గా మారుతున్న యువత
- ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి
- బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్



హైదరాబాద్,సెప్టెంబర్25( నిజం చెపుతాం

నాణ్యతలేని విద్యను బోధించే ఇంజనీరింగ్ కాలేజీల గుర్తింపును రద్దు చేయడంలో వెనకాడబోమని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇంజనీరింగ్ పట్టభద్రులకు సబ్జక్టుపై కనీస పరిజ్ఞానం కూడా లేకుండా పట్టా పుచ్చుకుని వస్తున్నారని అన్నారు. ఇలాంటి వారికి ఉద్యోగాలు దొరకడం లేదని అన్నారు. స్కిల్స్ లేకుండా వస్తున్న విద్యార్థుల కారణంగా వారు ఎక్కడా రాణించలేక పోతున్నారని అన్నారు. అందుకే యువతకు స్కిల్స్ నేర్పే క్రమంలో స్కిల్ వర్సిటీని ప్రారంభించామని అన్నారు. దీనికి మహీంద్రా కంపెనీ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా అధినేతగా ఉంటారని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలన్నదే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్ ప్రారంభించి ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణలో ఉన్న యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. విద్యా బుద్దులు నేర్చొని ఉపాధి అవకాశాలతో పేరు తీసుకురావాల్సిన యువత పక్కదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, ఇతర డ్రగ్స్ మత్తులో ఊగుతోందని ఆందోళన చెందారు. డ్రగ్స్ కల్చర్ చాలా ప్రమాదకరంగా మారుతోందన్నారు రేవంత్. ముఖ్యంగా బీటెక్ విద్యార్థులు ఈ డ్రగ్స్ బారిన ఎక్కువ పడుతున్నారని ఇది మరింత ఆందోళనకరమన్నారు. వారు డ్రగ్స్ వాడటమే కాకుండా పెడ్లర్స్‌లా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని పోలీసులు ఎప్పటికప్పుడు పట్టుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం చేస్తున్నారని అన్నారు. లా ఇంజినీరింగ్ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడటానికి కాలేజీలు కూడా ఓ కారణమని ఆరోపించారు. విద్యాబోధన సరిగా లేకపోవడం, కాలేజీలో పట్టించుకునే వాళ్లు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి వస్తోందని అన్నారు. అందుకే కచ్చితంగా వీటిపై దృష్టి పెట్టాలని కాలేజీలకు సూచించారు. విద్యాబోధనపై దృష్టి పెట్టకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అవసరమైతే కాలేజీ గుర్తింపు కూడా రద్దు చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రభుత్వం తరపున యువతకు ఎన్ని విధాలుగా సాయం చేయాలో అన్ని విధాలుగా సాయం చేస్తున్నామని వాటిని అందిపుచ్చుకొని ఎదగాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే ప్రైవేటు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించే ఏర్పాట్లు కూడా చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి కోర్సులు చదవాలి ఏ విభాగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయాలో కూడా పరిశ్రమలతో చర్చిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని శాఖల్లో భర్తీ పక్రియ చేపట్టామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోదు. దీని తీవ్రతను మా ప్రభుత్వం గుర్తించింది. ఏటా 3లక్షల మంది పట్టాలు తీసుకుని బయటకు వస్తున్నారు. ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడాం. ఎలాంటి కోర్సులు చదివిన వారు కావాలని వారిని అడుగుతున్నాం. నిరుద్యోగ యువత డిమాండ్-సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి. డిగ్రీ చదివేవారు భవిష్యత్తు దిశగా ఆలోచించాలి. కొందరు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. బ్యాంకులు, బీమా రంగాల్లో ఎక్కువ ఉద్యోగాలు ఉన్నాయి. నాయకుడిగా రాణించాలన్నా నైపుణ్యం ఉండాలి. ఉద్యోగాలు, ఉపాధి లేకుంటే చెడు వ్యసనాల వైపు వెళ్లే ప్రమాదం ఉంది. బీటెక్ చదివిన వారు కూడా డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ సమస్య నిర్మూలనకు కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వం ఒక్కటే దీన్ని పరిష్కరించలేదు. అందరూ కలిస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం. మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలి. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు,

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్దరించాల్సిందే

- లేకుంటే పార్లమెంట్ వేదికగా యుద్ధం తప్పదు
- లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ




జమ్మూ,సెప్టెంబర్25 నిజం చెపుతాం

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత జమ్మూ కశ్మీరుకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించని పక్షంలో పార్లమెంట్‌లో ఇండియా కూటమి తన పూర్తి బలాన్ని ప్రదర్శించడమేగాక ఆందోళన చేపడతుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు. బుధవారం నాడిక్కడ పార్టీ అభ్యర్థుల తరఫున ఒక న్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగిస్తూ 2019లో ఇదివరకటి రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన సమయంలో జమ్మూ కశ్మీరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలన్న తన డిమాండును ఆయన పునరుద్ఘాటిస్తూ రాష్ట్ర హోదాను లాగేసుకుని ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్డం భారతదేశ చరిత్రలో ఎన్నడూ సంభవించలేదని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర హోదాను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించని పక్షంలో పార్లమెంట్ ఉభయ సభలలో తమ ఇండియా కూటమి పూర్తి బలాన్ని ఉపయోగిస్తుందని, అవసరమైతే రోడ్లపైకి వస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## వరద బాధితుల ఖాతాల్లోకి నష్టపరిహారం

**వరదలో నష్టపోయిన వాహనాలకు బీమా చెల్లింపులు**

విజయవాడ,సెప్టెంబర్25 నిజం చెపుతాం

:రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. వరద ఉధృతితో సర్వం కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది. భారీ వరదలు విజయవాడ వాసులను అంతలాకుతలం చేశాయి. భారీ వరదల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. సీఎం చంద్రబాబు సహా ప్రతీ ఒక్కరూ వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అంతేకాకుండా వరద బాధితులకు సర్కార్ వరద సహాయాన్ని కూడా ప్రకటించింది. బుధవారం నాడు సీఎం చంద్రబాబు విజయవాడ కలెక్టరేట్‌లో వరద బాధితులకు నష్ట పరిహారాన్ని అందజేశారు. విజయవాడలోని 179 సచివాలయాల పరిధిలోని ప్రజలకు ప్రభుత్వం సాయం అందిస్తుంది. నేరుగా వరద బాధితుల ఖాతాల్లోకి నష్టపరిహారం సొమ్మును జమ చేశారు. ఎన్యూమరేషన్ పూర్తి కావడంతో అర్హులైన బాధితులందరికీ వారి ఖాతాల్లో పరిహారం డబ్బులు జమ కానున్నాయి.

## వయనాడ్‌లో ప్రియాంక ఘనవిజయం ఖాయం

**కాంగ్రెస్ కార్యదర్శి కెసి వేణుగోపాల్ ధీమా**

న్యూఢిల్లీ,సెప్టెంబర్25(నిజం చెపుతాం

రాహుల్ గాంధీ ఖాళీ చేసిన వయనాడ్ లోక్‌సభ స్థానంలో ప్రియాంక గాంధీ అఖండ విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ బుధవారం ధీమా వ్యక్తం చేసింది. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ బుధవారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వయనాడ్‌లో విజయంపై తమ పార్టీ సంపూర్ణ నమ్మకంతో ఉందని తెలిపారు. ఎన్నికల కోసం పార్టీ నాయకత్వం, కార్యకర్తలు సన్నాహాలు ప్రారంభించారని, అయితే ఇంతలో వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన దుర్ఘటన చోటుచేసుకుందని ఆయన చెప్పారు. ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే కాంగ్రెస్ పార్టీ, యుడిఎఫ్ చురుకుగా వివిధ కార్యక్రమాలు చేపడతాయని ఆయన చెప్పారు. చట్ట ప్రకారం ఆరు నెలల్లో ఉప ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఏడాది నవంబర్‌తో గడువు ముగియనున్నది.

## చిట్టినాయుడు ఉంటేనే..కెసిఆర్ విలువ తెలుస్తుంది

- చేసింది చెప్పకోక పోవడం వల్లనే ఓడిపోయాం
- స్టేషన్ ఘనపూర్‌లో ఉప ఎన్నిక రావడం ఖాయం
- వరంగల్ వెస్ట్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కెటిఆర్




హైదరాబాద్,సెప్టెంబర్25నిజం చెపుతాం

ఓటమి కూడా మనకు మంచిదే.. గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుంది.. చిట్టినాయుడు ఉంటేనే కదా కేసీఆర్ విలువ తెలుస్తుంది... ఆడ బిడ్డలతో పెట్టుకుంటే రేవంత్ రెడ్డి లగ్గం పక్కా చేస్తారు అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాడు తెలంగాణభవనలో వరంగల్ వెస్ట్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. ప్రస్తుతం మనం సంధికాలంలో ఉన్నాం. ప్రతిపక్ష పాత్ర మనకు కొత్త. ఒక్క జిల్లా కమిటీలో మనం అనుకుంటే 8 వందల మందికి పదవులు ఇచ్చుకోవచ్చు. డీఎంకే పార్టీ 76 ఏళ్లుగా తమిళనాడులో రాజకీయాలు శాసిస్తోంది. 24 ఏళ్ల పార్టీ మనది. ఇంకా వందేళ్లు ఉండాలంటే మనం మరింత ధృడంగా తయారు కావాలి. వచ్చే మన ప్రభుత్వంలో వినయ్ భాస్కర్ మంత్రి అవుతారు. ప్రజలకు అందుబాటులో ఉండే వినయ్ భాస్కర్ ఓడిపోవటం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది.

## త్వరగా ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులు పూర్తి

- రానున్న నాలుగేళ్లలో 12 లక్షల ఎకరాలకు నీరు
- పాలమూరు ప్రాజెక్టులను పరిశీలించిన మంత్రులు



మహబూబ్‌నగర్,సెప్టెంబర్25నిజం చెపుతాం

పాలమూరు-రంగారెడ్డి' తమకు అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పాలమూరు జిల్లాలో ఉన్న అన్ని ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ శాసనసభ కాలంలోనే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మిగిలిన నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమ తదితర ఎత్తిపోతలు, ప్రాజెక్టుల పనులను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల మండలంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన పర్యటించారు. కిష్టారంలోని ఉదండాపూర్ జలాశయం పనులను పరిశీలించారు.

## గ్రామ పంచాయతీల సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు

తిరుమలగిరి (సాగర్)సెప్టెంబర్ 25 (నిజం చెప్తాం న్యూస్)




తిరుమలగిరి సాగర్ మండలం: నేతాపురం హెల్త్ వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛత హీ సేవా-2024 కార్యక్రమం లో భాగంగా మండలంలోని నేతాపురం , మెగ్య తండ, శీతల తండ, ధన్సింగ్ తండ, గట్టుమీది తండ గ్రామ పంచాయతీల సిబ్బందికి అన్ని రకాల ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచించడం జరిగింది. పరీక్షల అనంతరం మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి ఆర్ మౌనిక, ఏఎన్ఎం కే సరిత, ఆశ కార్యకర్తలు ఆర్ పద్మ , యం స్వప్న పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ జయంతి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 25,(నిజం చెపుతాం):

సంస్థాన్ నారాయణపురం మండల పార్టీ బిజెపి మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్,ఆధ్వర్యంలో శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,పాల్గొన్నారు. వారితోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చునబోయిన దేవేందర్ యాదవ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు నందగిరి జగత్ కుమార్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు గొల్లూరి యాదగిరి సాగర్,కట్కూరి వెంకటేష్ గౌడ్,మండల కార్యదర్శి భూసా శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి వెలిజాల శ్రీను,మండల బీజేవైఎంఉప్కాగుల్యక్షులు ఉప్కాగుల గిరిబాబు గౌడ్,కిసాన్ మోర్చా మండల కార్యదర్శి నర్రి నర్సింహ్మ, సిద్ధగోని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్య ఎంపీ పదవీ బీసీ ప్రజల కొరకు రాజీనామా చేశారా లేదా బీజేపీ కొరకు రాజీనామా చేశారా ..



లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ జలంధర్ నాయక్

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 25(నిజం చెపుతాం):బీసీ జాతీయ నాయకులు ఆర్, కృష్ణయ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ నుంచి ఎన్నిక అయ్యారు వెనుక బడిన వర్గాల నుంచి ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల తరుఫున చట్టసభల్లో పార్లమెంటు లో అందుబాటులో ఉండి పోరాటం చేయాలి కానీ మధ్యలోనే రాజీనామా లు దేనికి మీకు ఎంపీ,పదవీ బాధ్యతలు తీసుకునే ముందు బీసీ జాతీయ వ్యాప్తంగా పోరాటాలు గుర్తుకు రాలేదా అని ఇన్ని రోజులు పదవులు అనుభవించి ఆస్వాదించి బీసీ పాట ఎవరి కొరకు ఎస్సీ,ఎస్టీ, బీసీ,ప్రజలకు మోసం చేసి ఇప్పుడు బీజేపీ కి రాజ్యసభలో మెజారిటీ లేదు అనీ రాజీనామా లు ఇస్తున్నారు.ప్రజలు నటులు కారు మి నటనలు నమ్మి మోసపోనికి మీరు బీసీ లా కొరకు రాజీనామా కాదు బీజేపీ కొరకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే.అని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలంధర్ నాయక్ విలేకరుల సమావేశంలో విమర్శించారు.

## మంత్రి కోమటిరెడ్డి నీ విమర్శించే స్థాయి గొంగిడి సునీతకు లేదు : సుబ్బురి శ్రీనివాస్



యాదగిరిగుట్ట, సెప్టెంబర్25(నిజంచెపుతాం)

రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బూరు శ్రీనివాస్ అన్నారు.బుధవారం యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.గత పది సంవత్సరాల మీ బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని వేల కోట్ల రూపాయలు కమిషన్లు దొబ్బారే తప్ప అభివృద్ధి చేయలేదని, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పట్టుదలతో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రాష్ట్ర పెద్దలను ఒప్పించి కొండపైకి ఆటోలను అనుమతించి ఆటో కార్మికుల జీవితాలలో వెలుగులు నింపిన ఘనత ఎమ్మెల్యే కే దక్కుతుందన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆలేరు నియోజకవర్గ ప్రజలకు సాగు, తాగునీరు అందించాలనే నిధులు మంజూరు చేయించారని. ఆలేరు నియోజకవర్గానికి మెడికల్ కాలేజీని తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే ఎమ్మెల్యే బీర్ల కే దక్కుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలలోనే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీచేసిందని. గొంగిడి సునీత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులుచూసి ఓర్వలేక చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి వెంక రెడ్డి పై మరోసారి ఆరోపణలు చేస్తే నియోజకవర్గంలో తిరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఉప్పునూతల రాజశేఖర్ రాజపేట మండల అధ్యక్షులు రంగా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో




వలిగొండ సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం)

వలిగొండ మండల కేంద్రంలో వివిధ కుల సంఘాల నాయకులు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచంపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయకుండా పోచంపల్లి ఎస్సై కాలయాపన చేస్తున్నారని, ఘటన జరిగి ఐదు రోజులు గడుస్తున్నా నిందితులను ఇంతవరకు పట్టుకోలేకపోతున్నారని వివిధ కుల సంఘాల నాయకులు మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని చెప్పినా ఇంతవరకు దుండగులను పట్టుకోలేక నీరుగారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నిందితులను అరెస్టు చేసి శిక్షించాలని, లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, బిఎస్పి జిల్లా నాయకులు గుండు కృష్ణ, మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ మాదిగ, బీఎస్పీ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సందేల శ్రీను, జహంగీర్, అంజయ్య, లక్ష్మయ్య, లింగస్వామి, నరసింహ, ఎంఎస్ఎఫ్ నాయకులు బూడిద భాస్కర్, రాపోలు కృష్ణ, రాపోలు మల్లేష్, మాడుగుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గాడితప్పిన విద్యారంగం - గాలికి వదిలివేసిన సంక్షేమ రంగం

మిర్యాలగూడ సెప్టెంబర్ 25 (నిజం న్యూస్)



మిర్యాలగూడ: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన దీక్షను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్ దండలు వేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం గాడి తప్పి పోయిందని, విద్యాశాఖ మార్గదర్శకాలు సరైన దిశలో నడవకుంటే మిగతా శాఖలు ఎలా పని చేస్తాయో అర్థం కాదు" అని విమర్శించారు.మల్లేష్ విద్యా వ్యవస్థలో మార్పు అవసరమని, మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం పూర్తి కాకపోవడం వల్ల పేద విద్యార్థుల చదువులు అడ్డంకులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఆయన ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ గురుకుల పాఠశాలలకు స్వంత భవనాల నిర్మాణం చేపట్టాలని, దామరచర్ల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు ప్రహరీ గోడలు నిర్మించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో రూ. 8,000 కోట్ల స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని" డిమాండ్ చేశారు. 3వ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్థులకు అందించే భోజనం పరిమితమైన బడ్జెట్తో నిర్వహించడం కష్టమని, మెస్ చార్జీలు వెంటనే పెంచాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు మూడావత్ జగన్, కుర్ర సైదా నాయక్, పట్టణ కార్యదర్శి న్యూమన్, ప్రసన్న, దామరచర్ల, వేములపల్లి మండల కార్యదర్శులు వీరన్న నాయక్, పుట్ట సంపత్, నవదీప్, శ్రీకాంత్, దత్తు తదితరులు పాల్గొన్నారు.హైదరాబాద్ లో సెప్టెంబర్ 27న విద్యార్థి మహాగర్జన విద్యార్థుల కోసం ఎస్ఎఫ్ఐ హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద సెప్టెంబర్ 27న "విద్యార్థి మహాగర్జన" నిర్వహిస్తుందని, అందులో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## పుట్టలగండి తండా వద్ద మౌనిక హత్య కేసు ఛేదన: ప్రేమకు ముగింపుగా దారుణ హత్య



మిర్యాలగూడ సెప్టెంబర్ 25 (నిజం న్యూస్)

దామరచర్ల మండలం పుట్టలగండి తండా వద్ద ఈ నెల 14న వెలుగులోకి వచ్చిన యువతి మౌనిక అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. మౌనికను హత్య చేసినట్లు నిర్ధారించారు. ఈ హత్య కేసులో ప్రియుడు రూపావత్ నాగు, అతని బావ రమావత్ క్రాంతి, తల్లి రూపావత్ బుజ్జిలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.పోలీసుల విచారణలో తెలిసిందేమిటంటే, మౌనిక, నాగు ఇద్దరూ ప్రేమలో ఉన్నారు. పెళ్లి గురించి మాట్లాడినప్పుడు నాగు తిరస్కరించడం ప్రారంభించాడు. మౌనికను వదిలించుకోవాలని నిర్ణయించి, హత్యకు పథకం రచించాడు. తన బావ క్రాంతి, తల్లి బుజ్జి సహాయంతో మౌనికను పుట్టలగండి తండా వద్ద ఉన్న నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు.నిర్మానుష్య ప్రదేశంలో, నాగు మరియు క్రాంతి కలిసి మౌనికపై అత్యాచారం చేశారు. అత్యాచారం జరుగుతున్న సమయంలో బుజ్జి కాపలా వహించింది. దాని తర్వాత, మౌనికను తన చున్నీతో మెడకు బిగించి చంపేశారు. ఆత్మహత్య చేసుకున్నట్టు సీన్ క్రియేట్ చేశారు.డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, కేసు విచారణను పూర్తి చేసి నిందితులను కోర్టుకు హాజరుపర్చినట్లు తెలిపారు.

## నరసింహుడీ సేవలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

యాదగిరిగుట్ట,సెప్టెంబర్25(నిజంచెపుతాం)



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని బుధవారం మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. అర్చకులు, అధికారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన వెసులుబాటు కల్పించగా. ప్రధాన ఆలయంలో స్వయంభుని దర్శించుకుని పత్యేక పూజలు నిర్వహించారు.దర్శనఅనంతరం అర్చకులు వేదఆశీర్వచనం అందించారు.ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు.

## తడకమళ్ళకు ఆర్టీసీ బస్ సౌకర్యం లేకపోవడంపై ఆగ్రహం - -విద్యార్థులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు




మిర్యాలగూడ సెప్టెంబర్ 25 (నిజం న్యూస్)

మాడ్గులపల్లి మండలం, తడకమళ్ళ గ్రామస్తులు ఎప్పటినుండో ఆర్టీసీ బస్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి పల్లెవెలుగు (ఎర్ర) బస్ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు నిత్యం నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 4 కిలోమీటర్ల దూరంలోని తక్కెళ్ళపాడుకు మాత్రమే బస్సులు రాగా, ఆ దూరం కూడా బస్ మళ్లించకుండా తడకమళ్ళకు ఎందుకు పంపలేకపోతున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.తడకమళ్ళ మీదుగా సుర్యపేటకు కూడా ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ గారిని విన్నవించారు. "మిర్యాలగూడ నుండి సుర్యపేటకు వెళ్లే బస్సులు తడకమళ్ళ మీదుగా నడిపించగలిగితే విద్యార్థులకు, ప్రజలకు ప్రయాణం సులభం అవుతుంది," అని గ్రామస్తులు తమ విఘ్నప్తిని తెలిపారు. విద్యార్థులు కాలేజీలకు చేరుకోవడంలో ఇబ్బందులు పడుతుండగా, మహిళలు పల్లె ప్రాంతాల నుంచి మిర్యాలగూడ పట్టణానికి వెళ్లే ప్రతి రోజు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు.

తడకమళ్ళ, మాడ్గులపల్లి మండల పరిధిలోని ఇతర గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులు రావడం లేదని, ఈ విషయంలో వెంటనే స్పందించి ఎమ్మెల్యే బిఎల్ఆర్ గారు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. "4 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండగా బస్సు ఆగకుండా వెళ్లడంలో ఎంత డీజిల్ ఖర్చు అవుతుంది?" అని ప్రశ్నిస్తూ ప్రజలు బస్సు సౌకర్యంపై ఎమ్మెల్యే గారి దృష్టి సారించాలని కోరుతున్నారు.

## సామూహిక అనగాష్టమి వ్రతములు నిర్వహణ



మిర్యాలగూడ సెప్టెంబర్ 25 (నిజం న్యూస్)

రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో బుధవారం అనగాష్టమి వ్రతములు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వ్రతం అందరి కలసి ఆచరించే విశిష్ట పూజా కార్యక్రమంగా ప్రసిద్ధి చెందింది. అనగాష్టమి వ్రతం పండుగను స్త్రీలు, పురుషులు సామూహికంగా నిర్వహించడం ద్వారా కుటుంబ సౌఖ్యం, సంపదల కోసం ఆరాధనలు నిర్వహిస్తారు.

అనగాష్టమి ప్రత్యేకత.. అనగాష్టమి వ్రతం ప్రత్యేకత ప్రధానంగా కుటుంబానికి కలిగే శ్రేయోభిలాషలపై నిలుస్తుంది. ఈ వ్రతం ద్వారా దంపతులు తమ ఇంట్లో ఆనందం, శాంతిని కోరుకుంటారు. పూజాకార్యక్రమాల్లో భర్తలు, భార్యలు కలిసి పాల్గొనడం వలన వారి బంధం మరింత బలపడుతుందని భక్తులు విశ్వసిస్తారు. ఈ వ్రతం పండుగలో భక్తులు నాగ దేవత, అనగ స్వామిని పూజించడం ద్వారా ఆరోగ్యం, ఐశ్వర్యం, వంశ అభివృద్ధి సిద్ధిస్తుందని చెప్పబడుతుంది.

వైభవంగా పూజలు సామూహిక పూజా కార్యక్రమాలు రాత్రి ప్రారంభమై, ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. భక్తులు నాగ స్వామికి పాలు, పంచామృతంతో అభిషేకాలు నిర్వహించి, కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తమ కుటుంబానికి శ్రేయోభిలాషల కోసం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఆలయ కార్యకర్తలు గుండ శ్రీనివాస్, గుడుగుంట నరేందర్, మట్టయ్య సోమన్న సమర్పణలు నిర్వహించారు. వీరితో పాటు పందిరి సత్యనారాయణ, జగన్నాథ రావు, రవి కిరణ, విక్రం, అంజిబాబు, అరుణ, భాగ్యలక్ష్మి, పద్మ, చంద్రకళ, కళ్యాణి, భవాని, శారద తదితరులు పాల్గొని వ్రతంలో భాగమయ్యారు.వ్రత విశిష్టత

సామూహికంగా నిర్వహించే అనగాష్టమి వ్రతం భక్తులు భక్తి, శ్రద్ధలతో ఆచరించే పూజ. ఈ వ్రతం వల్ల కుటుంబంలో శాంతి, ఐశ్వర్యం చేకూరుతుందని, భవిష్యత్తులో మంచి ఫలితాలు పొందడానికి ఈ వ్రతాన్ని నిర్వర్తించడం అనాదిగా ఉన్న ఆచారమని పండితులు తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులకు అవగాహన

పాల్గొన్న రిజర్వ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ అనురాజ్ రంజన్

తుర్కపల్లి, సెప్టెంబర్25( నిజంచెపుతాం)




ఆర్థిక అక్షరాస్యత ,పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన ను రిజర్వ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ అనురాజ్ రంజన్, డీజీఎం జగదీష్ కుమార్,ఏజీఎం గోమతి ,విద్యార్థులకు కు తెలియపరిచారు. మండలంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ లో ఆర్బిఐ,లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత మరియు స్వేచ్ఛత హీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎల్ డి ఎం శివరామకృష్ణ ,ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి కళాబృందం చేత బ్యాంకింగ్ ప్రోడక్ట్ ,అయినా ప్రధానమంత్రి సురక్ష బీమా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా,పథకాల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు ఆఫీసర్ వంశీ, సాయి,ఫైనాన్షియల్ లీటరసీ సీనియర్ కౌన్సిలర్ నాగరాజు,నవీన్,మాధవి, శ్రీశైలం,రాము, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలోకూలీలకు అవగాహన



మునుగోడు సెప్టెంబర్ 25 (నిజం న్యూస్): మునుగోడు మండలం రత్తిపల్లి గ్రామంలోని ఉపాధిహామీ పథకంలో రైతులు పత్తి కుంటలు మరియు గొర్లకు బర్లకు షెడ్డు నిర్మాణాలకు మరియు కొత్త పనులను గుర్తించి ..కూలీలకు 300 రూపాయల కూలీ పడే విధంగా ఎలా పని చేయాలి అని అవగాహన కల్పించే కార్యక్రమంలో పాల్గొన్న రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్...

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్, రెడ్డి,ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ లు ఇండ్ల నాగరాజు,నవనీత,ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, క్లస్టర్ ఫీల్డ్ అసిస్టెంట్లు...ఉపాధి హామీ కూలీలు..రైతులు పాల్గొన్నారు...

## మిర్యాలగూడలో ఎన్ ఎస్ పి క్యాంపు గ్రౌండ్లో దసరా ఉత్సవాల ప్రారంభం .. భూమి పూజతో ఘన ప్రారంభం



మిర్యాలగూడ సెప్టెంబర్ 25 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: మిర్యాలగూడ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం గత 26 సంవత్సరాలుగా ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా దసరా ఉత్సవాలు పర్వదినం సజావుగా జరిగే విధంగా ఈరోజు భూమి పూజతో ప్రారంభమయ్యాయి. ఎన్ ఎస్ పి క్యాంపు గ్రౌండ్లో భూమి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ప్రత్యేక పూజలు చేయబడగా, పూజా కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, కుల సంఘాల ప్రతినిధులు, హిందూవాహిని, ఆర్ఎస్ఎస్ సభ్యులు, జాతీయవాదులు, విద్యావేత్తలు వంటి అనేక రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. హిందూ ఉత్సవ సమితి కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర వహించారు. దసరా ఉత్సవాలు పట్టణ ప్రజలందరి సహకారంతో విజయవంతం చేయాలని కోరుతూ, ప్రత్యేకంగా రావణ దహనం కార్యక్రమంలో పాల్గొనాలని ఉత్సవ సమితి విజ్ఞప్తి చేసింది.

## హనుమాన్ పేట అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సుజాతకు అవార్డు .. రమాదేవి సన్మానం



మిర్యాలగూడ సెప్టెంబర్ 25 (నిజం న్యూస్)

హనుమాన్ పేట అంగన్వాడీ కేంద్రం ఉత్తమ అంగన్వాడీ సెంటర్గా ఎన్నికై, ఆ కేంద్ర ఉపాధ్యాయురాలు నేమాని సుజాత ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా, హనుమాన్ పేట వార్డు కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామ్ సుజాతను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి మాట్లాడుతూ, "మున్సిపాలిటీ పరిధిలో హనుమాన్ పేటను ఆదర్శ వార్డుగా నిలిపేందుకు, మాత శిశు పోషణలో సుజాత కీలక పాత్ర పోషించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడం మాత్రమే కాకుండా, గర్భిణీ స్త్రీలకు ఆసరాగా నిలిచి, నార్మల్ ప్రసవాలకు సహాయం చేసినందుకు ఈ అవార్డు లభించింది. ఈ విజయంతో వార్డుకు ప్రత్యేక గుర్తింపును తెచ్చారు," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తిరుమలేశ్వరి, మంగ ఆయా అలదాస్ నవ్య పాల్గొన్నారు.

## కచలాపురం నుండి నేరటోని గూడెం మీదుగా సింగారం వాగు వరకు బీటీ రోడ్డు నిధులు మంజూరు



మునుగోడు సెప్టెంబర్ 25 (నిజం న్యూస్): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషితో కచలాపురం నుండి నేరటోనిగూడెం మీదుగా సింగారం వాగు వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 40 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. ఇట్టి పనులను బుధవారం ఉదయం పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయా గ్రామాల ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలగొని సత్యం, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షుడు భీమనపల్లి సైదులు, కచలాపురం సర్పంచ్ గురిజ రామచంద్ర%శీ%, సింగారం గ్రామ పెద్దలు నేరటి యాదయ్య యాదవ్ నేరటి సైదులు, నేరటి ఆంజయ్య, నేరటి స్వామి, యంపల్ల లింగయ్య, నేరటి నగేష్, యంపల్ల శంకర్, గురిజ ఉపేందర్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు...

## పార్టీ బలోపేతం దిశగా సమన్వయంతో ముందుకు -స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



మిర్యాలగూడ సెప్టెంబర్ 25 (నిజం న్యూస్)

మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ధనవత్ సిద్దు నాయక్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం రాళ్లవాగు తండాలో నిర్వహించబడింది. సమావేశంలో మాట్లాడిన ధనవత్ సిద్దు నాయక్, పార్టీ బలోపేతం కోసం కొత్త పాత నాయకుల మధ్య భిన్నాభిప్రాయాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలని, ప్రతి నాయకుడి కష్టానికి తగిన గుర్తింపు దక్కే విధంగా ముందడుగు వేయాలన్నారు. మిర్యాలగూడ అభివృద్ధి కోసం చురుకుగా పనిచేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ధనవత్ సిద్దు నాయక్ పార్టీ కార్యకర్తలకు ఉత్సాహం నింపుతూ, నియమ నిబంధనలకు కట్టుబడి ప్రజలతో మమేకమై, స్థానిక ఎన్నికల్లో విజయాన్ని సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిసిసి ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు వంకుడోతూ రవి తేజ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కిషన్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ సహా అనేకమంది సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



మునుగోడు సెప్టెంబర్ 25 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని మునుగోడు మండల అధ్యక్షులు పెంబల జానయ్య ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి సతీష్, ఉపాధ్యక్షులు ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా అధ్యక్షులు పందుల యాదయ్య, ప్రధాన కార్యదర్శి పందుల నరేష్, యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఒడిగస్వామి, మండల కార్యవర్గ సభ్యులు ధామ్ విష్ణు, దళిత మోర్చా మండల కార్యదర్శి బుడిగే పాక రవి, బూత్ అధ్యక్షులు ఏర్పుల నరేష్, ఉప్పునూతల సత్యనారాయణ, చంటి, కదారి నరసింహ, బాలస్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

## తిరుమల దేవస్థానంలో లడ్డూని అపవిత్రతకు గురిచేసిన వారిని వెంటనే శిక్షించాలి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 25,(నిజంచెపుతాం)

ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు ఆరాధ్య దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధి తిరుమలలో అత్యంత పవిత్రమైన ప్రసాదం లడ్డూను అపవిత్రం చేసిన దుర్మార్గులను శిక్షించాలని నిరసన కార్యక్రమం నారాయణపురం లోని రామాలయంలో విశ్వహిందూ పరిషత్ నారాయణపురం మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వహిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా సహా కార్యదర్శి గరిశే శేఖర్,తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతిలో ఇకనుంచి స్వయంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు గోశాలను ఏర్పాటు చేసి వాటితోటి గోవు పాల తో నెయ్యిని తయారుచేసి స్వామివారికి సమర్పించాలని ఎటువంటి టెండర్ల ద్వారా స్వీకరించరాదని డిమాండ్ చేశారు. ఇకనుంచి తిరుమల తిరుపతిలో అధికారులు గా ఉన్న అన్యమతస్తులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. దేవాదయాశాఖ వల్ల వచ్చే అదాయాన్ని ప్రభుత్వాలు అన్యామతాలకు ఖర్చు చేస్తున్నారు. భవిష్యత్తులో హిందూ వ్యతిరేక సంఘటనలు జరిగితే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు ఐతరాజస్వామి,ఉష్కాగుల గిరిబాబు,గొల్లూరి యాదగిరి,పట్నం బాలకృష్ణ,రాసమల్ల ముత్యాలు యాదవ్,సికిలమెట్ల శశికాంత్,గంగపురం సాయి,నార్సింగ్ కిషోర్,సికిలమెట్ల సాయి,జక్కిడి సందీప్,ఉపేందర్ తదితరులు,పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. శరత్ నాయక్ ఎన్ ఈ ఎస్ టి ఎస్ సభ్యుడిగా ఎంపిక - బీసీ సంక్షేమ సంఘం హర్షం



మిర్యాలగూడ సెప్టెంబర్ 25 (నిజం న్యూస్)

నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (ఎన్ ఈ ఎస్ టి ఎస్) సభ్యుడిగా గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ శరత్ నాయక్, మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల వాసిగా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయడంపై బీసీ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, డాక్టర్ శరత్ నాయక్ సామాన్య గిరిజన కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగారని ప్రశంసించారు.

లింగంగౌడ్ మాట్లాడుతూ, "గిరిజన విద్యార్థుల కోసం శ్రద్ధగా పనిచేస్తున్న డాక్టర్ శరత్ నాయక్, దేశంలోని అన్ని రాష్ట్రాలలో గిరిజన విద్యార్థులకు మరింత అవకాశాలు కల్పించాలని, ముఖ్యంగా అక్షరాస్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో గురుకుల పాఠశాలలు, కళాశాలలు, ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేయాలని కేంద్రం నుంచి ప్రోత్సాహం అందిస్తున్నారని" అన్నారు. ఇతర గిరిజన సంక్షేమ ప్రణాళికలకు ఆయన చేసిన కృషి గురించి ప్రస్తావిస్తూ, లింగంగౌడ్, శరత్ నాయక్ నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యం

మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్



చింతపల్లి :సెప్టెంబర్ 25 నిజం చెపుతాం..సమాజంలోని యువత విద్యార్థులు విద్య తో పాటు ఆట పోటీల్లో పాల్గొన్నప్పుడే మానసిక కులాసంగా మానసిక ఉల్లాసంగా ఉండవచ్చానే మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం కురుమేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 68వ డివిజన్ స్థాయి పాటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వారు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. విద్యార్థులు అధ్యాపకులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాల సాధన కోసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంజయ్య, మాజీ తాజా సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,మాజీ జెడ్పిటిసి సభ్యులు హరినాయక్,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉప్పు శ్రీశైలం,కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ అండేకార్ అశోక్,కుర్మేటి బజార్,నాదిరి రమేష్, మల్లేష్,గౌని జంగయ్య,కుర్మేటి రామకృష్ణ,బాబు,కుర్మేడ్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అనంతరెడ్డి, పీఈటి ఉపాధ్యాయులు నల్ల నరసింహ,తదితరులు పాల్గొన్నారు

## పోషణ మాసం కార్యక్రమం - సీతారాంపురం అంగన్వాడీ కేంద్రం



మిర్యాలగూడ సెప్టెంబర్ 25 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: 2024 సెప్టెంబర్ 25న ఐసిడిఎస్ మిర్యాలగూడ (యునిట్) ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ మమతా మేడం గారి ఆదేశాల ప్రకారం, పోషణ మాసం కార్యక్రమం సీతారాంపురం సెక్టార్ పరిధిలోని సీతారాంపురం 1-3 అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించబడింది. ఈ సందర్భంగా, సూపర్వైజర్ సిహెచ్ పద్మ గారు తల్లులకు కొన్ని ముఖ్యమైన అంశాలను వివరించారు. తల్లులు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాష్ స్టెప్స్ గురించి అవగాహన పొందాల్సిన అవసరం ఉందని, అలాగే అంగన్వాడీ కేంద్రంలో అందించిన పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లులకు మరింత సమాచారం:బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలి. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందించాలి. పిల్లలు వయసుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు ఉండాలని తల్లులకు గుర్తుచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు: 1. సూపర్వైజర్: సిహెచ్ పద్మ

2. అంగన్వాడి టీచర్: సిహెచ్ చంద్రకళ3. ఆశ కార్యకర్త: నాగమణి

4. గర్భిణీలు, బాలింతలు మరియు ఇతరులు

ఈ కార్యక్రమం ద్వారా తల్లులకు మరియు పిల్లలకు అవసరమైన ఆరోగ్య సూత్రాలు తెలియజేయడం జరిగింది.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన రంగ నరేష్ గౌడ్



రాజాపేట,సెప్టెంబర్ 25 (నిజంచెపుతాం)

రాజాపేట మండలం పాముకుంట గ్రామం మధిర కాష గూడెంకు చెందిన షేక్ జానీబి ఇటీవల మరణించగా బుధవారం కాంగ్రెస్ నాయకుడు రంగా నరేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల సన్న బియ్యంఅందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని పాండు, ఎండి షరీఫ్,ఎండి షరీఫ్,రంగ పాండు,రంగ వీరస్వామి,కోలిపాక వెంకట్ నర్సు,ఎండి అబ్దుల్ షేక్, చానా షేక్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## "ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషి ఫలితంగానే గంధమల్ల చెరువు నిండి అలుగు పోసుంది"



"యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్ "

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25(నిజం చెపుతాం)

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషి ఫలితంగానే ఆలేరు నియోజకవర్గంలో అతి పెద్దదైన గంధమల్ల చెరువు నిండి అలుగు పోస్తుందని కాంగ్రెస్ నాయకులు యాదగిరిగుట్ట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనడానికి గంధ మల్ల చెరువు ఉదాహరణ అని వర్షాలు లేక ఇబ్బందుల్లో ఉన్న రైతులు కష్టాలను చూసి రైతు బిడ్డ అయిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి మల్లన్న సాగర్ నుంచి వచ్చే జలాలను గంధమలకు మళ్లించి చెరువును నింపడంతో యాదగిరిగుట్ట, రాజాపేట,ఆలేరు మండలల ప్రజలు రైతాంగం అంత ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు.

## మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేసిన జెడ్పీ సీఈవో



రాజాపేట,సెప్టెంబర్ 25(నిజంచెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పీ సీఈవో శోభారాణి బుధవారం రాజపేట మండలంలో ఆకస్మిక పర్యటన చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగవేణి, మండల రెవెన్యూ అధికారి దామోదర్ లతో కలిసి కాల్వపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పొట్టి మర్రి వాగు సందర్శించారు. తదుపరి రేణిగుంట గ్రామపంచాయతీ లోని బేగంపేట వాగుని సందర్శించి తిరిగి మండల ప్రజా పరిషత్ కార్యాలయమునకు వచ్చి ప్రజా పాలన దరఖాస్తులపై వివరణ తెలుసుకుని అభ్యర్థుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తో పంచాయతీరాజ్ ఏఈ తో పనుల గురించి గురించి చర్చించి ప్రోగ్రెస్ సమర్పించవలసిందిగా ఆదేశించి తదుపరి కార్యాల రికార్డ్స్ పరిశీలించి కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. తదుపరి రెండు గంటలు కార్యాలయంలో పరిశీలన చేశారు.

# తుంగతుర్తిలో.. ఇసుక కృత్తిమ కొరతేనా?

## సరైన పోషణతోనే ఆరోగ్యం



(నిజం చెబుతాం) దినపత్రిక సెప్టెంబర్ 25 హుజూర్ నగర్ ప్రతినిధి హుజూర్ నగర్ ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం 6 నందు పోషణ ఆరోగ్య దినోత్సవం విహెచ్ఎస్ ఎన్ డి కార్యక్రమం ఈరోజు జరిగినది ఈ కార్యక్రమానికి అంగన్వాడీ 1.2.మరియు 3.4.6.15 కేంద్రాల పరిధిలోని వయసుకు తగ్గ బరువు, ఎత్తు తగ్గ బరువు ( శ్యామ్ మ్యామ్ ) లేని పిల్లలను వైద్యాధికారిని డి ఆరకల్యాణి ఆరోగ్య పరీక్షలు చేసి తల్లులకు పిల్లలకు అందించే పౌష్టికాహారం,మనం తీసుకునే రోజువారి ఆహారంలో వేటిలో సమృద్ధిగా పోషకాలు ఉంటాయో తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సోమమ్మ మాట్లాడుతూ గర్భిణీ దశ నుంచి పిల్లలకు రెండు సంవత్సరాల వయసు వరకు వెయ్యి రోజులు చాలా ప్రాధాన్యమైనవని, పోషణ మాసం కార్యక్రమం ఈ నెల చివరి వరకు కొనసాగుతుందని తెలియజేశారు. పి హెచ్ ఎన్ నూర్జహాన్ బేగం హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, విజయ శ్రీ, సావిత్రి మరియు ఆయా కేంద్రాల పరిధిలోని తల్లులు పిల్లలు అంగన్వాడీ టీచర్స్ గోవర్ధిని సునీతశాంత రాజ్యం, అక్కమ్మ, రంగమ్మ,నసీమాబేగం,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు ఆటల లో రాణించాలి



కోదాడ రూరల్ న్యూస్ తొగర్రాయి, సెప్టెంబర్ 25 ( నిజం చెపుతాం)

విద్యార్థులు గురువులను దైవముగా భావిస్తూ చదివే ఆయుధంగా ఎదగాలి విద్యార్థులు చదువుతోపాటు ఆటల లో రాణించాలని ఎస్. ఎస్. సి. 2006 - 2007 పూర్వ విద్యార్థులు అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006- 2007 పదవ తరగతి పూర్వ విద్యార్థుల తరఫున తొగర్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ క్రీడల్లో ప్రపంచ స్థాయిలో గుర్తింపు వస్తుందని చదువుకుంటూనే ఆటలాడుతూ గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. అలాగే ఈ పాఠశాలలో చదువుకునే మేమంతా ఏదో ఒక రంగంలో స్థిరపడినాము, అని విద్యార్థులు కూడా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకొని చదువు చెప్పిన గురువులను, తల్లిదండ్రులను, మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు గురువులు ను దైవంగా భావిస్తూ చదివే ఆయుధంగా విద్యార్థులు నిత్యం ప్రయత్నించాలని వారు అన్నారు. అలాగే మొదటి నుండి చొరవ తీసుకుని ఆట వస్తువులు హైదరాబాదు నుండి తీసుకొచ్చిన ఎల్ అంజయ్య సార్ కి పూర్వ విద్యార్థుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు హరికిషన్ కుమార్, ఉపాధ్యాయులు ఎల్ అంజయ్య,సాజిద్, పూర్వ విద్యార్థులు రాజు, వీరబాబు, వెంకటేష్, నారాయణ, నరేష్, విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు ప్రముఖులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట పొలాలను పరిశీలిస్తున్న సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



నేరేడుచర్ల, 25 / నిజం చెపుతాం న్యూస్ ,

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో వరి సాగులో సస్య రక్షణ చర్యలు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని సూర్యాపేట జిల్లా వ్యవసాయ -అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో వరి సాగు చేసే పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వరి పైరులో సర్వరక్షణ చర్యలు గురించి సూచనలు, సలహాలు ఇచ్చారు. వరి పైరులో ఆశించే చీడపీడల కలిగే నష్టాలు వాటిని ఎవిధంగా నివారించాలో రైతులకు అవగాహన కల్పించారు. సకాలంలో కలుపు నివారణ చర్యలు తీసుకోవాలని, పంటకు సరిపోను ఎరువులను మాత్రమే ఉపయోగించాలని, అధికమతై అనర్ధం అని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ జావిద్, ఏఈఓ నిర్మల, చిల్లేపల్లి రైతులు పాల్గొన్నారు.

## మండల విద్యా అధికారిగాబాధ్యతలు స్వీకరించిన పుట్లూరుసత్యనారాయణ రెడ్డి

ఎంఈఓ సత్యనారాయణ రెడ్డికి ఘన సన్మానం



నేరేడుచర్ల, 25 నిజం చెపుతాం న్యూస్ :

నేరేడుచర్ల ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన పుట్లూరు సత్యనారాయణ రెడ్డిని బుధవారం కాం ప్లెక్స్, గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలవాలు, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్టు మదు, ఎల్. శ్రీనివాస్, బాలు, పరుశురాములు, శ్రీనివాస రెడ్డి, వెంకటేశ్వర్లు, పీఆర్టీయు సంఘం నాయకులు సత్యనారాయణ రెడ్డి, మాతంగి సైదులు, కట్టా శ్రీనివాస్ రెడ్డి, చల్లా ప్రభాకర్ రెడ్డి, ఎంఆర్సీ సిబ్బంది ప్రతాప్ శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర్లు ప్రవీణ్,తిరుపతి, సత్యనారయణ తదితరులు ఉన్నారు.

## తుంగతుర్తిలో.. ఇసుక కృత్తిమ కొరతేనా?

- నియోజకవర్గంలో గత రెండు నెలల తరబడి ఎక్కడ కడుతున్న ఇండ్లు అక్కడనే...
- రెవెన్యూ, పోలీస్ అధికారుల చుట్టూ తిరుగుతున్న... ఇసుక పర్మిషన్ ఇస్తలేరని... సామాన్య ప్రజల గగ్గోలు.
- నియోజకవర్గ ప్రజాప్రతినిధులే.. పర్మిషన్ ఇవ్వద్దు అంటున్నట్లు ప్రతిపక్ష నాయకుల.. ఆరోపణలు.
- ఎమ్మెల్యే సహకారంతో.. పర్మిషన్ ఇప్పించాలని.. ఇంటి యజమానుల ఆవేదన



తుంగతుర్త సెప్టెంబర్ 25 నిజం చెపుతాం

గత రెండు నెలల తరబడి తుంగతుర్తి నియోజకవర్గంలో సామాన్య ప్రజలు ఇల్లు కట్టుకుందాం అని మొదలుపెట్టి కొంతమంది పైకప్పు.. మరికొంతమంది పైకప్పు పూర్తిచేసిన లోపల పనులు ఇసుక లేకపోవడంతో పనులు సాగకపోవడంతో మునిగేనక్కపై తాటి పండు పడ్డాడు చందంగా సామాన్యునికి ప్రస్తుతం ఇసుక భారంగా మారింది.గడిచిన సంవత్సరంతో పోలిస్తే, ఈ సంవత్సరంలో గత రెండు నెలలుగా సంబంధిత ఇసుక రీచ్ ల నుండి ప్రభుత్వపరమైన పనులకు లారీల కొద్ది ఇసుక రవాణా జరుగుతుండగా, నియోజకవర్గంలోని సామాన్య ప్రజలు నూతన ఇండ్ల నిర్మాణంతో మొదలుపెట్టిన కొన్ని నెలలకే ఇసుక రవాణా ఆగిపోవడంతో మూలిగే నక్క పై తాటి పండు చందంగా మారింది. గతంలో అధికారులు పర్మిషన్ కొద్దిగా ఇవ్వడంతో డబ్బులు ఎక్కువ పెట్టినప్పటికీ ఇసుక దొరికేది .ప్రస్తుతం గత రెండు నెలలుగా ఇసుక ట్రాక్టర్లు నడవకపోవడంతో, సగం లోనే పనులు ఆగిపోతున్నాయని సంబంధిత ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ప్రతిపక్ష నాయకులు మాత్రం కావాలనే నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు ,జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఎవ్వరికి ఇసుక పర్మిషన్ ఇవ్వద్దు అని చెప్పినట్లుగా ప్రతిపక్ష నాయకులు గుసగుసలాడంతో పేద ప్రజలు కూడా ఏమీ చేయలేని పరిస్థితి దాపురించినది. ఇదిలా ఉండగా మండలంలోని పేరు మోసిన నాయకులు మాత్రం ఏకంగా కాలేశ్వరం నుండి ఇంటి నిర్మాణాలకు ఏకంగా 60 నుంచి 62 వేల రూపాయలు వెచ్చించి ఇసుకను తీసుకొని వచ్చి పనులు సాగిస్తున్నారు. ప్రస్తుతం ఒక తన్నుకు 1500 చొప్పున లారీలో 30 టన్నుల ఇసుక రావడం జరుగుతుందని కిరాయి మాత్రం 15,000 నుంచి 17వేల రూపాయలు వెచ్చించి మొత్తం మీద ఒక లారీలకు 62 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి, కొనుగోలు చేసుకుని పనులు చక చక చేసుకుంటున్నారు. ఏది ఏమైనా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఇంటి నిర్మాణం చేపడుతున్న సామాన్య ప్రజలకు బాధ్యతగా పర్మిషన్ ఇవ్వవలసి ఉందని ,కృత్తిమ కొరత చట్ట విరుద్ధమని మేధావులు, పేద ప్రజలు కోరుతున్నారు...

## ప్రభుత్వ బస్తీ దవఖాన పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ , వైస్ చైర్మన్ సరిత.



ప్రజలందరికీ వైద్య సేవలు అందించాలని కోరారు.

నేరేడుచర్ల, 25( నిజం చెపుతాం న్యూస్) :

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో ప్రభుత్వ బస్తీ దవఖానవరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వార్డ్ కౌన్సిలర్ సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో బస్తీ దవఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని బస్తీ దవఖానలను అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి వైద్యాధికారి సాయిరాంను అడిగారు. దవఖానలో సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నామని, మందులు కూడా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నుంచి సరఫరా కావడం లేదని వైద్యాధికారి చైర్మన్ దృష్టికి తీసుకవచ్చారు. వెంటనే డీఎంహెచ్ కోటాచలంతో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించగా త్వరలో బస్తీ దావఖానకు సరిపడా సిబ్బందిని నియమించడంతో పాటు మందులు సరఫరా అయ్యే విధంగా చూస్తామని డీఎంహెచ్ ఓ హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలపగా మున్సిపల్ సిబ్బందితో బోర్ నుండి వాటర్ ట్యాంకుకు నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అలక సరిత, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొణతం చిన్నవెంకటరెడ్డి. 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత తదితరులు ఉన్నారు

## దిర్శించర్ల ,పెంచికల్ దిన్న గ్రామ పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్యాధికారి సౌమ్యశ్రీ



నేరేడుచర్ల, 25 / (నిజం చెబుతాం న్యూస్):

స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దిర్శించర్ల, పెంచికల్ దిన్న గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందికి బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. పెంచికల్ దిన్న పీహెచ్సీ వైద్యాధికారి సౌమ్యశ్రీ పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, ఎంపీఓ హరిసింగ్, పంచాయతీ కార్యదర్శులు రమాదేవి, శ్రీనివాసరావు, సూపర్వైజర్లు - విజయ, వైద్యసిబ్బంది హరికృష్ణ సాగర్, జానమ్మ, స్వరూప, రవి, రమేష్, నాగేశ్వరరావు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 25 / నిజం చెబుతాం న్యూస్బీ

నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో పోలీస్ సర్కిల ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాలను కలిపి సర్కిల్ కార్యాలయాన్ని నేరేడుచర్లలో ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో ఒక షీటీం ఏర్పాటు చేస్తే ప్రజలకు, మహిళలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐవెస్ఎఫ్ నాయకులు కొమర్రాజు వెంకట్, నాగరాజు తదితరుల పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానవహారం నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ.



నేరేడుచర్ల, 25 / నిజం చెపుతాం న్యూస్: స్వచ్ఛత హే సేవ-2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానవహారాన్ని నిర్వహించి విద్యార్థులకు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. తడి చెత్త, పొడి చెత్త ఆవశ్యకతను, పరిసరాల శుభ్రత గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, జూనియర్ కళాశాలఅధ్యాపకులు, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా పుట్లూరు సత్యనారాయణ రెడ్డి ఘనంగా సన్మానం



మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల 25/ (నిజం పుతాం న్యూస్):

నేరేడుచర్ల మండల విద్యాధికారిగా పుట్లూరు సత్యనారాయణ రెడ్డి పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించినారు. నేరేడుచర్ల మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి చే ఘనంగా సన్మానించనైనది.పుట్లూరు సత్యనారాయణ రెడ్డి ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల,దిర్శించర్లప్రధానోపాధ్యాయులుగా,మండల నోడల అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వీటితో పాటు నేడు మండల విద్యాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు,పెంచికల్ దిన్నె ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాస్, మేడారం ప్రధానో పరశురాములు, దాచారం ప్రధానోపాధ్యాయులు బాలు,ఎంపీపీఎస్ దిర్శించర్ల ప్రధానోపాధ్యాయులు మామిళ్ళ శ్రీనివాస్ రెడ్డి,పీఆర్టీయూ టీయస్ పాలకవీడు మండల మాజీ అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి,చింతకుంట్ల ఉపాధ్యాయులు యం.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## జమిలి ఎన్నికలతో దేశాన్ని నియంతల పాలనలోకి తెచ్చేందుకు బీజేపీ కుట్ర

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్ పహాడ్ సెప్టెంబర్ 25 నిజం చెబుతాం:

దేశంలో ఒకే మతం, ఒకే భాషా, ఒకే పన్ను లాగానే ఒకే పార్టీ ఉండేలా జమిలీ ఎన్నికలను తెచ్చేందుకు మోది ప్రభుత్వం కుట్ర చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని లింగాల గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆ గ్రామ మహాసభ షేక్ ఉస్మాన్ అలీఖాన్ అధ్యక్షతన జరిగగా ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ దేశానికి కావాల్సింది జమిలీ ఎన్నికలు కావని, దేశానికి కావలిసింది, కూడు, గూడు విద్య వైద్యం, ఉపాధి అవకాశాలు, దేశ సమైక్యత, మతసామరస్యం ప్రజలు కోరుతున్నారని నెమ్మాది అన్నారు. ప్రజలు ఎవ్వరు కూడ ఎన్నికలు గురించి మాట్లాడడం లేదని దేశంలో జరుగుతున్న మత కలహాలు, కుల, మత ప్రాంతీయ విభేదాలు గురించి, పెరిగిన నిరుద్యోగం, పెరిగిన ధరలు గురించి ఆలోచన చేస్తున్నారని బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గుర్తించకుండా సెంటు మెంట్ భావాలను రెచ్చగొట్టుతుందని నెమ్మాది తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గారెంటీలను వెంటనే అమలు చేయాలని, రైతు భరోసా, రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న నేటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది కుటుంబాలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం బిజెపి జమిలి ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదన్నారు. శ్రీలంకలో ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించి నా కమ్యూనిస్టు పార్టీని అధికారంలోకి ప్రజలు తీసుకొచ్చారని అన్నారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శిగా రెండవసారి రణపంగ బుచ్చిరాములు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, కార్యక్రమంలో మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, గ్రామ కమిటీ సభ్యులు బట్టిపల్లి ముత్తయ్య, లోడంగి మధు, రణపంగ అనిల్, ఎడవెల్లి సైదులు, నగేష్, నరసయ్య, నాగయ్య, సైదులు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

కోదాడ రూరల్ న్యూస్ కాపుగల్లు, సెప్టెంబర్ 25.( నిజం చెపుతాం )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం కాపుగల్లు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము నందు సర్వ సభ్య సమావేశము అధ్యక్షులు శ్రీ నంబూరి సూర్యం గారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా కోదాడ మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సంఘ కార్యదర్శి జానీమియా గారు ప్రారంబించగా,నంబూరి సూర్యం గారు సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పరిధిలోని కాపుగల్లు,రెడ్లకుంట గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మొదటగా అధ్యక్షులు సంఘ ఆర్థిక స్థితిగతులను రైతు సోదరులకు వివరించారు. అనంతరం రైతుల నుండి సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో సంఘ డైరక్టర్లు నల్లూరి రమేష్ గారు,ముత్తవరపు వీరయ్య గారు,మల్లెల ఆదినారాయణ గారు,బాలెబోయిన వెంకటేశ్వర్లు గారు,మల్లెల రోశయ్య గారు జిల్లా వెంకటేశ్వర్లు గారు,గుండెబోయిన వీరబాబు గారు,ఏజండ్ల సులోచన గారు,పొలంపల్లి అచ్చమ్మ గారు మరియు కాపుగల్లు మాజీ సర్పంచ్ తొండపు సతీష్ గారు మరియు గ్రామ పెద్దలు,మహిళలు సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ...

విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసిన.

వాసవి క్లబ్ అధ్యక్షుడు గేల్లీ లక్ష్మీనరసింహరావు.

నేరేడుచర్ల, 25 (నిజం చెబుతాం న్యూస్):

నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పట్టణానికి చెందిన గజవల్లి వెంకటేశ్వర్లు అందించిన నోట్బుక్స్, పెన్నుల ను బుధవారం వాసవి, వనితా క్లబ్ సభ్యులతో కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవి, వనితా క్లబ్ సభ్యులు గెల్లి లక్ష్మీనర్సింహారావు, సభ్యులు అశోక్, సత్యనారాయణ, శ్రీనివాస్, పుల్లయ్య, నరసింరావు, రాంమూర్తి, ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్ ఖాన్, జానకిరాములు, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, నాగమణి, బాణుమతి, వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



పార్వతీపురం, సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లా వ్యాప్తంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. గ్రామాలలోను, పట్టణ వార్డుల లోను గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. పార్వతీపురం మునిసిపాలిటీ పరిధిలో బుధవారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు బోనెల విజయచంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నట్లు శాసనసభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల యొక్క సమస్యలను శాసనసభ్యులు తెలుసుకున్నారు. ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, సంస్కరణలు చేపట్టి ఇది మంచి మనసున్న ప్రభుత్వం అని నిరూపించబడిందని శాసనసభ్యులు తెలిపారు. అవ్వాతాతలకు పింఛన్ రూ.4000, దివ్యాంగులకు రూ.6000 ఇస్తున్నారన్నారు. లక్షల మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించారని తెలిపారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని, 3 నెలల్లోనే రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతీ ఇంటికీ ఏడాదికి 3 వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు మహిళలకు హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకుంటూ ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పథకాన్ని దీపావళి నుండి ప్రారంభిస్తున్నామని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047 లక్ష్య సాధన కోసం రూపొందిస్తున్న డాక్యుమెంటులో ప్రజల అభిప్రాయాలకు, సలహాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నదని, కావున ప్రజలందరూ వారి యొక్క ఆలోచనలు

## ఏబులం గ్రామంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం ...







నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 25 )

గూడెం కొత్త వీధి మండలంలోని. రింతడా పంచాయతీ పరిధిలో గల ఏబులం గ్రామంలో వ్యవసాయ రైతులతో పొలం పిలుస్తుంది. కార్యక్రమానికి. మండల వ్యవసాయ అధికారిమధుసూదన్ రావు. గారు అధ్యక్షతన. జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి పంచాయతీ లో వారానికి రెండు రోజులు మంగళవారం బుధవారం రోజుల్లో రోజుకి రెండు గ్రామాలు లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరుగుతుందని అన్నారు. బుధవారం ఏబులం. రైతులందరు

సద్వినియోగం చేసుకోవాలని. తెలిపారు. రైతులకు 40 శాతం సబ్సిడీతో ఇస్తున్న వ్యవసాయ యంత్రాలనూ రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతులు సంఘాలుగా ఏర్పడితే ప్రభుత్వం నుండి రైతులకు ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.. మూడు మండలాల వ్యవసాయ అధికారి. కే . జాహ్నవి గారు చింతపల్లి శాస్త్రవేత్త శివకుమార్ గారు హాజరయ్యా

రూ. వారు మాట్లాడుతూ. పసుపు కాఫీ మిరియాలు వరి పంట సాగులపై రైతులందరికీ సులువైన పద్ధతిలో పంటలు ఎక్కువ దిగుబడి. వచ్చే లాభసాటి విధంగా మెలుకువలు తెలియజేశారు. పంట పొలం వద్ద జీవామృతం తయారు చేయడం పైన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్ .సంగీత మేడం సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబుసాగిన వీరన్న పడాల్ శ్రీరామ్

తగ్గి పెద్ద రాము అప్పారావు గొల్లూరి శ్రీరాములు టిష్ బాబు తదితరులు పాల్గొన్నారు...

## స్వచ్ఛతే శ్రీరామరక్ష



-వేగివాడలో స్వచ్ఛతాహి సేవ అవగాహన కార్యక్రమం

ఏలూరు సెప్టెంబర్ 25 ( నిజం పత్రిక ప్రతినిధి) : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే దేశాభివృద్ధి సాధ్యమని గాంధీజీ భావన.. అందుకే పారిశుధ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని వేగివాడ సర్పంచ్ దంపతులు పంది ప్రభావతి సూర్య చంద్రరావు దంపతులు అన్నారు.స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం లో భాగంగా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం వేగివాడ గ్రామ పంచాయతీ లో తాగునీటి నిర్మాణాల శు భ్రత,నిర్వహణపై అవగాహన కార్యక్రమం లో భాగంగా త్రాగునీరు ఓ హెచ్ ఆర్ ట్యాంకుల క్లీనింగ్ ,క్లోరినేషన్, నీటి నమూనాల పరీక్ష భద్రత,వ్యక్తిగత రక్షణపై సఫాయిమిత్రలకు, వారి కుటుంబాలకు అవగాహన కార్యక్రమం సర్పంచ్ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ఏవి ఎస్ ఎస్ ఆర్ బాబ్జి, పంచాయతీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే పొలం పిలుస్తోంది




ఏలూరు సెప్టెంబర్ 25( నిజం పత్రిక ప్రతినిధి) : రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని దగ్గర చేసి, వ్యవసాయ అనుబంధ రంగాలని లాభసాటిగా మార్చడమే పొలం పిలుస్తోంది కార్యక్రమం అని వేగివాడ సర్పంచ్ పంది ప్రభావతి సూర్య చంద్రరావు దంపతులు అన్నారు. దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం వేగివాడ గ్రామ పంచాయతీ నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ దంపతులు పొలం పిలుస్తోంది గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం సమీపంలోని వరి పంటను పరిశీలించి రైతులతో చర్చించారు. ఖరీఫ్, రవి కాలంలో ప్రతి మంగళవారం, బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ప్రకృతి సేద్య సిబ్బందితోపాటు,కూటమి నాయకులు,సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, రైతులకు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దీనదయాళ్ ఉపాధ్యాయ 108 వ జయంతి సందర్బంగా మొక్కలు నాటిన ఉమ్మడి కూటమి నేతలు



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా): ఉంగుటూరు నియోజకవర్గం, చేబ్రోలులో ఏకాత్మత, మానవతావాద సిద్ధాంతకర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 108 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, మాజీ ఎమ్మెల్యే, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్ కిషోర్,ఉంగుటూరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ మాలతి రాణి, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి కృష్ణారెడ్డి, టీపీడీ రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి కళ్యాణిలు పూలమాలలు వేసి, మొక్కలు నాటి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గం బిజెపి - జనసేన - టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "స్వచ్ఛతా హి సేవా" లో భాగంగా భాగంగా పారిశుధ్య కార్మికులను సత్కరించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి, బిజెపి నేత సోము వీర్రాజు



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా): దీనదయాళ్ 108 వ జయంతి సందర్భంగా "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులను పలువురు నేతలు సాలువాలతో సత్కరించి, వారికి దుస్తులను అందచేసారు. ఈ కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, మాజీ ఎమ్మెల్యే, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్ కిషోర్, ఉంగుటూరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ మాలతి రాణి, టీపీడీ రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి కళ్యాణి, ఉంగుటూరు నియోజకవర్గం బిజెపి - జనసేన - టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఈఓ -1 అసోసియేషన్ ప్రాతినిధ్యం పై స్పందించిన విద్యా శాఖ మంత్రి

ఎంఈఓ-1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం హర్షం



పార్వతీపురం సెప్టెంబరు25(నిజం చెపుతాం ప్రతినిధి) : రాష్ట్రంలో పనిచేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు -1 ల సమస్యలపై విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ స్పందించి చర్యలు తీసుకోవడం హర్షణీయమని ఎంఈఓ -1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సామల పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా పనిచేస్తున్న 679 మంది ఎంఈఓ -1లు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై ఇటీవల వెలగపూడి సచివాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని తమ అసోసియేషన్ తరపున కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగిందన్నారు.

తమ వినతిపై మంత్రి స్పందించి సంబంధిత ఉన్నతాధికారులకు తగిన చర్యల నివేదిక అందచేసే విధంగా చర్యలు తీసుకున్నారని, అందులో భాగంగా మెమో నంబర్ 2547219 సర్వీసెస్/ఎ 1 /2024 ఉత్తర్వులను ప్రభుత్వ అదనపు కార్యదర్శి మల్లెపోగు భాస్కర్ విడుదల చేస్తూ, తనకు కాపీ పంపించారని సామల తెలిపారు.ఎంఈవో-1లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ ఇవ్వాలని, జీవో నంబర్ 89 ప్రకారం జాబ్ చార్ట్ విధులు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎంఈఓ కార్యాలయాలకు నిర్వహణ నిధులు (ఎమ్మార్సీ గ్రాంట్స్) విడుదల చేయాలని, ఎంఈవో-1ల విధి నిర్వహణకు వాహన సౌకర్యం కల్పించాలని, ఎంఈఓ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మాణం చేయాలని, ఖాళీగా ఉన్న ఎంఈఓ1 పోస్టులు భర్తీ చేయాలని మంత్రిని కోరామన్నారు. తమ సమస్యల పట్ల స్పందించిన విద్యా మంత్రి లోకేష్ కు ఎంఈవో-1 అసోసియేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు రాష్ట్ర నాయకులు సామల సింహాచలం, బి రవి నాయక్ తెలిపారు.

# ప్రైవేట్ ఆసుపత్రులలో సేవలపై కమిటి



పార్వతీపురం, సెప్టెంబర్ 25(నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రైవేట్ ఆసుపత్రులలో సేవలపై కమిటిని నియమించి తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ సమీక్షించారు. ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఆధునిక యంత్రాలు, మందులు గమనించాలన్నారు. ముఖ్యంగా అనిస్తేషియా సేవలు అందుబాటును నిశితంగా పరిశీలించి నివేదికలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. అనిస్తీషియా లేకుండానే సేవలు అందిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో మాతా శిశు మరణాలు జరగరాదని జిల్లా కలెక్టర్ అన్నారు. మృతికి కారణమయ్యే అధికారులు, సిబ్బంది పట్ల చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మాతృ మరణాల పట్ల సంబంధిత కమిటి పక్కాగా పరిశీలన జరపాలని ఆయన ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితుల పట్ల పూర్తిగా సమాచారం ఉండాలని ఆయన అన్నారు. గర్భిణీలను ఆసుపత్రిలో చేర్చినపుడు సంబంధిత ఆసుపత్రి మంచి వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వివిధ ఆసుపత్రుల్లో జరిగిన మాతృ మరణాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఆసుపత్రిలో ఒక నెలలో జరిగిన ప్రసవాలు, అందులో హై రిస్క్ కేసులు విధిగా గుర్తించి నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఏ ప్రాంతంలో ఎక్కువ హై రిస్క్ కేసులు ఉంటాయో అటువంటి ప్రాంతాల్లో మరిన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అభా ఐడి కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. రక్త హీనతపై దృష్టి సారించాలని, హిమోగ్లోబిన్ స్థాయి 9 గ్రాముల కంటే తక్కువగా ఉంటే దానిని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఫీడర్ అంబులెన్సులు వెళ్లే పరిస్థితి లేని గ్రామాల జాబితా సమర్పించాలని ఆయన ఆదేశించారు.

వ్యాధుల నివారణకు ప్రణాళిక ఉండాలివ్యాధుల నివారణకు ముందస్తు ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో కిడ్నీ, కంటి వ్యాధులు, గుండె జబ్బులు, నరాల సంబంధిత తదితర వ్యాధులు నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలను రూపకల్పన చేయాలని ఏరియా, సామాజిక ఆసుపత్రుల సూపరింటెండెంట్ లను కోరారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులను గణనీయంగా నివారించాలని ఆయన చెప్పారు. వచ్చే సంవత్సరం మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తి లేకుండా ఇప్పటి నుండే పక్కా ప్రణాళికతో ముందడుగు వేయాలని ఆయన సూచించారు. అవసరమైతే డ్రోన్ లను వినియోగించి లార్వా నాశనం చేయుటకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సికిల్ సెల్ ఎనిమియాను పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ పార్వతి, జిల్లా టిబి నివారణ అధికారి ఎం నారాయణ రావు, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా టి జగన్మోహన రావు, ఆర్ బి ఎస్ కె జిల్లా సమన్వయ అధికారి డా పి ఎల్ రఘు కుమార్, జిల్లా మలేరియా అధికారి వై మణి, సహాయ మలేరియా అధికారి సూర్య ప్రకాష్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకోసం పూర్తిగా సిద్దంగ ఉన్న ప్రభుత్వం

**-ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



ఏలూరు సెప్టెంబర్ 25( నిజం పత్రిక ప్రతినిధి) :తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకోసం పూర్తిగా సిద్దంగ ఉన్న ప్రభుత్వం అని , 100 రోజుల్లో 100 విజయాలను కూటమి ప్రభుత్వం సాధించింది అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెంచిన ఫించన్ తో పాటు పాత బకాయిలను కలిపి అధికారంలోకి వచ్చిన మొదటి నెల లోనే రూ.7 వేలు ఫించన్లు అందించామని అన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు పరిమితి 5లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని అన్నారు. చంద్రన్న భీమా పేరు మార్చిన జగన్ భీమా ద్వారా ధీమా లేకుండా చేసి, ఎన్నో పేద కుటుంబాలను రోడ్డున పడేసారని, ఇలాంటి జగన్ లు మన ప్రజాస్వామ్యంలో ఉండటం మన దురదృష్టం అని అన్నారు. గడిచినా 5ఏళ్లలో భీమా అందక ఎంతో మంది పేద కుటుంబాలు రోడ్డున పడ్డారు అని అన్నారు. పెళ్లి కానుకలు ఏమయ్యాయి జగన్ ఎంత మందికి ఇచ్చావ్?..అంటూ జగన్ ను దుయ్యబట్టారు.. తల్లికి వందనం కింద ప్రతి తల్లికి అకౌంట్లో డబ్బులు జమచేసి మీ రుణం తీర్చుకుంటాము అని అన్నారు. జిల్లా కలెక్టర్ గా భాధ్యతలు తీసుకున్న నాటి నుంచి జిల్లా ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కలెక్టర్ వేట్రి సెల్వి పనితీరు ఎంతో అభినందనీయం అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కొనియాడారు.ఆదేశాలు ఇచ్చేసాం అని అనుకోకుండా ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పర్యటించి స్వయంగా తెలుసుకుని పరిష్కరిస్తూ జిల్లా కలెక్టర్ చూపిన చొరవ ప్రభుత్వ అధికారులతో పాటు కూటమి నాయకులకు కూడా ఎంతో ఆదర్శనీయం అని అన్నారు. చేరుకునే మార్గం ఎంతో ప్రమాదకర పరిస్థితిలో ఉన్నప్పటికీ ఉప్పుటేరు బ్రిడ్జి నీ పరిశీలించామని ఆమె రైల్వే ట్రాక్ వద్దకు చేరుకుని, ఉప్పుటేరు ను పరిశీలించి, యుద్ద ప్రాతిపదికన వరద నీరు పోయేలా చర్యలు చేపట్టారు కాబట్టే కొల్లేరు పెను ప్రమాదం నుంచి తప్పించుకుంది.ఇందుకు మా కొల్లేరు ప్రజల తరపున కలెక్టర్ వెట్రి సెల్వీ గారికి, ఎస్పీ కొమ్మి ప్రతాప్ కిషోర్ గారికి మా అభినందనలు తెలియచేస్తున్నాను" అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు..అనంతరం పోతునూరు గ్రామంలో జరిగిన "పొలం పిలుస్తుంది" కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జీ ఘంటసాల వెంకటలక్ష్మి, టిడిపి మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), బొప్పన సుధా, నంబూరి నాగరాజు, లావేటి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటీ మోహన్, మోతుకురి నాని, గృహ నిర్మాణ శాఖ పీ డీ, దెందులూరు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఆర్డీవో ఖాజావలి, ఎం పీ డీ ఓ శ్రీలత, తాసిల్దార్ సుమతి, పోతునూరు, దోసపాడు, కొవ్వలి గ్రామాలకు చెందిన పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ దరఖాస్తుకు గడువు పెంపు



జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, (సెప్టెంబర్ 25: ) డిసెంబర్ 24న జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ఎన్ఎంఎంఎస్ కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు అక్టోబర్ మూడవ తేదీ వరకు గడువు పొడిగించింట్లు జిల్లా విదాశాఖాదికారి పి. బ్రహ్మాజీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పరీక్షల కార్యాలయపు వెబ్సైటు వెబ్ సైటు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .బీస్ ఈ .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ నందు

తేది. 05-08-2024 నుండి అందుబాటు లో ఉంచడమైనదని తెలిపారు. ప్రింటెడ్ నామినల్ రోల్ మరియు ఒరిజినల్ ఎస్బిఐ కలెక్ట్ రసీదు లను జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయం, పాడేరు నందు అక్టోబర్ 14వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు మరియు వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 8వ తరగతి చదువుతూ, కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షలు లోపు ఉన్న విద్యార్ధులు అందరు ఈ పరీక్ష వ్రాయుటకు అర్హులని తెలిపారు. నమోదు చేసే సమయములో విద్యార్థి ఆధార్ కార్డ్ లో ఉన్న విధంగానే విద్యార్థి పేరు నమోదు చేయాలని, ధరఖాస్తు చేసుకొనుటకు ధ్రువపత్రాలు అవసరంలేనప్పటికీ, పరీక్ష వ్రాసే సమయమునకు అన్ని ధ్రువపత్రములు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పరీక్ష రుసుము ఓ.సి., బి.సి. విద్యార్థులకు రూ.100/- లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50/- లు చెల్లించాలన్నారు. పూర్తి వివరాలు కొరకు ప్రభుత్వ పరీక్షల సంచాలకుల వారి కార్యాలయ వెబ్ సైటు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .బీస్ ఈ .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ నందు గానీ లేదా జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయం, పాడేరు నందు గానీ తెలుసుకోవలసినదిగా కోరారు.

# రైతుబజార్లో వేలం పాట తగునా!?



ఽకొందరి కోసం కుట్ర రాజకీయాలు చేస్తున్న రైతు అధికారులు-

పౌర సంక్షేమ సంఘం నేత దూసర్లపూడి

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా): కాకినాడ రైతు బజార్ లో ఇంగ్లీష్ కాయగూరలు అమ్ముకునే వారికి నెలవారీ అద్దె ప్రాతిపదికగా దుకాణాలు కేటాయించిన యంత్రాంగం వాటికి వేలం పాటల మీద అద్దెలు నిర్ణయించే ప్రణాళిక తీసుకు రావడం వెనుక కుట్ర జరుగుతున్నదని పౌర సంక్షేమ సంఘం నేత దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. ఎటువంటి అద్దెలు లేకుండా ఇక్కడి కాయగూరలు అమ్ముకునే అవకాశం ఇచ్చిన యంత్రాంగం ఇటీవల కాలంలో కొందరి పైలాపచ్చీసు వాతావరణం కారణంగా పిఠాపురం ప్రాంతానికి చెందిన కొంతమంది, కాకినాడ రూరల్ కు చెందిన రైతులతో పొసగక అక్కడి మాజీ ఎమ్మెల్యే కి ఇక్కడి కలెక్టర్ కు తప్పుడు పిర్యాదులు చేసి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి పని చేయలేదు అంటూ తప్పుడు సంకేతాలు ఇచ్చి రైతు బజార్ నుండి వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారని రమణ రాజు తెలిపారు. ఇదే విషయం మీద కాకినాడ సిటీ ఎమ్మెల్యేకి దగా పడుతున్న రైతులు చింతల పూడి రవి ద్వారా ఎమ్మెల్యే వనమాడి వేంకటేశ్వర రావు ను కలిసి తమ బాధలు చెప్పుకోగా న్యాయంగా వ్యాపారం చేసుకుంటున్న మీకు ఇక్కడ దగా జరగదని రైతు మార్కెట్ అధికారితో మాట్లాడ డం జరిగినా ప్రతీ మంగళ వారం వీరి మీద ప్రతాపం చూపిస్తున్న ధోరణి ఎక్కువయ్యిందన్నారు.ఇంగ్లీష్ కాయగూరలు అమ్ముకునే హక్కు కొంతమందికే ఇవ్వగా ఇతర రైతులు కూడా ఇంగ్లీష్ కాయగూరలు తెచ్చి అమ్మడం వలన వీరు తీవ్రంగా నష్టపోతు న్నారన్నారు. రైతు బజార్ అధికారి తమ కేమీ తెలియదన్నట్లుగా లోపాయికారీగా కుమ్మక్కు కావడం వలన జడివాన లాగా విరుచుకు పడుతున్న దుస్థితి ఏర్పడిందన్నా రు. గత ప్రభుత్వంలో ఇదే ధోరణి వుండడం వలన ఇక్కడి రైతులు హైకోర్టు ను ఆశ్రయిం చారు. కోర్టులో వాద నలు మొదలు కాకుం డానే ఇక్కడి కాకినాడ రూరల్ రైతులపై అధికారి ప్రతాపాలు ఎక్కువయ్యాయన్నారు. బదిలీలు లేకుండా కొనసాగుతున్న తీరు వలన కొందరి అధికా రిగా మారారన్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వాస్తవాలు గ్రహించి రూరల్ రైతులకు అన్యాయం జరగకుండా చూడా లన్నారు. రూరల్ ఎమ్మెల్యే పంతం వేంకటేశ్వర రావు వాస్తవాలు తెలుసుకుని రైతు బజారు రూల్స్ ప్రకారం నిర్వహణ చేయించాలన్నారు. అడ్డగోలుగా తెస్తున్న సర్క్యులర్స్ వెనుక వున్న కుట్రలను నియం త్రణ చేయాలన్నారు. అనుమతించిన రూల్స్ ప్రకారం ఇంగ్లీష్ కాయ గూరలు అమ్ముకునే రైతుల నుండి నెల వారీ అద్దెలు చెక్కించుకుం టున్న రైతు బజార్ యంత్రాంగం అదే రూల్స్ అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రూల్ అమలులో ఉండాలన్నారు. రైతు బజార్ లో జరుగుతున్న కుట్రలకు రైతులు బలికాకుండా వుండేందుకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు స్పందించాలని కోరారు. ఈ అంశంపై రైతు బజార్ ప్రగతి కోసం చర్చా వేదిక నిర్వహిస్తామని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు తెలిపారు.

# రూరల్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు సర్వే



జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు (సెప్టెంబరు 25) గిరిజన ఉత్పత్తులతో గ్రామీణ చిన్న తరహాపరిశ్రమల పార్కు ఏర్పాటు చేయడానికి సమగ్రమైన సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ, వ్యవసాయ, ఉద్యాన వన, డి.ఆర్.డి. ఏ, పశు సంవర్ధక శాఖ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులతో పరిశ్రమల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పడానికి గల అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయాలని చెప్పారు. గిరిజన ప్రాంతంలో, కాఫీ, మిరియాలు, పైనాపిల్, సీతా ఫలాలు, అల్లం, పసుపు,చింతపండు, క్యాబేజీ, టమోటాలను ఎక్కువగా రైతులు సాగు చేస్తున్నారని చెప్పారు. చింతపల్లి మండలం గొందిపాకలు ప్రాంతంలో పరిశ్రమ నెలకొల్పితే గిరిజనులకు ప్రయోజన కరగంగా ఉంటుందని అన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ముందుగా చింతపల్లి మండలంలో ఏర్పాటు చేయడానికిడిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని చెప్పారు. స్వయం సహాయక సంఘాలను పరిశ్రమ స్థాపనలో భాగ స్వామ్యం చేయాలని పేర్కొన్నారు.

వచ్చేనెల 2వ తేదీ నాటికి సర్వే పూర్తి చేయాలని, పరిశ్రమ నెల కొల్పడానికి

అవసరమై భూ సేకరణ పనులు పూర్తి చేయాలని చెప్పారు. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రైతులకు, మహిళా సంఘాలకు ఆర్థికాభివృద్ధికి దోహద పడతాయని, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. వారపు సంతలలోచిన్న,చిన్న మార్పులు ఏర్పాటు చేయాలని చెప్పారు.సత్తీస్ ఘర్ నుండి వచ్చిన రూరల్ రినైసాన్స్ సంస్థ డైరెక్టర్ ప్రఖార్ అండ్లే మాట్లాడుతూ చత్తీస్ ఘర్ లో ఏర్పాటు చేసిన రూరల్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాట్లపై పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు దోహద పడుతుందన్నారు. గ్రామీణ ఉత్పతతి వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. స్థిరమైన జీవ వైవిద్యం ఏర్పడుతుందన్నారు. బస్తర్లో చింతపండు ఎక్కువగా పండుతోందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులపై ఏర్పాటు చేసిన చిన్న తరహా పరిశ్రమల గురించి వివరించారు. అక్కడ సి. మార్పులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు రెండు ఎకరాల భూ విస్తీర్ణం ఉండాలని పేర్కొన్నారు. రూ.2 కోట్ల మూలధన పెట్టుబడి ఉండాలని, యంత్ర పరికరాలకు రూ.40 లక్షలు, శిక్షణా కార్యక్రమాలకు రూ.35 లక్షలు, సాంకేతిక సహకారానికి రూ.5 లక్షలు నిధులు అవసరం ఉంటాయని అన్నారు. ఐదు గ్రామాలకు ఒక క్లస్టరుగా చేసి ఒక గ్రామంలో ఇండస్ట్రియల్పార్కు ఏర్పాటు చేయడం వలన స్థానిక గిరిజనుల ఆర్థిక సాధికారతకు దోహద పడుతుందన్నారు.

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీవాణిధర్ రామన్, సహాయ సంచాలకులు ఎం. నవీన్ కుమార్, డి. ఆర్. డి. ఏ. పి. డి. వి. మురళి, జిల్లా వ్యసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, పి. హెచ్. ఓ ఎన్. అశోక్, పి. ఐ.యు ప్రోగ్రాం అధికారి రాంగోపాల్, పశు వైద్యాధికారి డా. రాజ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు తెగించి కాలువ దాటి 20 కిలోమీటలర్లు మోసుకెళ్తున్న అంగన్వాడీ సరుకులు



అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి బ్రిడ్జి

అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఎ. ధారకొండ పంచాయతీ గొల్లపల్లి గ్రామనీకి చెందిన అంగన్వాడిలో పనిచేస్తున్న ముర్ల సీతమ్మ ఈ నేల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా కొట్టుకో పోయాయి నడింవీధి గొల్లపల్లి మధ్యలో కాలువ కుడా పూర్తిగా కొట్టుకో పోవడం జరిగింది



ప్రాణాలు తెగించి కాలువ దాటి 20 కిలోమీటలర్లు మోసుకెళ్తున్న అంగన్వాడీ సరుకులు ఈ లాంటి గ్రామలకు అధికారులు గుర్తించి బ్రిజ్జి మంజూరు చేయగలరని అధికారులని వేడుకుంటున్నాను ముర్ల కోటేశ్వరరావు

మండల తెలుగు యువత అధ్యక్షులు

## రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి: శాస్త్రవేత్త అమర జ్యోతి

నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)25- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం కట్టెంపూడి, పిటిపర్రు గ్రామాలలో పొలంబడి కార్యక్రమం జరిగింది. సైంటిస్ట్ డాక్టర్ అమర జ్యోతి, జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ సునీత, పొన్నూరు ఏడిఏ రామకోటేశ్వరి రైతులతో క్షేత్ర ప్రదర్శన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వరిలో చీడపీడలు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. తైవాన్ స్ప్రేయర్లు, వరి కోత యంత్రాలు, ట్రాక్టర్ పనిముట్లు కావాలని రైతులు అధికారులను కోరారు.

## దేరాల గ్రామంలో అసంపూర్తిగా ఆగిపోయిన అంగన్వాడి భవనం

అధికారులు స్పందించి త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తులు ఆవేదన

నిజం న్యూస్ జి కే కొత్తవిది మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 25 )జీకే విధి మండల పరిధిలో గల దేరాల గ్రామం,,,లో అంగన్వాడీ భవనం టీడీపీ ప్రభుత్వం లో మంజురు కాగా,, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వాళ్ళ,, మధ్యలో ఆగి పోయింది,, కూటమి ప్రభుత్వం బాధ్యత వహించి ఈ యొక్క అంగన్వాడీ భవనం,, పూర్తి చేయవలసింది గ్రామస్తులు ఆవేదన

## 10 లక్షల విలువచేసే రేషన్ బియ్యం పట్టివేత.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)25- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు బాపట్ల నుంచి రేషన్ బియ్యం లోడుతో వస్తున్న లారీని బుధవారం పొన్నూరు రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఎస్ఐ కిరణ్ కుమార్ కథనం ప్రకారం బాపట్ల వైపు నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని ముందస్తు సమాచారంతో చింతలపూడి దగ్గర మాటు వేసామన్నారు. సుమారు10లక్షల విలువచేసే రేషన్ బియ్యం,లారీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు సేకరిస్తున్నామన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 25 నిజం న్యూస్వరంగల్ జె ఎస్ ఎం హై స్కూల్లో టిఆర్ఎస్ ఏంఏ ఆధ్వర్యంలో మరియు వడ్డప్ప ( ట్రస్మా) వరంగల్ జిల్లా అధ్యక్షుడు చల్ల నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేయడం జరిగింది అన్నారు. ఉద్యోగ వృత్తిలో ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైనది అన్నారు సమాజంలో ఏ ఉద్యోగం చేయాలన్న ఏ బిజినెస్ చేయాలన్న విద్య చాలా అవసరమని అన్నారు . తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుల గురువులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి స్నేహ ప్రగతి హై స్కూల్ కరెస్పాండెంట్ కోడూరి అశోక్ కుమార్ ఉపాధ్యాయ బృందం సంధ్యారాణి మధుకర్ వేమలత సర్జన్ రోజా ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బీర్రు మధుకర్ మాట్లాడుతూ నాకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డికి మరియు ప్రత్యేకంగా స్నేహ హై స్కూల్ కరస్పాండెంట్ కోడూరి అశోక్ కుమార్ గార్లకు కృతజ్ఞతలు తెలిపినారు.

## దొంగచాటు పెంపకం.. అక్రమ రవాణా..

### - మరిపెడలో పల్టీ కొట్టిన వాహనం లో నిషేధిత క్యాట్ ఫిష్ .



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 25 నిజం న్యూస్ కొరమీనుకు మీసాలుండవు. క్యాట్ ఫిష్‌కు పెద్ద మీసాలుంటాయి. ఇక రెండూ నల్లగా జిగురుగా ఉంటాయి. దీంతో వ్యాపారులు మీసాలు తీసేసి కొరమీను పేరుతో అమ్మేస్తారు. కొర్రమీనుకు, క్యాట్ ఫిష్‌కు తేడాలు తెలియనివారు దాన్నే కొరమీను అనుకుని కొనేస్తుంటారు. ఇదీ మార్కెట్‌లో నిత్యం జరిగే మోసం. అటు- రహస్య పెంపకాలు, ఇటు- మోసాల అమ్మకాలతో క్యాట్ ఫిష్‌ల దందా కొనసాగుతూనే ఉంది. ఎక్కువగా కొల్లేరు, గోదారి జిల్లాల్లో కొందరు అక్రమదారులు క్యాట్‌ఫిష్‌ను యదే శ్ఛగా పెంచుతున్నట్లు సమాచారం. అయితే ఇటీవల కాలంలో అక్కడ పోలీసులు, సంబంధిత శాఖల అధికారుల నిఘా ఎక్కువ కావడంతో రూటుమార్చిన అక్రమార్కులు ప్రకా శం జిల్లాకు మకాం మార్చారు. ప్రకాశం, గుంటూరు, బాపట్ల, నెల్లూరు తదితర జిల్లాల్లో క్వారీలు మైనింగ్, అటవీ ప్రాంతాలు ఉన్నందున చిన్న చిన్న చెరువులు, క్వారీ గోతులు, మురిగిపోయిన పచ్చబడిన తటాకాలను పెంపకానికి అనువుగా చేసుకుంటున్నారు. ఇక్కడి నుంచే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు రవాణా చేస్తూ హొట ళ్ళు, రేస్టారెంట్లకు సరఫరా చేస్తున్నారు. ముఖ్యంగా తమిళనాడు, ఒరిస్సా, కర్నాటక, తెలంగాణా ఉత్తరాది రాష్ట్రాలకు చేరవేస్తున్నారు. అనేక సందర్భాల్లో పోలీసులు, అధికారులు అక్రమ రవాణా అవుతున్న క్యాట్‌ఫిష్ వాహనాలను పట్టుకున్నారు.

### డెడ్లీ ఫిష్‌పై నిషేధం..

డెడ్లీ ఫిష్‌గా పిలువబడే క్యాట్ ఫిష్‌ల పెంపకంపై నిషేధం ఉంది. అయినా పలు ప్రాంతాల్లో రహస్యంగా పెంచుతున్నారు. భారత్‌లో క్యాట్ ఫిష్‌ల పెంపకాలతో పాటు అమ్మడాన్ని కూడా నిషేధించారు. ఈమేరకు సుప్రీంకోర్టు కూడా నిషేధం చాలని ఎప్పుడో ఆదేశించింది. ఈ ఫిష్‌ను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో నిషేదిత జాబితా లో చేర్చింది. గతంలో చాటు-మాటు-గా జరిగే పెంపకాలు ఇప్పుడు కొందరు అక్రమార్కులు దర్జాగా చేపల చెరువుల పేరుతో వీటిని పెంచుతున్నారు. కుళ్ళిన మాంసమే ప్రధాన ఆహారంగా పెరిగే ఈ క్యాట్ ఫిష్ కేవలం ఆరునెలల్లోనే 20 కేజీల బరువు వరకు పెరుగుతుంది. ఈ చేపల పెంపకంతో పర్యావరణం దెబ్బతినడమే కాకుండా భూగర్భ జలాలు, వాతావరణం కలుషితమవుతుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవాలి

### - ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25,( నిజం న్యూస్)ఈ నెల 28.09.2024 తేదీన జిల్లా కోర్ట్ లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నదని కావున జాతీయ లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసుల పై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలనిమహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. అలాగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారు. కాబట్టి రాజీ మార్గమే రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా సిబ్బందికి సూచించారు. అలా లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్ మరియు కోర్ట్ కానిస్టేబుళు మరియు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అలాగే న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలని అన్నారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదగ్గ కేసులలో రాజీ శాతం పెంచాలని సూచించారు. కోర్ట్ ఆవరణలో ఈ నెల 28.09.2024 నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహింపబడుతుందని అన్నారు.కావున ఈ అవకాశాన్ని రాజీ కాదగ్గ కేసులు ఉన్నవారు సద్వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

## ఇందిరా మహిళాశక్తితో ఆర్థిక ప్రగతి

### -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
### - రుద్రవరంలో యూనిట్లు ప్రారంభించిన ప్రభుత్వ విప్



వేములవాడ, సెప్టెంబర్ 25(నిజం చెపుతాం)ఇందిరా మహిళాశక్తి పథకంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..బుధవారం వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ఓపెన్ జిమ్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.అనంతరం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అంబేద్కర్ స్వయం స్వసక్తి సంఘం వారి ఆద్వర్యంలో డైరీ పార్లర్, శ్రీ లక్ష్మీ స్వయం స్వసక్తి సంఘం వారి ఆద్వర్యంలో లేడీస్ ఎంపోరియంను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.

## ముఖ్యమంత్రికి మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టవా

### - మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలి
### - సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్:





సిరిసిల్ల కలెక్టరేట్, సెప్టెంబర్ 25, (నిజం చెపుతాం)మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలను అందించాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించి స్థానికంగా ఉన్నటువంటి పిఆర్సి, పీఎఫ్, ఈఎస్ఐ తదితర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ తెలుగులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రం అశోక్ గార్లు మాట్లాడుతూ, పట్టణాలను పచ్చదనం పరిశుభ్రంగా ఉంచడం కోసం ఎండ వాన చలిలో అనునిత్యం అనేక సంవత్సరాలుగా పని చేస్తూ సేవలందిస్తున్న మునిసిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మున్సిపల్ అధికారులకు, పాలక వర్గాలకు కార్మికులతో పని చేయించుకోవడం పై చూపిస్తున్న శ్రద్ధ వారి సమస్యల పరిష్కరించడం పైన ఎందుకు చూపించడం లేదని మండిపడ్డారు. మున్సిపల్ శాఖ మంత్రిగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి బాధ్యతలలో ఉన్నారు కాబట్టి వెంటనే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలని, అదే విధంగా జిల్లాలోని సిరిసిల్ల - వేములవాడ మున్సిపాలిటీలలో స్థానిక సమస్యలపై వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గారు ఆది శ్రీనివాస్ గారు ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్ గారి సమక్షంలో మున్సిపల్ అధికారులు, యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని లేకుంటే అక్టోబర్ 8వ తేదీ చలో హైదరాబాద్ మున్సిపల్ డైరెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, అన్నల్దాస్ గణేష్, నక్క దేవదాస్, సందుపట్ల పోచమల్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కాసారపు శంకర్, దొబ్బల లచ్చయ్య, బత్తుల దేవరాజు, రెడ్డి మల్ల రాజయ్య, వేల్పుల బాలయ్య, ఉమ, శంకరవ్వ, లక్ష్మి, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లు ఘనంగా చేయాలి

### - వేములవాడ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్:హాజరైన జిల్లా కలెక్టర్:






వేములవాడ, సెప్టెంబర్ 25, (నిజం చెపుతాం)రానున్న బతుకమ్మ, దసరా పండగ ఉత్సవాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు ఘనంగా చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆధ్వర్యంలో రైతు వేదిక ఆవరణలో వేములవాడ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ,రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరగడం వలన గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుతుందని, రానున్న దసరా బతకమ్మ దీపావళి పండగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా గ్రామాల్లో ఉన్న స్పెషల్ ఆఫీసర్లు, ఇన్చార్జిలు ప్రభుత్వం తరపున చూడాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే నేటి నుంచే వాటిని పరిష్కరిస్తూ పండగ నాటికి సరియైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారులు, ప్రజలు చెప్పేది వింటూ ముందుకు పోతుందని, గ్రామాల్లో ప్రధాన కూడళ్లను సుందరంగా చూపరులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు.

### గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలి..

గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, ఇన్చార్జిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆయా గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ప్రతి వీధులలో, ప్రధాన కూడళ్లలో వీధిలైట్ల వెలిగేల చూడాలని, ప్రభుత్వం అందించే సూచనలను సలహాలు పాటిస్తూ ముందుకు పోవాలన్నారు.ఇంటి నిర్మాణ పర్మిషన్ విషయంలో అధికారులు జాప్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని, అనుమతుల మంజూరు విషయంలో ఏమైనా ఇబ్బందులు వస్తే పై అధికారులను సంప్రదించాలన్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆయా మండలాల స్పెషల్ ఆఫీసర్లతో, గ్రామ కార్యదర్శులతో గ్రామాలలో ఏ ఏ సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. వారు చేపడుతున్న పనులు, శానిటేషన్, విద్యుత్ దీపాలు, ఇంటి నిర్మాణ పర్మిషన్ లు,పెండింగ్ పనుల వివరాలపై ఆరా తీశారు. ప్రతీ రోజూ గ్రామాల్లో శానిటేషన్ పనులు నిర్వహించాలని, పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు.. వీధిలైట్లు వెలిగేలా చూడాలని పేర్కొన్నారు. ప్రతీ గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు పేర్లు, ఫోన్ నెంబర్ లు తో సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో రోడ్డు కు ఇరువైపులా పిచ్చిమొక్కలను తొలగించాలని పేర్కొన్నారు. పంచాయితీ రాజ్ వ్యవస్థ లో ఉన్నా విదులను నిర్వర్తించాలని పేర్కొన్నారు.రానున్న బతుకమ్మ దసరా పండగ నాటికి గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఇంచార్జీ డీపీఓ శేషాద్రి, డీఎల్పీఓ గీత, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహొద్యోగి శస్త్ర చికిత్స కోసం విరాళం అందించిన రాచకొండ పోలీసు సహొద్యోగులు అభినందించిన కమిషనర్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 25( నిజం న్యూస్ ) రాచకొండ సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో హోం గార్డుగా విధులు నిర్వర్తిస్తున్న పి.ధరమ్ సింగ్, హెచ్ జి . నంబర్ .966, అనారోగ్యం (బ్రెయిన్ ట్యూమర్) కారణంగా ఈ నెల 17వ తేదీన దిల్‌షుక్‌నగర్‌లోని కమలా హాస్పిటల్‌లో చేరి శస్త్రచికిత్స చేయించుకోవడం జరిగింది. తమ తోటి ఉద్యోగికి మానవతా దృక్పథంతో వైద్య చికిత్స కోసం తోడ్పాటు అందించేందుకు 25-09-2024 నాటికి మొత్తం రూ.2,25,543/-లను రాచకొండలోని కార్ హెడ్ క్వార్టర్స్ వివిధ స్టేషన్ల సిబ్బంది విరాళంగా అందించారు. కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ బుధవారం నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో సదరు హోమ్ గార్డ్ కుటుంబ సభ్యులకు ఆ మొత్తాన్ని అందజేశారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమం తమ ప్రథమ ప్రాధాన్యం అని, ఇబ్బందుల్లో ఉన్న సిబ్బందిని వీలైనంత మేరకు అండగా ఉంటామని పేర్కొన్నారు. తమ సహొద్యోగి కుటుంబానికి సహాయం అందించిన పలు రాచకొండ పోలీసు స్టేషన్లు అంబర్ పేట సిబ్బందిని కమిషనర్ అభినందించారు.

## ఉత్తమ ప్రైవేట్ ఉపాధ్యాయులుగా నాగుల ప్రతిభ, నాగుల వనజ

చందుర్తి సెప్టెంబర్ 25(నిజం న్యూస్): మంగళవారం రోజున తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన చందుర్తి మండలం లోని జోగాపూర్ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయినీలు నాగుల ప్రతిభ, నాగుల వనజ లను తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ స్టేట్ మాజీ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మరియు జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్ లు కరీంనగర్ లోని పద్మనాయక కల్యాణ మండపంలో మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పురుడు పోసిన 108 సిబ్బంది



సిరిసిల్ల, సెప్టెంబర్ 25(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం సిరికొండ గ్రామానికి చెందిన పోతురాజు అనిత 30 (సం) భర్త శేఖర్ అను గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కి కాల్ చేయగా సమాచారం అందుకున్న 108 సిబ్బంది టెక్నీషియన్ శ్రీకాంత్ పైలెట్ మనోజ్ లు ఘటన స్థలానికి చేరుకొని చికిత్స కోసం సిరిసిల్ల పట్టణం లోని జిల్లా హాస్పిటల్ కు తరలిస్తూ ఉండగా మార్గం మధ్యలో పురిటినొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ లోనే చికిత్స చేయగా పండంటి ఆడబిడ్డకి జన్మనిచ్చింది.తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని హాస్పిటల్ వైద్యులు ప్రకటించారు. సకాలంలో స్పందించి పురుడు పోసిన అంబులెన్స్ టెక్నీషియన్ శ్రీకాంత్ మరియు పైలెట్ మనోజులను కుటుంబ సభ్యులు మరియు హాస్పిటల్స్ సిబ్బంది అభినందించారు

## ఎఎంసి ఛైర్మెన్ స్వరూప - తిరుపతి లను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



తంగళ్లపల్లి, సెప్టెంబర్ 25, (నిజం చెపుతాం) నూతనంగా నియామకమైన సిరిసిల్లా ఎఎంసి ఛైర్మెన్ వెలుముల స్వరూప - తిరుపతి రెడ్డి లను కాంగ్రెస్ పార్టీ తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ జె(టోనీ) ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా శాలువతో సన్మానించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ ఛైర్మెన్ నేరెళ్ల నర్సింగం, డైరెక్టర్ లు పొన్నాల పర్శరాము, ఆరేపల్లి బాలు, మాజీ ఎంపీటీసీ బైరినేని రాము, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, చెన్నమనేని ప్రశాంత్, కొత్త రవి, మీరాల శ్రీనివాస్, మనోజ్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన పోచమ్మ యూత్



ముస్తాబాద్, సెప్టెంబర్ 25, (నిజం చెపుతాం) ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల పారిశుద్ధ్య కార్మికుడు మీస లక్ష్మీపతి అనే వ్యక్తి గ్రామ పంచాయతీ విధులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందడం జరిగింది. వారు చేసిన ఎనలేని సేవలను గుర్తుంచుకొని కుటుంబ సభ్యులను పరామర్శించిన పోచమ్మ యూత్ సభ్యులు ముస్తాబాద్ పట్టణ ప్రజలు వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందచేయడం జరిగింది. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ఇంకెవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని పోచమ్మ యూత్ సభ్యులు కోరడం జరిగింది. ఇంకా ఎవరైనా నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్లు ఉంటే మా పోచమ్మ యూత్ కు తెలియజేస్తే అలాంటి కుటుంబాలకు ముందుకు వచ్చి సాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పోచమ్మ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



వీర్నపల్లి, సెప్టెంబర్ 25, (నిజం చెపుతాం) బీజేపీ మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తూ, వీర్ణపల్లి మండల కేంద్రంలోని పలు బూత్ లలో రంగంపేట 15 బూత్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమము చేయడము జరిగింది. ఇందులో మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి, లకావత్ సతీష్, విద్యాసాగర్, శ్రీకాంత్, దర్ సింగ్, పంబల రమేష్, నక్క సతీష్, కాషిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ అర్జున్ రావుకు విప్లవ జోహార్లు

## - జిఎల్బికేఎస్,టిజిఎల్బి కేఎస్-ఐ ఎఫ్టియు



రామగుండం సెప్టెంబర్ 25, నిజం న్యూస్.గోదావరి లోయయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్ టీ యు) స్థాపకుల్లో ఒకరైన అర్జున్ రావు కుటుంబం శ్రీకాకుళం ప్రాంతం నుండి గోదావరిఖని ప్రాంతంకు వచ్చి స్థిరపడింది సింగరేణి కార్మికుడిగా జీడీకే 5 ఇంక్లైన్, 5 %నూ %. గనుల్లో ల్యాంఫ్ పిట్టరుగా పనిచేసేవారు, 1978-81లో విప్లవ కార్మిక సంఘం జి ఎల్ బి కే ఎస్-ఐఎఫ్ టియు స్థాపకుల్లో ఒకరిగా ఉండి యూనియన్ అభివృద్ధికి పనిచేశాడు.యాజమాన్య నిరంకుశ చర్యలు పోలీస్ నిర్బంధం గుండా దాడులను ఎదుర్కొని నిలబడ్డాడు.ఆయన రెండు రోజుల క్రితం శ్రీకాకుళం జిల్లాలో తన సొంత గ్రామంలో వృద్ధాప్య అనారోగ్య సమస్యలతో మరణించారు.టి జి ఎల్ బి కే కే, జి ఎల్ బి కే ఎస్ సంఘాల ఆధ్వర్యంలో...అర్జున్ రావు అన్నకు నివాళులర్పిస్తూ గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలపడం జరిగింది.ఈ సందర్భంగా డి జి ఎల్ బి కే ఎస్ -ఐఎఫ్ టీ యు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ కృష్ణా మాట్లాడుతూ..సింగరేణి గని కార్మికోద్యమ చరిత్రలో. తొలి విప్లవ ట్రేడ్ యూనియన్ ఐ ఎఫ్ టి యు నిర్మాణంలో తను చేసిన కృషి మరువలేనిదని,ఈ నాలుగు దశాబ్దాల కాలంలో సింగరేణి గని కార్మికుల సమస్యలపై అనేక సమరశీల పోరాటాలు జి ఎల్ బి కే ఎస్-ఐఎఫ్ టీ యు నిర్వహించిందని సింగరేణి గని కార్మికోద్యమంలో అనేకమంది నాయకులు గూండా దాడుల్లో పోలీస్ ఎన్కౌంటర్లలో అమరులయ్యారనీ కామ్రేడ్స్ కొదురుపాక కుమారస్వామి,ఊరకొండ రాములు,దాసరి మొండయ్య,శ్రీధర్ రాయమల్లు,కే కొమురయ్య,కంది రాజారత్నం లాంటి వాళ్లు ఈ సంఘ నిర్మాణం అభివృద్ధి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన ధన్యజీవులు అని కొనియాడారు.సింగరేణి గని కార్మికుల హృదయాల్లో వీరి త్యాగాలు చిరస్థాయిగా ఉంటాయి అంటూ అర్జున్ రావుకు ఆయన స్థాపించిన సంఘం నుండి ఘనంగా నివాళులర్పిస్తున్నామని వారి,ఆశయాలను విప్లవ కార్మికోద్యమం ను ముందుకు తీసుకు పోదామని అంటూ సంఘం తరపున వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు నాయకులు శాలిగామ మల్లేశ్,ఈ నరేష్, ఈదునూరి రామకృష్ణ, ఈ రాజేందర్,ఎం కొమరయ్య, జి మల్లేశం,భూషణం,ఎన్ సి బాబు,పీ మొండయ్య,స్వామి, శేఖర్,ప్రసాద్,దేవయ్య,ఐ సాంబయ్య,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ లో ఐదు పోలీస్ స్టేషన్లు ఎంపిక



రామగుండం సెప్టెంబర్ 25,నిజం న్యూస్. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించిన 10 పోలీస్ స్టేషన్ లు ఎంపిక చేయగా మూడవ,ఐదవ స్థానం పొందిన రామగుండం పోలీస్ కమీషనరేట్ రామగుండం పోలీస్ కమీషనరేట్ గోదావరఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ ఆఫీసర్ గా పని చేస్తున్న మహిళా కానిస్టేబుల్ వెంకట లక్ష్మి, పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితుల తో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని పోలీస్ సమస్య చట్ట పరిధిలో సమస్య పరిష్కారం చేస్తారనే నమ్మకం,భరోసా కల్పించి సంబంధిత అధికారి కి వారిని కల్పించి మరి వారి పిటిషన్ ఆన్లైన్ చేసి వారికి రిసిప్ట్ ఇవ్వడం జరుగుతుంది దానిలో భాగంగా ఉత్తమ సేవలు అధించినందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఐదు పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయగా అందులో నాలుగవ స్థానం పొందడం జరిగింది.అదేవిధంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి 1టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య మరియు పెద్దపల్లి జోన్ ధర్మారం ఎస్ఐ లక్ష్మణ్, మరియు వారి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏదైనా సమస్యలతో పోలీస్ స్టేషన్ లకు వచ్చిన బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను విని చట్టపరిధిలో పరిస్కారించడం,వారికి పోలీస్ ఎల్లప్పుడూ ఉంటుందని నమ్మకం కలిగేలా చేయడం వలన ప్రజల ఆన్లైన్ ఫీడ్ బ్యాక్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించడం లో 10 పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయగా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మూడవ స్థానం మరియు ధర్మారం పోలీస్ స్టేషన్ ఐదవ స్థానం పొందడం జరిగింది. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్,ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజీ అభినందనలు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ మహిళ రిసెప్షనిస్టుగా... మహిళ కానిస్టేబుల్ వెంకటలక్ష్మి



రామగుండం సెప్టెంబర్ 25, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం కమిషనరేట్ లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లలలో.. రిసెప్షన్ గా పనిచేయు మహిళా కానిస్టేబుల్ లలో.. ఉత్తమంగా పనిచేసిన, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్,వెంకటలక్ష్మి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉత్తమ మహిళా రిసెప్షనిస్టుగా... ఎంపిక అయినది.ఆమె రేపు తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం తీసుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా.. మహిళా కానిస్టేబుల్ వెంకటలక్ష్మిని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, వన్ టౌన్ ఎస్ఐలు,రమేష్, టి .శ్రీనివాస్,ఎల్.భూమేష్ ఆమెకు పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాతో ఘనంగా... సన్మానించారు.ఈ సందర్భంగా వెంకటలక్ష్మి సేవలను పలువురు అధికారులు కొనియాడుతున్నారు. రామగుండం కమిషనరేట్ కి కీర్తి ప్రతిష్టలను తెచ్చిన వెంకటలక్ష్మినీ పలువురు పోలీసులు, అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే కి ధన్యవాదములు లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థానం కోనాపురం



చెన్నారావు పేట్ రిపోర్టర్ సెప్టెంబర్ 25(నిజం న్యూస్ )ఈరోజు నర్సంపేట శాసనసభ్యులు శ్రీ గౌరవ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ నాయక్ , కరెంట్ డిపార్ట్మెంట్ కాంట్రాక్టర్ ఆదిరెడ్డి వట్టే తిరుపతి రెడ్డి పురం మల్లయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మరియు హెల్త్ సెంటర్ కి కరెంటు కలెక్షన్ కొరకు ఎస్టిమేషన్ తీసుకోవడం జరిగింది. ఇంతటి అవకాశం కల్పించి చొరవ తీసుకున్నందుకు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ విషయాన్ని ఎమ్మెల్యే దగ్గరికి తీసుకు వెళ్లినందుకు కోనాపురం గ్రామ పెద్దలకి ధన్యవాదాలు తెలిపారు

# మాదారం, తాండూర్,భీమిని, కన్నెపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించిన సిపి రామగుండం కమిషనర్




రామగుండం సెప్టెంబర్ 25, నిజం న్యూస్. బాధితులకు పోలీస్ స్టేషన్ కి వెళ్తే సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం,భరోసా కల్పించాలి:పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్. రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ తాండూర్ సర్కిల్ పరిధిలోని మాదారం, తాండూర్,భీమిని,కన్నెపల్లి పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) ఆకస్మికంగా సందర్శించారు.పోలీస్ స్టేషన్లను చేరుకున్న సీపి,ముందుగా పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి అని సూచించారు.పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు,పని తీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, కాలనీ,గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని,ట్రాఫిక్ సమస్య లు,లా ఆర్డర్ సమస్యలు,మహిళలు సంబందించిన కేసులు, సమస్యలు,క్రైమ్ నియంత్రణ చర్యలు, సిసి కెమెరాల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.ప్రతి ఒక్కరికి పోలీస్ సేవలు రీచ్ కావాలని ఎస్ఐ లకు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి విషయం కు బాధ్యత గా వ్యవహరించాలి అని, ప్రతి గ్రామం లో ఒక ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలి. ప్రజలు,యువత తో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలి ఏదైనా సమాచారం వచ్చిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్ళాలి అని సూచించారు.యువత భవిష్యత్తు కోసం ఉద్యోగాలకోసం ప్రయత్నం చేసేవారికి పోలీస్ తరుపున ఎప్పుడు అండగా ఉండాలి అన్నారు.బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు.బ్లూ క్లోట్స్,పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు,డిసి లు,సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను,పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి.పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా,విక్రయం,అక్రమ రవాణా,సేవించడం వంటి వాటిపై,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ కుమార్ స్వామి,మాదారం ఎస్ఐ సౌజన్య,తాండూర్ ఎస్ఐ కిరణ్,ఎస్ఐ భీమిని విజయ్ కుమార్,ఎస్ఐ కన్నెపల్లి గంగారాం ఉన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ డ్యూటీ మీట్





రామగుండం సెప్టెంబర్ 25, నిజం న్యూస్.చట్టల అమలు, అంతర్గత భద్రత, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం,దర్యాప్తు చేయడం మరియు శాస్త్రీయ సహాయాలతో సామర్థ్యాలను మెరుగుపరచు కోవచ్చు: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరుగుతుంది దానిలో భాగంగా డిజిపి ఆదేశాల మేరకు,రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుందని ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల పెద్దపల్లి జోన్ అధికారులకు మరియు సిబ్బంది కి 1. సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫొరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్,క్రిమినల్ లా,వ్రాత పరీక్ష,మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్,ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్,పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్,అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ 2.యాంటి సబాటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్,రూమ్ సెర్చ్,యాక్సిస్ కంట్రోల్,3. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్,ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, 4. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్, నార్కోటిక్స్,సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్,పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు అక్టోబర్ 4వ,రోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించే కాలేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీకి ఎంపిక కావడం జరుగుతుందని ఆరోజు ఎంపిక బడిన వారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే డ్యూటీ మీట్ కీ ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు.ఈ పోలీసు డ్యూటీ మీట్ వలన చట్ట అమలు, అంతర్గత భద్రత నైపుణ్యంను పెంపొందించడానికి, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం మరియు దర్యాప్తు చేయడం కోసం పోలీసు అధికారులలో, సిబ్బంది ని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుంది అన్నారు.డ్యూటీ మీట్ లో పాల్గొనేవారు ఒకరి నుండి మరొకరు అనుభవాలు పొందగలరు,వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మరియు మెరుగుదలకు ఉపయోగపడుతుంది అన్నారు.పరిశోధన,పోలీస్ ఫోటోగ్రఫీ,కంప్యూటర్ అవేర్నెస్,స్పెషల్ కెనైన్ యూనిట్ పోటీలు,విధ్వంస నిరోధక తనిఖీలు మరియు పోలీస్ వీడియోగ్రఫీకి శాస్త్రీయ సహాయాలు,పోలీసు డ్యూటీ మీట్ చట్టాన్ని అమలు చేసే సిబ్బందికి వారి సామర్థ్యాలను మెరుగుపరచడానికి మరియు ఉత్తమ పద్ధతులను నేర్చు కోవడానికి ఒక వేదికగా పనిచేస్తుంది అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులు సిబ్బంది జోన్ స్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి రామగుండం కమిషనర్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసిపి, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి,టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి,ఏ ఆర్ ఏసీపీలు ప్రతాప్,సురేంద్ర లు,ఆర్ ఐ లు దామోదర్, వామనమూర్తి,సంపత్ మల్లేశం,శ్రీనివాస్ లు, కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు,సిబ్బంది, బీడి టీం,డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# “గోరిచెన్ శిఖరాన్ని” అధిరోహించిన భూక్య యశ్వంత్...

## - చిన్నవయస్కుడిగా రికార్డు సృష్టించిన యశ్వంత్.





స్టేట్ బ్యూరో, సెప్టెంబర్ 24, (నిజం న్యూస్).తెలంగాణ రాష్ట్రానికి చెందిన 20ఏళ్లయువపర్వతారోహకుడు భుక్య యశ్వంత్ నాయక్ అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రతిష్ఠాత్మకమైన ప్రమాదకరమైన శిఖరం, మౌంట్గోరిచెన్‌నువిజయవంతంగా అధిరోహించి, అతి చిన్న వయసులో ఈ ఘనత సాధించిన వ్యక్తిగా చరిత్ర సృష్టించాడు. యశ్వంత్ నాయక్ ఈ అసాధారణ విజయం భారతీయ పర్వతారోహణ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించింది. దేశవ్యాప్తంగా యువ సాహసికులకు స్ఫూర్తిగా నిలిచింది.తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ఏజెన్సీ ప్రాంతానికి చెందిన యశ్వంత్ నాయక్, తన ప్రయాణాన్ని అతి స్వల్ప వనరులతో ప్రారంభించాడు. కానీ అతని అపారమైన పట్టుదల, కృషి, పర్వతారోహణ పట్ల ఉన్న అవిరామమైన ఆసక్తి అతన్ని ప్రపంచంలోని కఠినమైన శిఖరాలను అధిరోహించే స్థాయికి తీసుకువచ్చింది. ఇప్పటికే పర్వతారోహణ రంగంలో గుర్తింపు పొందిన యశ్వంత్, ఈ తాజా విజయంతో భారతదేశంలోని అత్యుత్తమ యువ ప్రతిభగా తన స్థానాన్ని మరింత బలపరుచుకున్నాడు.ఈ 18 రోజుల పర్వతారోహణ యాత్ర సెప్టెంబర్ 4, 2024న ప్రారంభమైంది, సెప్టెంబర్ 19, 2024న భుక్య యశ్వంత్ నాయక్ చారిత్రాత్మకంగా “మౌంట్ గోరిచెన్” శిఖరాన్ని అధిరోహించాడు. ప్రఖ్యాత ట్రాన్సెండ్ అడ్వెంచర్ కంపెనీకి చెందిన యశ్వంత్, ఈ అత్యంత క్లిష్టమైన శిఖరాన్ని విజయవంతంగాఅధిరోహించిన తొలి సివిలియన్ బృందంలో ఒకరిగా ఉన్నాడు. ఈ మార్గం కష్టతరంకాబట్టి,సడలిపోతున్న రాళ్లు ప్రమాదకరమైన మెరైన్ గ్లేసియర్ యశ్వంత్‌కు మరింత సవాలునిచ్చాయి.అయినప్పటికీ, అతను తన శారీరక మానసిక శక్తిని చాటుకొని, అన్ని ప్రతికూలతలను అధిగమిస్తూ విజయవంతంగా శిఖరాన్ని చేరుకున్నాడు.తన ప్రయాణాన్ని స్మరించుకుంటూ, భుక్య యశ్వంత్ నాయక్ తన మార్గదర్శకులు,మద్దతుదారులు శ్రేయోభిలాషులకు తన లోతైన కృతజ్ఞతలు తెలిపాడు. “ఈ విజయం నాది మాత్రమే కాదుబీ నన్ను విశ్వసించిన నాకు మద్దతిచ్చిన ప్రతి ఒక్కరిదీ.” మౌంట్ గోరిచెన్”ను అధిరోహించడం నా జీవితకాల స్వప్నం, దాన్ని సాధించినందుకు గర్వంగా ఉంది,అని అతను తెలిపాడు. నా కథ ఇతర యువకులకు పెద్ద స్వప్నాలు కనడానికి ఎలాంటి సవాళ్లు ఎదురైనా పట్టుదలతో ముందుకెళ్లడానికి ప్రేరణగా నిలుస్తుందని నేను ఆశిస్తున్నాను.”ఈ అత్యుత్తమ విజయానికి తోడు, భుక్య యశ్వంత్ నాయక్ ప్రస్తుతం తన తదుపరి సవాలుకు సిద్ధమవుతున్నాడు. మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించడం. తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ఏజెన్సీ నుండి ప్రపంచంలోని అత్యంత ఎత్తైన క్లిష్టమైన శిఖరాలను అధిరోహించే దిశగా అతని ప్రయాణం పట్టుదల మానవ ఆత్మశక్తికి నిదర్శనం.

# చౌదరి మైనింగ్ కంపెనీ స్థల వివాదం... భయం గుప్పిట్లో బయ్యారం

## -వివాదాస్పద స్థలంలో నిర్మాణాలు.
## -మండల అఖిల పక్ష నాయకుల ముందస్తు అరెస్టులు.






బయ్యారం:సెప్టెంబర్. 25.(నిజం చెపుతాం)బయ్యారం రెవిన్యూ 687 సర్వే నెంబరు సిఎంసి స్థలం ( చౌదరీ మైనింగ్ కంపెనీ) 1999,2001 సం లో గోగినేని శేషగిరిరావు గ్రామ అభివృద్ధి కి తెల్ల కాగితం పై రాసి ఇచ్చినట్లు సమాచారం.భూములకు రెక్కలు వచ్చి రేట్లు పెరగడంతో పలువురు ఈ భూమిపై కోర్టు వరకు వెళ్లారు. ఈ వివాదం కోర్టు పరిదిలో ఉండటం ,భూమి గతంలో 1992 సం,,నుండి నేటి వరకు గ్రామ కంఠం సర్కార్,రెవిన్యూ రికార్డులలో నమోదు కావడం జరిగింది.గ్రామానికి ఇచ్చిన భూమి లో నిర్మాణాలు చేస్తున్నారని తహశీల్దార్ బి.విజయ కి పిర్యాదు చేశారు.దీనిపై గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణం చేయకూడదని నిర్మాణ ప్రాంతంలో గోడ నోటీసులు అంటించారు.నోటీసులు పరిగణలోకి తీసుకోకుండా నిర్మాణాలు ఎలా చేస్తారని అఖిల పక్షం పార్టీ పిలుపు మేరకు బుధవారం రాస్తారోకో చేయాలన్న విషయం పోలీసులకు ముందస్తు సమాచారంతో జిల్లా ఎస్పీ రాంనాధ్ కేకన్,ఆదేశాల మేరకు డిఎస్పి తిరుపతి రావు,జిల్లా పోలీసు సిబ్బందితో అఖిల పక్ష నాయకులు సిపిఐ ఎమ్ ఎల్ పార్టీ నాయకులు పద్మ,సిపిఎం జిల్లా నాయకుడు మండ రాజన్న , సిపిఐ మండల కార్యదర్శి సారక శ్రీను,కాంగ్రెస్ అధ్యక్షుడు కంబాల ముసలయ్య ,సోసైటి అద్యక్షుడు మూల మధుకర్ రెడ్డి ,సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీను తదితరులను పోలీసులు ముందస్థు అరెస్టులు చేశారు. అదే విధంగా సిఎంసి భూమి తమదేనంటున్న అంగోత్ ఏసు,భూక్యా హరిరాం ను పోలీసులు ముందస్థుగా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.ఏఎస్పి చెన్నయ్య పరిస్థితి పర్యవేక్షణలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రవికుమార్, గూడూరి సిఐ కోట బాబురావు ,జిల్లాలో పలు స్టేషన్ పరిదిలో విధులు నిర్వహిస్తున్న ఎస్ ఐ లు ,ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### అక్రమ అరెస్టు లపై కాంగ్రెస్ ధర్నా.. బిఆర్ఎస్ పార్టీ నాయకుల రాస్తారోకో..

మండలంలో,కొత్త పేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బయ్యారం సిఎంసి స్థలంపై రాస్తారోకో చేశారు.రాస్తారోకో ఎస్ఐ అడ్డుకొని రాస్తారోకో విరమింప చేశారు.బయ్యారం లో ఇల్లందు - మహబూబాబాద్ ప్రధాన రహదారిపై నాయకుల అక్రమ అరెస్టు లపై కాంగ్రెస్ , బిజెపి ,న్యూడెమోక్రసీ ,బిసి సంఘం నాయకులు దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు ముల్కూరి వీరారెడ్డి మాట్లాడుతూ ఆర్ఐ గా విధులు నిర్వహిస్థున్న భూక్యా శ్రీరాం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ,అక్రమ సంపాదన తో ప్రశాంతంగా ఉన్న బయ్యారం సిఎంసి స్థలం 1800 గజాలు 15 సంవత్సరాల క్రితం గ్రామానికి ధానం చేస్థే ,ముగ్గురు వ్యక్తులు దీనిపై కన్నేసి గిరిజన ,రివిన్యూ చట్టాలు అడ్డు పెట్టుకొని 5 కోట్ల రూపాయల విలువ గల భూమి 60 లక్షలు కొనుగోలు చేసి మాదే అనడం హాస్యాస్పదంగా ఉందని రెవిన్యూ అధికారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్,సత్యం,చంద్రయ్య,మురళీకృష్ణ,రాజేష్, పిచ్చయ్య,దాసరి రాము,యాకయ్య,వీరయ్య ,రాజేష్ ,శ్రీను,ఎంఆర్ పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .దీనిపై డిఎస్పి తిరుపతి రావు వివరణ కోరగా సిఎంసి భూ వివాదం గత కొంత కాలంగా అనేక మంది కోర్టుల వరకు వెళ్లారని , మండలంలో ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా ముందస్థుగా పలువురను అదుపులోకి తీసుకొని శాంతి

# మానుకోట సబ్ రిజిస్టర్ ఆఫీస్ ను" రెడ్ జోన్" గా ప్రకటించిన ఉన్నతాధికారులు

- నాలా భూములను, హౌస్ నెంబర్ ఇళ్లను రిజిస్ట్రేషన్ చేయడం లేదు.
- రాష్ట్రంలోని 14 6 సబ్ రిజిస్టర్ ఆఫీసుల్లోకెల్లా మహబూబాబాద్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ అవినీతిలో మొదటి వరుసలో ఉంది.
- సంబంధిత ఉన్నతాధికారులు మానుకోట సబ్ రిజిస్టర్ ఆఫీస్ ను "రెడ్ జోన్" గా ప్రకటించారు.
- ఇంత పెద్ద అవినీతి జరగడానికి గతంలో15 సంవత్సరాలు పనిచేసిన ఒక సబ్ రిజిస్ట్రార్ కారణం అని అధికారవర్గాలు ధ్రువీకరిస్తున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.
- సదరు సబ్ రిజిస్టర్ పై డి ఎం ఎస్ ఏ , టి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు మంత్రి పొంగులేటికి ఫిర్యాదు చేయడం జరిగింది.
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సదరు సబ్ రిజిస్టర్ పై నాలుగు బృందాలను విచారణకు నియమించినట్లు విశ్వసనీయవర్గాల కథనం.
- సదరు సబ్ రిజిస్టర్ జిల్లా రిజిస్టర్ గా వరంగల్ కు బదిలీ అయిన తదుపరి

వరంగల్ జిల్లాలో కూడా తనదైన శైలిలో పెద్ద మొత్తంలో అవినీతి జరిగినట్లు విశ్వసనీయ వర్గాల బోగట్టా.

- రాబోయే కాలంలో ఈ అవినీతి బాగోతం తన మెడకు చుట్టుకుంటుందని ముందే ఊహించి తన పదవికి రాజీనామా చేయనున్నట్లు వినికిడి.

సెప్టెంబర్ 24, నిజం న్యూస్మ హబూబాబాద్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో నాలా భూములకు, హౌస్ నెంబర్ ఉన్న ఇళ్లకు ప్రస్తుతం ఉన్న సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్లు చేయడం లేదు. విషయం తెలుసుకుందామని ప్రయత్నం చేసిన "నిజం" ప్రతినిధులకు కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూశాయి. మహబూబాబాద్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ ను "రెడ్ జోన్" గా ప్రకటించిన ఉన్నతాధికారులు.వివరాల్లోనికి వెళ్తే గతంలో 15 సంవత్సరాలు పనిచేసిన ఒక సబ్ రిజిస్టర్ తన హయాంలో జరిగిన అతిపెద్ద అవినీతి విషయంలో ఉన్నతాధికారులు విచారణ జరుపుతున్నందున, తెలంగాణ జిల్లాలలో 146 సబ్ రిజిస్టర్ ఆఫీసులు కలవు. అందులో మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అవినీతిలో అతి పెద్ద స్థాయిలో మొదటి మెట్టులో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ సబ్ రిజిస్టర్ మహబూబాబాద్ లో సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్న కాలంలో ప్రభుత్వ భూములను, ఎఫ్ టి ఎల్ భూములను, బఫర్ జోన్ భూములను, శిఖం భూములను యదేచ్చగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఈ రిజిస్ట్రేషన్లపరంగా అతిపెద్ద మొత్తంలో సబ్ రిజిస్టర్ అవినీతికి పాల్పడ్డట్టు తెలుస్తుంది. ఈ సబ్ రిజిస్టర్ మహబూబాబాద్ లో పనిచేసిన 15 సంవత్సరాల లో వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని విశ్వసనీయ వర్గాల వినికిడి. మహబూబాబాద్ నుండి హైదరాబాదు సంబంధిత ఆఫీసులలోని ఉన్నతాధికారులతో పెద్ద మొత్తంలో సంబంధాలు ఉన్నాయని, అందుకనే 15 సంవత్సరాలు తన అవినీతి నిరాటంకంగా జరిగిందని తెలుస్తుంది. ఈ విషయాలన్నింటిపై విద్యార్థి సంఘాల నాయకులైన డి ఎం ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్, టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్, టి ఎస్ ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల వంశీకృష్ణ ఇటీవల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి సదరు జిల్లా రిజిస్టర్ అవినీతిపై విచారణ జరపాలని ఫిర్యాదు చేయడం జరిగింది. మంత్రి పొంగులేటి ఈ రిజిస్టర్ పై విచారణకు ఆదేశించినట్లు విశ్వసనీయ%శీ% గా తెలుస్తుంది. ఈ రిజిస్టర్ పై సంబంధిత



అధికారులు నాలుగు బృందాలు గా విచారణ జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల కథనం. ఈ సబ్ రిజిస్టర్ మహబూబాబాద్ లో సబ్ రిజిస్టర్ గా పనిచేసిన కాలంలో పలు స్వచ్ఛంద సంస్థలకు, పలు సంఘాలకు, పలువురు రాజకీయ నాయకులకు పెద్ద మొత్తంలో చందాలు ఇస్తూ వాటిని పోషించేవాడని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి, తన శాఖలోనే ఉన్న ఉన్నతాధికారులు కూడా ఇతని అవినీతిలో భాగస్వాములుగా ఉన్నారని పలు రాజకీయ పార్టీలు కూడా ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఈ రిజిస్ట్రార్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపితే పెద్ద మొత్తంలో ఇతని హయాంలో జరిగిన అవినీతి బయటకు వస్తుందని పలు సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి. తన కను సన్నలలో నడిచే వారిని తన దగ్గర ఉంచుకుంటూ అవినీతిగా సంపాదించిన సంపాదనను పలు వ్యాపారాలలో పెట్టి నట్లు విశ్వసనీయ సమాచారం. చివరిగా ట్విస్ట్ ఏమిటంటే తన అవినీతిపై విచారణ బృందాలు విచారణ జరుపుతున్నాయని తెలిసి తన పీకలకు తప్పకుండా అవినీతి ఉచ్చు చుట్టుకుంటుందని దానికంటే ముందే తాను రాజీనామా చేసే ఉద్దేశంలో ఉన్నట్లు అత్యంత సన్నిహితుల ద్వారా విశ్వసనీయంగా తెలుస్తుంది.

**వ్యాసకర్తలు, శ్రీనివాసు నాయక్, నిజం స్టేట్ బ్యూరో తో కలిసి పెనుగొండ రామారావు, "నిజం "జిల్లా స్టాపర్,**

## కాంగ్రెస్ కార్యాలయానికి స్థలం కేటాయించాలని కలెక్టర్ కు విన్నపం



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 25: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా కాంగ్రెస్ కార్యాలయం కోసం స్థలాన్ని కేటాయించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవన్, రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాల్ని కూల్చేసిన అధికారులు



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 25: ఎటువంటి అనుమతులు లేకుండా కట్టిన నిర్మాణాల్ని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం నాడు అధికారులు కూల్చేశారు. ఓ సర్వే నంబర్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇల్లు నిర్మిస్తున్నారన్న ఫిర్యాదు మేరకు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా ఘటన స్థలానికి చేరుకొని డోజర్తో ఇల్లు కూల్చివేశారు. ఇంటి యజమాని ఆందోళన చేయగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## దీప్తి జీవాంజికి కోటి రూపాయల చెక్కును అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 25 నిజం న్యూస్ వరంగల్ పర్వతగిరి తెలంగాణ యువ అథ్లెట్ దీప్తి జీవాంజికి కోటి రూపాయల చెక్కు అందజేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవాంజి ఇటీవల పారాల పిక్స్ లో కాస్యం పథకం సాధించి గర్వకారణంగా నిలిచిన తెలంగాణ యువజికి మంగళవారం రాత్రి హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి కోటి రూపాయల చెక్కును అందించారు. మరియు గ్రూప్ 2 ఉద్యోగం వరంగల్లో 500 గజాల స్థలం కేటాయింపు పై వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోచ్ నాగపురి రమేష్ కు 10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి అందజేయడం జరిగింది. దీప్తి జువాంజి మాట్లాడుతూ నన్ను గుర్తించి నాకు కోటి రూపాయల చెక్కును అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు కోచ్ రమేష్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. చాట్ చైర్మన్ శివసేనారెడ్డి క్రీడా శాఖ అధికారులు పాల్గొన్నారు

## దీనదయాళ్ ఉపాధ్యాయ గొప్ప స్పూర్తి ప్రదాత



తొర్రూరు సెప్టెంబర్ 25 (నిజం న్యూస్) బీజేపీ పూర్వపు జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఈరోజు బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు 'మెగా మెంబర్ షిప్ డ్రైవ్ ' నిర్వహించడం జరిగింది.బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు అని , ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూల వాతావరణం ఉందని,విశేష స్పందన లభిస్తోంది అని తెలిపారు.బీజేపి జనసంఘ్ వ్యవస్థాపకుడు స్వర్గీయ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఈరోజు దేశ వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు ప్రతీ బూత్ లో విస్తృతంగా పర్యటించి ప్రతీ బూత్ లో వంద మందిని సభ్యులుగా చేర్పించాలని జాతీయ పార్టీ నిర్ణయించింది అని తెలిపారు.పాలకుర్తి నియోజక వర్గంలో బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా సభ్యత్వ నమోదు లో పాల్గొని జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు చేయించేందుకు కంకణబద్దులై కష్టపడి పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ధీనధయాళ్ ఉపాధ్యాయ జీవించినంత కాలం పార్టీ కోసం క్రుషి చేశారని,ఏకాత్మతా మానవతా వాదాన్ని పార్టీ సిద్దాంతం గా అందించి బీజేపీ పార్టీ నేటి పటిష్ట స్థితికి ఆనాడే గట్టి పునాది వేసిన మహనీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు పైండ్ల రాజేష్,కాగు నవీన్,రాయపురం రాజకుమార్ , గట్టు రాంబాబు,చెన్నోజు విజయ్ కుమార్, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ,నూకల నవీన్, విష్ణు వర్ధన్ చారి, నడిగడ్డ సందీప్, శీలం శ్రీనాథ్, భాస్కరా చారి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు తిరిగితే ఇక సీజే



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం నుంచి నెంబర్ ప్లేట్ లేని వాహనాలు పట్టుబడితే సీజ్ చేసి కోర్టుకు అప్పగిస్తామని ట్రాఫిక్ ఎస్సై సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రోజు 10 నుంచి 15నెంబర్ ప్లేట్ లేని వాహనాలు పట్టు బడుతున్నాయని, ఎన్నిసార్లు జరిమానాలు విధించినా.. వారిలో ఇప్పటి వరకు ఎటువంటి మార్పు రావట్లేదన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఇక నుండి నెంబర్ ప్లేట్ లేని ఏ వాహన్నైన సీజ్ చేసే చర్యలు చేపడుతామని తెలియజేశారు

# వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

- మంత్రి సీతక్క
- విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి, కలెక్టర్.
- గిరిజన సంక్షేమ, షెడ్యూల్ కులముల బాలికల వసతి గృహాల సందర్శన.
- హాస్టల్ల నిర్వహణ తీరుపై సంతృప్తి వెలిబుచ్చిన మంత్రి.

ఏటూరునాగారం(ములుగు)సెప్టెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. బుదవారం ములుగు జిల్లా కేంద్రం లోని గడిగడ్డ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క విద్యార్థులతో మాట్లాడి వసతి, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. చదువు ఎలా సాగుతోందని విద్యార్థులను అడిగారు. మంచి విద్యను అభ్యసించాలని సూచించారు. భోజనం ఎలా వుంది, అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళు తున్నారా అని వార్డను అడిగారు.ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్





విద్యార్థినిలతో కలసి అల్పాహారం చేశారు. అతిథిగా వచ్చి తమతో పాటు కింద కూర్చుని మంత్రి, కలెక్టర్ భోజనం చేయడంతో ఆ విద్యార్థినుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం నాణ్యతను పరిశీలించేందుకు విద్యార్థులతో పాటు కింద కూర్చొని వారితో ముచ్చటిస్తూ భోజనం చేశారు. ఉప్మా బాగుందని, రోజూ ఇలాగే మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన అల్పాహారం, భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు.హాస్టల్లో ఉన్న ఖాళీ స్థలంలో షెడ్డును (డైనింగ్ హాల్) నిర్మిస్తే విద్యార్థినిలు అల్పాహారం, భోజనం చేసేందుకు అనువుగా ఉంటుందని దసరా సెలవుల్లో షెడ్ నిర్మించాలని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి ప్రక్కనున్న షెడ్యుల్ కులముల బాలికల వసతి గృహం ను సందర్శించారు. విద్యార్థులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, రోజువారీ దినచర్య గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ లేదని నిర్వాహకులు మంత్రి కి తెలుపగా, ఖాళీ స్థలంలో దసరా సెలవుల్లో షెడ్ (డైనింగ్ హాల్) ను నిర్మించాలని మంత్రి తెలిపారు.ఇంకనూ ఏమైనా మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నట్లయితే కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ టి డి ఓ దేశిరాం, జిల్లా షెడ్యూల్ కులాల అధికారి బానోత్ లక్ష్మణ్, డివి హెచ్ ఓ కొమురయ్య, డి డబ్లు ఓ ఇంచార్జీ శిరీష, డి పి ఓ దేవ్ రాజ్, ఎం.పి.డి. ఓ రామకృష్ణ, తహసిల్దార్ విజయ భాస్కర్, ఐ టి డి ఓ ఎస్ ఓ రాజ్ కుమార్, ఎంపి ఓ రహీం,సంబంధిత అధికారులు, తదితరులుపాల్గొన్నారు.

## జమిలి ఎన్నికల విధానం ప్రజాస్వామ్యాకి గొడ్డలి పెట్టు




**- సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్.**

తొర్రూర్ సెప్టెంబర్ 25(నిజం న్యూస్)జెమిలి ఎన్నికల విధానం దేశ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. బుధవారం గుర్తురు గ్రామంలో ఉమ్మ గాని యాకయ్య ,మార్క సుధాకర్ ల అధ్యక్షతన గ్రామ శాఖ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ, జెమిలి ఎన్నికలు రాజ్యాంగానికి విరుద్ధమని, ప్రజాస్వామ్యనీకి గొడ్డలి పెట్టు లాంటివని విమర్శించారు. ఈ విధానం ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో మోడి ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత దేశం లాంటి అతి పెద్ద ప్రజాసామిక దేశంలో ఇది సాధ్యం కాదని అన్నారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు ఇప్పటివరకు జరగలేదని త్వరగా జనాభా, లెక్కలు కుల గనన, పూర్తి చేయాలన్నారు వారు ఈ సందర్భంగా అన్నారు. డిల్లి సరిహద్దుల్లో జరిగిన చారిత్రాత్మక రైతు పోరాటంలో రైతులకిచ్చిన హామీలను మోడి ప్రభుత్వం నేటికి అమలు చేయలేదని విమర్శించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలిన కేంద్ర ప్రభుత్వం, జెమిని ఎన్నికల చుట్టూ చర్చ జరిగేలా, ప్రజలందరి దృష్టిని అటువైపు మల్లెల చేస్తుంది తప్ప ప్రజలకు దేశానికి జెమిలి ఎన్నికల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని వారు ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలలో ఒక్క మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగిలిన ఏ పథకం అమలు జరగడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ అడుగు జాడల్లోనే నడుస్తున్నదని విమర్శించారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి యాకూబ్, గుర్తురు గ్రామ కార్యదర్శి గుద్దేటి సాయిమల్లు, కొమ్మనబోయిన యాకయ్యా, పెరుమాండ్ల మధుబాబు, కుమారస్వామి, శంకరాచారి, గుగ్రం సారయ్య, రంగారావు, రవి ,యాకయ్య, రామకృష్ణ ,సత్యం, సోమన్న, రాయపురం యాకయ్య, వెంకన్న, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్లను కూల్చోదు...
### ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి




- మున్సిపల్ కమిషనర్ రవీందర్ కు వినతి పత్రం.
- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 24,( నిజం న్యూస్).సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పేదల ఇండ్లను కూల్చోద్దు అంటూ, ఇచ్చిననోటీసులను వెంటనేఉపసంహరించుకోవాలని మున్సిపల్ ఆఫీస్ ముందు బుధవారం ధర్నా చేయడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, మహబూబాబాద్ పట్టణంలో అతి నిరుపేదలు రెక్కాడితే కడుపు నిండే ప్రజలు గుండ్లకుంట కాలనీ ఆకుల లక్ష్మయ్య నగర్గోపాలపురంలో 35 సంవత్సరాల నుండి చిన్న చిన్న ఇల్లు కట్టుకొని నివసిస్తున్నారు. గత ప్రభుత్వాలలోవారికి అన్ని ఆధారాలు ఉన్నయని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి. 58 జీవో ప్రకారం పట్టాలు ఇచ్చారు. కరెంటు మీటర్లు వచ్చాయి. ఇంటి నంబర్లు. ఇంటి పన్నులు ఉన్నాయి .ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ఓటు హక్కు కార్డులు ఉన్నాయి. ఇన్ని ఆధారాలు ఉన్న స్వయాన ముఖ్యమంత్రి పేదల ఇండ్లను కూల్చముఅనిహామీ ఇచ్చిన ఇక్కడి అధికారులు స్పెషల్ ఇంట్రెస్ట్ తోలోతట్టు ప్రాంతమని, చెరువు శిఖమని మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారనీవిమర్శించారు. ఈ విషయంలో ఎమ్మెల్యే, ఎంపీ గార్లు.చొరువ తీసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనివిడల బాధితుల పక్కన సిపిఎం పార్టీ నిలబడి మున్సిపాలిటీనీ దిగ్బంధిస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. కుంట ఉపేందర్ . చీపిరి యాకయ్య. కుమ్మరి కుంట్ల నాగన్న. చాగంటి భాగ్యమ్మ. మచ్చ వెంకన్న. గుడ్ల బిక్షపతి .అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అంబులెన్స్ లను ఆకస్మిక తనిఖీలు చేసిన 108 అధికారులు



జయశంకర్ భూపాలపల్లి నిజం న్యూస్ సెప్టెంబర్ 25: భూపాలపల్లి జిల్లాలో ఉన్నటువంటి 108,102 1962 మరియు నియోనటల్ అంబులెన్స్ లని బుధవారం నాడు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పాటి శివ కుమార్ మరియు భూపాలపల్లి జిల్లా ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ ఆకస్మిక తనికి చేయడం జరిగింది. 102, 108, 1962 వాహనాల యొక్క మెయింటనన్స్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి రిమార్క్ లేకుండా వ్యవహరించాలి తెలియచేశారు. ఎటువంటి కేసు లు అయినా ముందస్తు జాగ్రత్తగా మాస్క్, గ్లవ్ లు, గాగుల్ మరియు ఇతర సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరి ఉపయోగించాలని తెలిపారు. అదేవిధంగా అన్ని వాహనాల యొక్క పనితీరు పరిశీలించి మరియు సిబ్బందికి తగిన సూచనలు తెలియజేస్తూ మెరుగైన వైద్యం అందిస్తూ ఎప్పటికప్పుడు, ఇప్పుడు ఉన్నటువంటి అధునాతన టెక్నాలజీ తో పాటు సూచనలు చేస్తూ కాల్ వచ్చిన వెంటనే స్పందిస్తూ, సంఘటన జరిగిన స్థలానికి త్వరగా చేరుకొని వారికి ప్రథమ చికిత్స చేస్తూ, దగ్గరలో ఉన్నటువంటి హాస్పిటల్ కి చేర్పించాలని తగిన సూచనలు తెలపడం జరిగింది. అదేవిధంగా మహాదేవపూర్ లో ఉన్నటువంటి డయాలసిస్ సెంటర్ ని విజిట్ చేస్తూ అందులో ఉన్నటువంటి పేషెంట్స్ తో ఇంట్రాక్ట్ అయి వారికి ఉన్నటువంటి సమస్యలను విన్న తర్వాత 108 సర్వీస్ ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలిపి, అక్కడ ఉండే డ్యూటీ డాక్టర్ తో సర్వీసెస్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఎంటీ సుధాకర్ పైలెట్ హరిబాబు, డాక్టర్ మంజూల, ప్రవీణ్, స్వామి, రియాజ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో ఆయుష్ యోగ ఇన్స్ట్రక్టర్ల భర్తీ

ఏటూరునాగారం (ములుగు) సెప్టెంబర్25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: రాష్ట్రవ్యాప్తంగా 842 యోగా ఇన్స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి ఆయూష్ శాఖ నుంచి రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ జారీ చేయబడినది. ఇందులో భాగంగా తెలంగాణలో ఉన్న ప్రభుత్వ 421 ఆయుష్ ఆస్పత్రులకు గాను 842 యోగా ఇన్స్ట్రక్టర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలను పార్ట్ టైం పద్ధతిలో రిక్రూట్ చేయనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.మొత్తం 842 ఉద్యోగాలు ఉండగా, ఇందులో 421 పోస్టులను పురుష అభ్యర్థులతో భర్తీ చేస్తారు. మరో 421 పోస్టులకు ఫీమేల్ అభ్యర్థులను ఎంపిక చేస్తారు. సెషన్ల వారీగా విధులను నిర్వర్తించాల్సి ఉంటుంది. ప్రతి సెషన్ కూడా గంటసేపు ఉంటుంది. ఒక్కో సెషన్కు రూ.250 చొప్పున రెమ్యునరేషన్ చెలిస్తారు. అంటే పురుష యోగా ఇన్స్ట్రక్టర్లుకు నెలకు రూ. 8వేల వరకు, ఫీమేల్ యోగా ఇన్స్ట్రక్టర్లు నెలకు రూ. 5వేల వరకు పొందవచ్చు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను %ళ్ట్రజూం://ఖఎబంష్ట్ర.వశ్రీఖఅస్త్రుఖఱ.స్త్రశీఙ.ఱఅ%/ వెబ్ సైట్ లో చూడొచ్చు. ములుగు జిల్లా వివరాలు:ములుగు జిల్లాలో గల నాలుగు ఆయుష్ ఆస్పత్రులలో యోగా సెంటర్లను ఆయుష్ డిపార్ట్మెంట్ నెలకొల్పింది. అవి నరసాపురం,ఏటూరునాగారం, తాడ్వాయి, చుంచుపల్లి. ఈ గ్రామాలలో ఇప్పటికే యోగా షెడ్లు నిర్మించడం జరిగినది. ప్రతి సెంటర్కు గాను ఒక పురుష మరియు స్త్రీ ఇన్స్ట్రక్టర్ను నియమించడం జరుగుతుంది. వారు ఉదయం మరియు సాయంత్రం యోగా తరగతులు నిర్వహించవలసి ఉంటుంది.విద్యార్హతలు: కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ చదివి ఉండాలి, యోగా సర్టిఫికెట్ కోర్స్ చేసి ఉండాలి, ప్రథమ ప్రాధాన్యత సెంటర్కు దగ్గరగా ఉన్న వారికి ఇవ్వబడును.ఈ పోస్టులను కేవలం విద్యా అర్హతలు, ఇంటర్వ్యూ ఆధారంగా భర్తీ చేస్తారు.ఈనెల 27న వరంగల్ లో వాకింన్ ఇంటర్వ్యూలునిర్వహించబడును. జిల్లా వ్యాప్తంగా అర్హులైన పురుష, మహిళ యోగ ఇన్సక్టర్లకు ఈనెల 27వ తేదీన ఉదయం 10:00 గంటలకు వరంగల్ లోని రైల్వే స్టేషన్ ముందుగల ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో ఆయుష్ కమిషనర్ మరియు ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలునిర్వహించనున్నట్లు, అర్హులైన యోగ ఇన్స్ట్రక్చర్లు వారి యొక్క సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

## మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మొద్దు

### - రెస్పాండ్ కావద్దు. వెంటనే మెసేజ్ బ్లాక్ చేయండి: కలెక్టర్ దివాకర టీ. ఎస్.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు.కలెక్టర్ దివాకర టి. ఎస్.మీటింగ్ లో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ o998886747021ఉజ్బెకిస్తాన్ నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సబైర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరాడు. పలువురికి మేసేజ్‌లు పంపించారు.దీన్ని గమనించిన కలెక్టర్ దివాకర టి.ఎస్. తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు.పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వకండి. మరియు వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకుసిద్ధమయ్యారు.

## సమ్మక్క - సారక్క సెంట్రల్ వర్సిటీలో స్పాట్ అడ్మిషన్స్

### - పొరిక తుకరాం ఎగ్జామినేషన్ కంట్రోలర్.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లాలోని సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఎస్ ఎస్ సి టి యూ) బీఏ ఆనర్స్ ప్రోగ్రాం లో మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లునిర్వహించబడుచున్నవని పొరిక తుకరాం ఎగ్జామినేషన్ కంట్రోలర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంగ్లీష్ స్పెషలైజేషన్, ఏకనామిక్స్ స్పెషలైజేషన్ వర్సిటీ నిర్వహించే కౌన్సెలింగ్ ద్వారాఅడ్మిషన్లుఇవ్వబడునని, ఆసక్తిగలవారు నోటికేషన్ లో తెలిపిన గూగుల్ ఫారమ్ నింపి సబ్మిట్ చేయవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ వర్సిటీకి యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్(యూ ఓ హెచ్) మెంటార్ వర్శిటీగా వ్యవహరిస్తోంది. యూఓ హెచ్ వెబ్సైట్లోవివరాలుచూడవచ్చు.

**అర్హత: ...**

పన్నెండో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు కనీసం 60 శాతం మార్కులు తప్పనిసరి.ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు పాసైతే చాలు.సీయూ ఈ టీ యూజీ 2024 అర్హత సాధించిన అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది. ఇంకా సీట్లు మిగిలిన పక్షంలో అకడమిక్ మెరిట్ ఆధారంగా అవకాశం కల్పించ బడును.

**ముఖ్య సమాచారం....**

అభ్యర్థులు రిపోర్ట్ చేయాల్సిన తేదీ: అక్టోబరు, 3 న ఉదయం 9.00 గంటలకు.అభ్యర్థులు తీసుకురావాల్సిన పత్రాలు: 10 వ తరగతి, పన్నెండో తరగతి సర్టిఫికెట్లు, టీసీ, అభ్యర్థి ఫోటో, దరఖాస్తు కాపి.వేదిక :: యూత్ ట్రెయినింగ్ సెంటర్, వైటీసీ బిల్డింగ్, జాకరం గ్రామం, ములుగు జిల్లా వెబ్ సైట్: %ళ్ట్రజూ://ఖఝఎ.బశీష్ట్రఎ.ఖఎ.ఱఅ

## తెలంగాణ సాధన కొరకు ఉద్యమం చేసినటువంటి వారిని గుర్తించాలి

### - ఉద్యమకారుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 25(నిజం న్యూస్ )తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం రోజున నర్సంపేటలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల రాంబాబు ఉపాధ్యక్షులు భూపతి లక్ష్మీనారాయణ తౌటు రమేష్ సంఘం మహేందర్ జన్ను శ్రీను జేరిపోతుల ప్రభాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమము నిర్వహించడం జరిగింది 2001 మళ్ళీ దశ 1969 తొలి దశ ఉద్యమకారులను 2001 గత ప్రభుత్వము విస్మరించిందని తెలంగాణ కోసం 12 సంవత్సరాలు మలిదశ ఉద్యమంలో పాల్గొని విద్య ఉద్యోగాలను కోల్పోయి మా యొక్క యవ్వనాన్ని సైతం ఉద్యమానికి ధారపోసి పోలీసు లాటి దెబ్బలు తిని జైలు పాలై ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నాటి స్వతంత్ర ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని తిరిగి తెలంగాణ నిజాం పాలన నుండి విముక్తి పొందిన 1947 సెప్టెంబర్ 17 సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తెలంగాణ రైతాంగ పోరాటంలో తెలంగాణ కోసం 1969 లో వందలాదిమంది మరణించారని నాటి నుండి తెలంగాణ ఆంధ్రుల కబంధ హస్తాలలో ఉండి తెలంగాణకు విముక్తి లభించలేదని పై అంశాలను ప్రేరణగా తీసుకొని ఉద్యమకారులుగా మేము వందలాది మందిని ప్రేరేపించి వేలాది మందితో పోరాటాలు జరిపించి 12 సంవత్సరాల ఉద్యమం తర్వాత నాటికి కేంద్ర ప్రభుత్వము కాంగ్రెస్ బిజెపి సహకారంతో స్వరాష్ట్రం సిద్ధింప చేసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పడింది అయితే ఉద్యమానికి కారకులైన ఉద్యమకారులను రెండు పర్యాయాలు గత ప్రభుత్వం పరిపాలించి విస్మరించిందని వారికి కనీస అవసరాలు తీర్చలేదని నాటి ఉద్యమకారులు 23 సంవత్సరాల సర్వసం కోల్పోయారు తిరిగి 2023న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే ఉచిత రైలు క్రమంలో వారు వారి మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250







చదరపు సొంత డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని మరియు స్వతంత్ర సమరయోధులుగా ప్రకటించి పెన్షన్ విధానాన్ని ప్రవేశపెడతామని ఉచిత రైలు బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు ఉద్యమకారుల చితికిన బతుకులను తిరిగి ప్రసరింప చేయాలని ఉదాహరణకు భారతదేశంలోని ఉత్తరాఖండ్ రాష్ట్రం ఏర్పడిందని అక్కడ ఉద్యమకారులకు ప్రభుత్వం రెండు ఎకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ రోము పెన్షన్ విధానము ఉద్యమకారుల కుటుంబాలకు ఉచిత విద్య వైద్య సదుపాయాలు అందించాలని కావున ఉత్తరఖండ్ రాష్ట్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ సాధన కొరకు ఉద్యమం చేసినటువంటి వారిని గుర్తించి వారి యొక్క బ్రతుకుల్లో ఆశలు చిగురింప చేస్తారని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది పై అంశాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఉద్యమకారుల గ్యారెంటీ కూడా అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ తరపున డిమాంచేస్తున్నాం పై అంశాలను రెవిన్యూ డివిజన్ అధికారి నర్సంపేట గారికి ఉద్యమకారుల తరపున మెమొరండం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధ్యకాల రాంబాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపతి లక్ష్మీనారాయణ తోట రమేష్ సంఘం మహేందర్ జన్ను శ్రీను పోతుల ప్రభాకర్ కళ్యాణ రాముడు మంచికి నరసయ్య గౌడ్ భైరి తిరుపతిరెడ్డి భాస్కర్ దుర్గిరాజు దొంగల సురేష్ దార్ల రమాదేవి వాసం సాంబయ్య పల్నాటి సాంబయ్య బోనాల రవి మునిగాల సాయి కృష్ణారెడ్డి నూకల కృష్ణమూర్తి పులిగిల్ల యాదగిరి చిలుకూరి రాజేందర్ తెలుపూరు రాజేందర్ రచ్చ రఘు నంద్యాల రాజు రాయరాకుల వీరన్న గొప్ప స్వామి ఎస్ కే అయూబ్ ఉప్పు చంద్రయ్య మిట్టపల్లి అంజయ్య మండపల్లి శ్రీనివాస్ వాసం సాంబయ్య మేడిదే రవి భూపతి రాజశేఖర్ పెరమాండ రవి వేల్పుల సురేష్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశానికి బయలుదేరిన బీసీ నాయకులు

### - కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా సమగ్ర కులగణన - బీసీ రిజర్వేషన్ల పెంపు జరగాలి...

### - బీసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 25(నిజం న్యూస్ )హైదరాబాద్ లోని బేగంపేటలో ఉన్న హోటల్ టూరిజం ప్లాజాలో బుధవారం జరుగుతున్న బీసీల రాష్ట్ర స్థాయి సమజాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం జరిగిన బీసీల రాష్ట్ర స్థాయి సమావేశానికి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని వివిధ మండలాలతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ లు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్జ మాట్లాడుతూ హైద్రాబాద్ లోనీ బేగంపేట టూరిజం ప్లాజా హోటల్ లో బీసీఏ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీల రాష్ట్రస్థాయి సమావేశానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు ముఖ్య అతిథులుగా హాజరు



అవుతున్నారని డ్యాగల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టి స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 25న చలో హైదరాబాద్ కు పిలుపునివ్వడంతోవిషయం తెలుసుకున్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ సంఘం నాయకులతో చర్చించి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని కోరడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజానీకానికి సెప్టెంబర్ 25 న జరిగే కులగనన మార్చ్ ను బీసీల రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంగా మార్చడం జరిగిందని జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారని అన్నారు. అత్యంత కీలకంగా జరిగే ఈ సమావేశానికి రాష్ట్రంలోని బీసీ మేధావులు, వివిధ బీసీ సంఘాల నేతలు, కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొనాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లాలోని పలు మండలాలతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ నాయకులు హైదరాబాద్ కు వెళ్లడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బీసీ లకు మాట ఇచ్చిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా సమగ్ర కులగణన బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురిమిళ్ల రమేష్, గీసుగొండ మండల నాయకులు కర్ణకంటి గణేష్ చారి నాయకులు నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కలకొండ సత్యం, నెక్కొండ మండల నాయకులు మగ్రి క్రాంతి కుమార్, దుగ్గొండి మండల నాయకులు కొలిపాక సుధాకర్, వీరకోటి, వీరభద్రయ్య, సునీల్, సంపత్ లతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన దళిత బంధు రాష్ట్ర కమిటీ

### - దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోగిల మహేష్

### - రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య

వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 25 నిజం న్యూస్ వరంగల్ దళిత బంధు నిధులు విడుదలపై చొరవ చూపాలని తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ను కలిసి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర దళిత బంధుసాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్ మరియు రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య. హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను తెలంగాణ రెండో విడిత దళిత బంధు నిధులు ప్రస్తుతం విడుదలై జిల్లాల కలెక్టర్ అకౌంట్లో ఉన్నాయని దయచేసి రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈరోజు జరిగే సమీక్ష సమావేశంలో రెండు విడత దళిత బంధు లబ్ధిదారులు అందరి తరుపున ప్రభుత్వానికి రుణపడి ఉంటామని రాబోయే రోజులు రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా దళిత బిడ్డలు అందరూ ఉంటామని దళిత బిడ్డలు ఆవేదనను గుర్తించి తక్షణమే నిధులను విడుదల చేసి దళితుల బ్రతుకుల్లో వెలుగులు నింపే విధంగా చొరవ చూపాలని అన్నారు. అనంతరం దళిత బంధు రాష్ట్ర కమిటీకి మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి కచ్చితంగా న్యాయమైన కోరికను ప్రభుత్వం దృష్టికి ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే నిధులు విడుదలకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత బంధు సాధన రాష్ట్ర జిల్లా నాయకులు రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్ రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి శ్రీనివాస్ రాష్ట్ర సలహాదారు కావేరి చిన్న కృష్ణ రాష్ట్ర సలహాదారు దీనిటి బాల నర్సు కొలుగూరి సురేష్ కొలుగూరి నరేష్ ఇనుగాల బిక్షపతి అంచల కుమార్




దాసరపు శ్రీనివాస్ పాత రాజేష్ బోయిని మధు తిరుమల దేవదాస్ మతంగి రజినీకాంత్ వివిధ జిల్లాల మండలాల నియోజకవర్గాల దళిత బంధు లబ్ధిదారులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ..

### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25,( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. ఈ సందర్భంగా హాస్పటల్ లోని మెడికల్ వార్డు, డయాలసిస్ సెంటర్, గైనిక్ వరల్డ్, క్యాన్సర్ బ్లాక్, డిఈఐసి, డిస్టిక్ ఎర్లీఇంటర్ వెన్షన్ సెంటర్, శిశు సంజీవని ప్రత్యేక నవజాతి, శిశు చికిత్స వార్డ్, ఐసీయూ లలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడుతూ, అందుతున్న సేవల గురించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వర మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతి వార్డులో మందులు, కావలసిన వైద్య పరికరాలు, అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్లో, సీజనల్ వ్యాధులు ఎక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున జిల్లా ఆసుపత్రికి ప్రజలు అధికంగా రావచ్చని అందుకు డాక్టర్లు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలనుప్రోత్సహించాలన్నారు.వైద్య పరీక్షలు వెంటనే నిర్వహించి, మందుల పంపిణీ చేయాలని, హాస్పిటల్ కి వచ్చే వారికి మర్యాదపూర్వకంగా వైద్యసేవలుఅందించాలన్నారు.మెడికల్ ల్యాబ్, ఫార్మసీ, ఇన్, అవుట్, పేషెంట్ రిజిస్టర్ను తనిఖీ చేశారు.కలెక్టర్ వెంట డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

## జయముఖి ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ ఫార్మసీ దినోత్సవం

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 25(నిజం న్యూస్ ) మండలంలోని జయముఖి ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ ఫార్మసీ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎస్ వాసుదేవ మూర్తి మాట్లాడుతూ జనరిక్ మరియు ఆయుర్వేదిక్ మందుల యొక్క ప్రాముఖ్యత గురించి మరియు మందుల వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.అధ్యాపకురాలు స్మిత ప్రసంగిస్తూ యాంటీబయోటిక్స్ యొక్క అతి వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు.కళాశాల విద్యార్థినిలు కీర్తన మాట్లాడుతూ ఓటీసీ డ్రగ్స్ ఫార్మసిస్ట్ ని సంప్రదించి వినియోగించాలని తెలిపారు,ఉమేరా సభ మాట్లాడుతూ సమాజంలో ఫార్మసిస్ట్ యొక్క పాత్రను వివరించారు.పేషెంట్ కి ఫార్మసిస్ట్ కౌన్సిలింగ్ ఇచ్చి మందులు ఏ విధంగా




ఉపయోగించాలో వివరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఇల్లందు ఎమ్మెల్యే చొరవతో వెంటనే విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం



గార్ల, సెప్టెంబర్ 25, నిజం న్యూస్:- ఇటీవల ఎమ్మెల్యే కోరం కనకయ్య గార్ల మండలం, సత్యనారాయణపురం సబ్ స్టేషన్ ను పరిశీలించి, చాలా సంవత్సరం దాక ప్రారంభోత్సవానికి నోచుకోకుండా ఉండడం వలన, వెంటనే స్పందించి ఉన్నత విద్యుత్తు రాష్ట్ర సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామాల కు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య, కలిసి వివరాలు తెలియపరచగా వెంటనే సీఎండీ వరుణ్ రెడ్డి (%×ూూ%) చొరవతో వారి ఆదేశానుసారం ఈరోజు గార్ల మండలం సత్యనారాయణ పురం వద్ద గల షబ్ స్టేషన్ పునప్రారంభం చేయడం సెప్టెంబర్ 25న బుధవారం నాడు చేసినట్లు, గార్ల ఎలక్ట్రికల్ ఏఈ మహేందర్ బాబు తెలియపరిచారు.మరమ్మత్తులుజరుగుతున్నట్లు కూడా తెలిపారు. ఇట్టి సబ్ స్టేషన్ పూర్తి స్థాయిలో మరో వారం రోజుల్లో విద్యుత్ సేవలు అందిస్తామని సంబంధిత ఎలక్ట్రికల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈ కిషన్, ఎస్ఈ నరేష్, డీఈ విజయ్, ఏ డి ఈ రమేష్, ఏ ఈ మహేందర్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పోస్టర్ నీ విడుదల చేసిన అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నిజం న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25 అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని శ్రీ సంచిత్ గంగ్వార్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ వృద్ధుల గౌరవం వారి ప్రేమ శ్రేయస్సు గురించిన పోస్టర్ ని మరియు వయోవృద్ధుల పోషణ సంక్షేమ నియమావళి 2011 మరియు సవరణ నియమావళి 2022 బుక్ లెట్స్ ని ఆవిష్కరించిన శ్రీ సంచిత్ గంగ్వార్, అడిషనల్ కలెక్టర్ గారు, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది , 25 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 1 వరకు వారం రోజుల వరకు వివిధ కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని చెప్పడం జరిగింది తేది: 26-09-2024 న వృద్ధాశ్రమాలలోని వయోవృద్ధుల క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు తేది: 27-09-2024 న వాకతాన్ ర్యాలీ మరియు ర్యాలీలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలి అని చెప్పారుతేది: 28-09-2024 న తల్లి దండ్రుల పోషణ మరియు సంక్షేమ చట్టం-2007, ఆరోగ్య సంరక్షణ పై అవగాహన సదస్సుతేది: 29-09-2024 న సర్పంచ్, పంచాయితీ సెక్రటరీ లకు తల్లి దండ్రుల పోషణ మరియు సంరక్షణ చట్టం 2007 పై అవగాహన మరియు ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన సదస్సు తేది: 30-09-2024 న అంగన్ వాడి కేంద్రాలలో మరియు పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహణ తేది: 01-10-2024 న జిల్లా స్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం తో ముగుస్తుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో, ఆర్డీవో, పోలీస్ డిపార్ట్మెంట్, డీ డబ్ల్యు, సిడిపిఎస్, సూపర్వైజర్ మరియు సీనియర్ సిటిజన్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులను నూటికి నూరు శాతం పూర్తి చేస్తాం

### - రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25తెలంగాణ రాష్ట్రం లోని సాగునీటి ప్రాజెక్టు లను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.బుధవారం రాష్ట్ర నీటి పారుదల శాఖ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి,ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఎమ్మెల్యే లు మధు సుధన్ రెడ్డి,తూడి మేఘా రెడ్డి,నీటి పారుదల శాఖ రాష్ట్ర స్థాయి అధికారులు లతో కలిసి వనపర్తి జిల్లా కొత్త కోట మండలం,కానాయపల్లి గ్రామంలోని శంకర సముద్రం రిజర్వాయర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల,రెవెన్యూ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లా లోని పురోగతిలో ఉన్న,పెండింగ్ లో ఉన్న పాలమూరు రంగారెడ్డి,రాజీవ్ గాంధీ భీమా,మహాత్మా గాంధీ,జవహర్ నెట్టంపాడు,కోయల్ సాగర్,గట్టు వంటి నూతన సాగునీటి ప్రాజెక్టు లను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.రాజీవ్ భీమా సాగునీ టి ఎత్తిపోతల పథకం లోని శంకర సముద్రం అర్ అండ్ అర్ సమస్యలను పరిష్కరిస్తామనీ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఇరిగేషన్ శాఖ అధికారులు పునరావాస కేంద్రాల ఏర్పాటు,సాగునీటి కాలువల నిర్మాణానికి అయ్యే వ్యేయం,ఎంత ఆయకట్టు కు నీరు అందించగలం మన్నా పూర్తి నివేదికలను సమర్పించాలని మంత్రి ఆదేశించారు.నివేదికలు అందిన వెను వెంటనే నిధులను మంజూరు చేసి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యులు మధు సుధన్ రెడ్డి,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి,ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణ రావు,సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఈఎన్ సి (జనరల్)అనీల్ కుమార్,ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి,ఈఈ కేశవ్ రావు,మధుసూదన్ రెడ్డి,డీ ఈ ఎల్ల స్వామీ,ఏ.ఈ అఖిల్,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఫలితాలు ప్రకటించి టీచర్ల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి: ఏఐవైఎఫ్




(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25 ప్రభుత్వం డీఎస్సీ ఫలితాలను వెంటనే ప్రకటించి టీచర్ల ఉద్యోగాలను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు.బుధవారం వనపర్తి కార్యాలయంలో మాట్లాడారు. జూన్ 12న పాఠశాలలు తెరిచారని, ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 11062 టీచర్ ఉద్యోగాల భర్తీ కోసం జూలై 18 నుంచి ఆగస్టు ఐదు వరకు పరీక్షలు నిర్వహించారని ఫలితాలను మాత్రం ప్రకటించలేదన్నారు. సెప్టెంబర్ లో ఫలితాలు ప్రకటిస్తామని నోటిఫికేషన్లో పేర్కొన్నారని సెప్టెంబర్ నెల ముగియ వచ్చినా, ఫలితాలు విడుదల చేసే పరిస్థితి కనిపించడం లేదన్నారు. నిరుద్యోగులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారన్నారు. ఇతర పోటీ పరీక్షలు ఉన్నందున డీఎస్సీని కొద్ది రోజులు వాయిదా వేయాలని అభ్యర్థులు వేడుకున్నా స్పందించని సర్కారు,ఇప్పుడు ఫలితాలను ఎందుకు ఆలస్యం చేస్తుందని ప్రశ్నించారు. ఫలితాలను ప్రకటించి ఉద్యోగాల భర్తీ చేసి నిరుద్యోగుల కలలు నెరవేర్చడంతో పాటు, పాఠశాలల్లో టీచర్లు లేక పిల్లలు పడుతున్న ఇబ్బందులను తీర్చాలన్నారు.ప్రభుత్వం ఫలితాలను వెంటనే ప్రకటించకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ జిల్లా ఇన్చార్జ్ జే రమేష్,ఏఐవైఎఫ్ నాయకులు విష్ణు,చందు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులుగా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25 జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షులు డి నారాయణ అధ్యక్షతన పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది.బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర పరిశీలకులుగా వచ్చిన క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్,మాజీఎమ్మెల్యే ఎం. ధర్మారావు గారు మాట్లాడుతూ దేశంలోని పేద వర్గాల సంపూర్ణ మద్దతుతో మోడీ గారు మూడవసారి ప్రధాని అయ్యారని స్వాతంత్రానంతరం దేశాన్ని అధిక కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒకే కుటుంబం ఒకే పరిపాలన పేరుతో మేము తప్పితే ఎవరూ లేరని విధానంతో 16 రాష్ట్రాల్లో కుటుంబ ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించాయని రాష్ట్రాలు దివాళా పాలైన పట్టని విధంగా కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ పునాదివేసిందని విమర్శించారు.దేశంలో బిజెపి 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని మూడేళ్లకు ఒకసారి జరిగే సభ్యత్వాలలో 2016లో బిజెపి 11 కోట్లు,2019లో 17 కోట్లతో పార్లమెంటుకు 21 కోట్ల ఓట్లను, కరోనా కారణంగా మూడేళ్ల సభ్యత్వాలను పొదగించగా 2024 పార్లమెంటు ఎన్నికల్లో 27 కోట్ల 57 లక్షల ఓట్లతో 245 ఎంపీ స్థానాలు, తెలంగాణలో 17 లక్షల సభ్యత్వాలతో గత డిసెంబర్ శాసనసభ ఎన్నికల్లో 14%, 27 లక్షల ఓట్లు, పార్లమెంటు ఎన్నికల్లో 77 లక్షల ఓట్లు ఎనిమిది మంది ఎంపీలను గెలిపించడం జరిగిందని పేర్కొన్నారు.2029 దేశంలోని 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ ఇవ్వడం జరుగుతుందని పేద కుటుంబాలు ఆర్థికంగా పరిపుష్టి కావాలని చేతివృత్తులు వ్యాపారం ఉద్యోగ కల్పన ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకుంటే మూడో ఆర్థిక స్థానానికి చేరుకుంటామని 2016లో మోడీ గారు ఇచ్చిన పిలుపుతో దేశంలో 52 కోట్ల మంది ప్రజలు మొదటిసారిగా బ్యాంకు మెట్లకి బ్యాంకు ఖాతా పొందడం జరిగిందని మోదీ గారు రాకముందు దేశంలో 14 కోట్ల గ్యాస్ వినియోగదారులు ఉంటే నేటికీ 36 కోట్లు గ్యాస్ వినియోగదారులు ఉన్నారని దేశాభివృద్ధికై ధృడమైన సంకల్పం పటిష్ట నిర్ణయాలతో మోడీ గారి సారథ్యంలో దేశం పురోగమిస్తుందని తెలంగాణలో కూడా గత శాసనసభ పార్లమెంటు ఎన్నికల ఫలితాల సంకల్పంతో రాబోయే 2029 ఎన్నికల్లో బిజెపి అధికారం చేపట్టే దిశగా సంక్షేమ పథకాల ప్రచారం తద్వారా సభ్యత్వ నమోదు పార్టీ విస్తరణ పై దృష్టి పెడుతున్నామని వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి నారాయణ సభ్యత్వ నమోదు మాజీ పార్లమెంటు సభ్యులు పి రాములు జిల్లా ఇన్చార్జి వేముల నరేంద్రరావు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్య రెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ కే మాధవరెడ్డి ఉపాధ్యక్షులు శ్రీమతి సుమిత్రమ్మ బి కుమారస్వామి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ప్రధాన కార్యదర్శులు సూగూరు రాములు రాయన్న సాగర్ నవీన్ చారి యు మోర్చా నాయకులు గజరాజుల తిరుమలేష్ విజయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

## స్వర్గ శ్రీ పండిత్ దిన్ దయాల్ జయంతి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25 స్వర్గ శ్రీ పండిత్ దీన్ దయాల్ గారి జయంతి సందర్భంగా వారికి పెబ్బేరు సెంటర్లో వారి చిత్రపటం ఏర్పాటు చేసి పెబ్బేరు పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో పెబ్బేరు టౌన్ సీనియర్ నాయకులు వేమారెడ్డి గారు మరియు రమణ రామకృష్ణ మొదలైన వారు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ గారు భారతీయ జనతా పార్టీ స్థాపకులైన వారి జన్మదినం సందర్భంగా వారి ఆశయ సాధనకు, భారత దేశ ఔన్నత్యానికి, సమైక్యతకు , మన సనాతన ధర్మం రక్షణకు భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త షుశిక్షితులైన సైనికుల ఎల్లప్పుడూ ఎల్లవేళలా చిత్తశుద్ధితో పనిచేస్తారని తెలియడం జరిగింది. వారు స్థాపించిన ఈ పార్టీ వారు కలలుగన్న ఆశయాలకు అనుగుణంగా ముందరికి వెళ్తుందని మన ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దినదినాభివృద్ధి చెంది భారతదేశ రక్షణ ,అభివృద్ధి ప్రపంచంలో అగ్రభాగాన నిలిచి, సనాతన ధర్మరక్షణ భారతీయత సమ్మిళితంగా ముందుకు తీసుకు వెళుతుందని తెలియడం జరిగింది.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమం



శేరిలింగంపల్లి, 25 సెప్టెంబర్ ( నిజం చెపుతాం ) : - ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లో, భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గం పరిధిలోని రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి ముఖ్యనాయకులతో కలిసి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ హాజరయ్యారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జన్మ దినం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర కార్యాలయం పిలుపుమేరకు ప్రతి ఇంటికి వెళ్లి కనీసం 100 మంది సభ్యులను నమోదు చేయాలని సూచించారు, ప్రతి నాయకులు , కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య పాత్ర పోషించి దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు కర్చర్ల ఎల్లేష్ శేరిలింగంపల్లి 106 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్.

## ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల పురోగతిని పరిశీలించిన రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు



( నిజం న్యూస్ ) షాద్ నగర్ జడ్చర్ల పరిధిలోని ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వహణకు 45 కోట్లు విడుదల చేశామన్నారు మిగతా నిధులు కూడా త్వరలోనే విడుదల చేస్తానని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,తెలిపారు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావ నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి,తో పాటు సహచర ఎమ్మెల్యేలు అనిరుధ్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి , శ్రీహరి ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి పరిశీలించినషాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..

## ఒక సాధారణమైన రైతు తన కళ కోటి రూపాయలు పెట్టి సినిమా తీసి నిరూపించుకుంది



శేరిలింగంపల్లి, 25 సెప్టెంబర్ ( నిజం చెపుతాం ) : - ఒక సాధారణమైన రైతు బిడ్డ సినిమా తీయాలని దృఢ సంకల్పంతో (స్పిరిట్) అనే సినిమా తో నిర్మాతగా నరసమ్మ తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం అవుతూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న నరసమ్మ గారికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తూ ట్రూ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో భగవద్గీత అందజేసి వారికి అండగా ఉంటామని మారమోని శ్రీశైలం యాదవ్ మేకల కార్తిక్ యాదవ్ బైకాని శ్రీశైలం యాదవ్ మరియు స్వచ్ఛంద సంస్థ సభ్యులు తెలపడం జరిగింది.

## కాంగ్రెస్ గూటికి మాజీ పార్లమెంటు సభ్యులు ఆర్ కృష్ణయ్య ?



శేరిలింగంపల్లి,25 సెప్టెంబర్ ( నిజం చెపుతాం ) : - రాజ్యసభ సభ్యత్వానికి మంగళవారం రాజీనామా చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవితో ఈరోజు భేటీ అయ్యారు తాజా రాజకీయ పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించి నట్లు సమాచారం వైసీపీ రాజ్యసభ సభ్యుడి గా కొనసాగిన ఆర్.కృష్ణ య్య మంగళవారం తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో విద్యానగర్ లోని ఆర్. కృష్ణయ్య నివాసానికి వెళ్లిన ఎంపీ మల్లు రవి,కృష్ణయ్యను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించినట్లు బీసీ సంఘం సంక్షేమ నాయ కులు చెబుతున్నారు మల్లు రవి ఆర్. కృష్ణయ్యతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించు కుంది పార్టీలోకి ఆర్.కృష్ణయ్య చేరే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి..

## మహేశ్వరం ఇంచార్జ్ ఎంఈఓ గా విస్లావత్ కస్నానాయక్



మహేశ్వరం, సెప్టెంబర్ 25 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం మండలం ఎంఈఓ గా విస్లావత్ కస్నానాయక్ బుధవారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఆయన ప్రస్తుతం కోళ్ల పడకల్ ప్రధానోపాధ్యాయులుగా కొనసాగుతున్నారు. ఆయన పదవి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర మహేశ్వరం మండల శాఖ అధ్యక్షుడు మనవత్ జానకిరామ్, గౌరవాధ్యక్షుడు వివిల్ ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌర జంగయ్య తదితరులు మండల విద్యా వనరుల కేంద్రంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేసి ఘనంగా శాలువతో సత్కరించారు. గత 12 సంవత్సరాలుగా ఇన్చార్జి ఎంఈఓ గా పనిచేసి న ప్రస్తుతం బాలాపూర్ మండల ఎంఈఓ గా కొనసాగుతున్న కృష్ణ సేవలను పిఆర్టియు నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు, యాదయ్య, శ్రీదేవి, రాష్ట్ర ,జిల్లా మండల బాధ్యులు పాండురంగం, సూర్య, పాండు, శంకర్, నాయక్ చౌహాన్, బాలేశ్వర్, మహేష్ కుమార్, పవన్, రాజేష్, కృష్ణ, సురేష్ ,బాలరాజ్ ,గోపాల్, సుజాత, అనంతలక్ష్మి, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తెలంగాణ సభాపతి ఆగమనం



శేరిలింగంపల్లి, 25 సెప్టెంబర్ ( నిజం చెపుతాం ) : - ఘన స్వాగతం పట్టిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ యువ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తెలంగాణ సభాపతి ఆగమనం రాజధానిలో పార్లమెంట్ స్పీకర్ ఓం బిర్లా నాయకత్వంలో జరిగిన రాష్ట్రాల సభాదినేతల సమావేశంలో పాల్గొని తిరిగి హైదరాబాద్ చేరుకున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి ఘన స్వాగతం పలికిన శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. నాయకులు, శాసనసభ మరియు వ్యక్తిగత భద్రత సిబ్బంది.

## ఇండోర్ మేయర్ మరియు మునిసిపల్ కమిషనర్ తో భేటీ అయిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, 25 సెప్టెంబర్ ( నిజం చెపుతాం ) : – గ్రేటర్ హైదరాబాద్ నగరాభివృద్ధి లక్ష్యాలను పురస్కరించుకుని, మధ్య ప్రదేశ్ రాష్ట్రం లోని ఇండోర్ నగరానికి వెళ్లిన గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ్,ఇండోర్ మునిసిపల్ కమిషనర్ శివమ్ వర్మ ఐఏఎస్,అదనపు కమిషనర్ అభిలాష్ మిశ్రా ఐఏఎస్, మరియు ఇతర ఉన్నత అధికారులతో సమావేశం పాల్గొన్నారు .ఈ సమావేశంలో ఇండోర్ నగరంలో అమలు అవుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం నిర్వహణ, మరియు పట్టణాభివృద్ధి అంశాలను ప్రాథమికంగా పరిశీలించారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఇండోర్ లో అమలవుతున్న అభివృద్ధి విధానాలను పరిశీలించి, వాటిని గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అమలు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నాం అన్ని అన్నారు. ప్రత్యేకంగా, పట్టనాభివృద్ధి, పరిశుభ్రత, రహదారి నిర్వహణలో ఇండోర్ నగరం చూపిన విజయం చాలా అవసరం అని తెలిపారు.అంతేకాకుండా ఇండోర్ లో వినియోగిస్తున్న పర్యావరణ స్నేహపూర్వక పద్ధతులు మరియు ప్రభుత్వ కార్యక్రమాలను గమనించి, వాటిని ప్రోత్సహించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ముఖ్యమని నేను భావిస్తున్నాను అని స్పష్టం చేశారు.ఈ విధానాలు పరిశుభ్రత, పునరుత్పత్తి చేయగల శక్తి వనరులు, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, మరియు పచ్చదనంతో కూడిన ప్రదేశాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలను ప్రాధాన్యత ఇస్తాయి, ఇవి పర్యావరణానికి మరియు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.ఘన వ్యర్థాల నిర్వహణ, నీటి నిర్వహణ, సాంస్కృతిక మరియు వారసత్వ పరిరక్షణ, ఇతర పౌర సేవలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ప్రాధాన్యంగా చేపట్టబడతాయిఅన్ని అన్నారు.ఈ కార్యక్రమం లో ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ్,ఇండోర్ మునిసిపల్ కమిషనర్ శివమ్ వర్మ ఐఏఎస్,అదనపు కమిషనర్ అభిలాష్ మిశ్రా ఐఏఎస్,ఇతర ఉన్నత అధికారులు,గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు ఉన్నత స్థానాలకు చేరుకునేలా తీర్చిదిద్దాలి

**- మాజీ ఉప సర్పంచ్ ఇనాయత్**
**- కొడుకు జన్మదినం సందర్భంగా ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ**



చేవెళ్ల, సెప్టెంబర్ 25 (నిజం న్యూస్) : ప్రతి చిన్నారి ఉన్నత స్థానాలకు చేరుకొనేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని కౌకుంట్ల మాజీ ఉప సర్పంచ్ ఇనాయత్ అన్నారు. బుధవారం తన కుమారుడు అబ్దుల్ అర్హాన్ రెండవ జన్మదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలోని 60 మంది విద్యార్థులకు అవసరమైన నోటుబుక్స్, పెన్నులు, పెన్సిల్స్, షర్పనర్స్, ఎరేజర్స్ మరియు రెండు అంగన్వాడీ కేంద్రాలలోని 40 మంది చిన్నారులకు పలకలు, బలపాలు తదితర విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇనాయత్ మాట్లాడుతూ.. తాము విద్యార్థి దశలో విద్యాభ్యాసం కోసం అనేక కష్టాలను అనుభవించామని, అలాంటి పరిస్థితులు నేటి విద్యార్థులకు ఉండకూడదనే ఉద్దేశ్యంతో తన కొడుకు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు, చిన్నారులకు విద్యాసామాగ్రిని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతీఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నతంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు సభ్యులు కే రాజు, మహ్మద్ గౌస్, తలారి మహేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజేందర్, అంగన్వాడీ టీచర్ పుష్ప, అంగన్వాడీ ఆయాలు నారేగూడెం కవిత, తహేరా బేగం, గ్రామస్తులు బొజ్జ సత్యనారాయణ, దుగ్గ రత్నం, బస రాజు, వడ్డే రవి, మల్లేష్ గౌడ్ మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్య ప్రదేశ లోని ఇండోర్ మేయర్ తో పర్యటించిన రహమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి

జూబ్లీ హిల్స్ సెప్టెంబర్ 25 నిజ%శీ% ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మేయర్ బృందం మధ్య ప్రదేశ్ ఇండోర్ ప్రాంతంలో పర్యటించడం జరిగింది. అదేవిధంగా ఇండోర్ మేయర్ భార్గవ్ గారిని కలిసి మున్సిపల్ కార్పొరేషన్ లో వారితో సమావేశం నిర్వహించి అక్కడ చెత్త సేకరణ ప్రాసెసింగ్ విధానాలపై చర్చించడం జరిగింది. ఇండోర్ సిటీ స్వచ్ఛతలో ప్రథమ స్థానం లో నిలిచి 7 సార్లు జాతీయ అవార్డులు గెలుచుకుంది కాబట్టి గౌరవ మేయర్ బృందం అధికారులతో స్వచ్ఛత సాధించే అంశాలపై అధ్యయనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రహమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి ఇతర కార్పొరేటర్ లు పాల్గొన్నారు

## మ్మం పోలీస్ కమిషనరేట్ రిపోర్ట్ చేసిన శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ ఎస్సైలు



ఖమ్మం బ్యూరో సెప్టెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్) తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీలో 9 నెలల పాటు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న 547 మంది సబ్ ఇన్స్పెక్టర్ అభ్యర్థులను తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ వివిధ జిల్లాలకు కేటాయించారు. ఈ నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ కు కేటాయించిన ఐదుగురు సబ్- ఇన్స్పెక్టర్లు (సివిల్) బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. మీ తల్లిదండ్రుల అకాంక్షలను నెరవేర్చేలా....అప్పగించిన శాఖపరమైన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అకాంక్షించారు.

## తెలంగాణ దళిత ఉద్యమ నాయకులు బొగే రాజారాం సేవలు మరువలేనివి

**- గద్దర్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిఎల్ యాదగిరి.**



మహేశ్వరం, సెప్టెంబర్ 25 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రముఖ దళిత సంఘాల నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకుడు భోగే రాజారాం సేవలు మరువలేనివని గద్దర్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీఎల్ యాదగిరి అన్నారు. బుధవారం అంబేద్కర్ మరియు మహాత్మా జ్యోతిబా పూలే విగ్ర హాల దగ్గర అంబేద్కర్ నగర్ కాలనీ ఆల్వాల్ లో జరి గిన సమావేశంలో సి.యల్.యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, మాజీ ప్రధాన కార్య దర్శి,దళితబహుజన ఉద్యమ నాయ కులు, ఉద్యమ సహచరులు,పూర్వపు ఆంధ్ర ప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భోగే రాజారామ్ గారు భౌతికంగా దూరమై నాలుగు సంవత్సరాలు గడిచిందనీ ఆయన గుర్తు చేశారు. ఆయనను గుర్తు చేసుకుంటూ మంథని మండలం గుంజ పడగ గ్రామానికి చెంది న భోగే రాజారాం అనేక దళిత బహుజ న అణగారిన ప్రజల ఉద్యమాల్లో కీలక పాత్రను పోషించారు. దళిత సమస్యల పరిష్కారంలో బాధితులకు అండగా ఆయన నిలిచారనీ తెలిపారు. అనేక సంఘాలతో ప్రజలతో సత్ సంబంధాలు కలిగిన నాయకుడనీ, రాష్ట్ర స్థాయికి ఎదిగిన భోగే రాజారాం అనారోగ్య కారణంగా మృత్యువాత పడి మన నుండి భౌతికంగా వెళ్లిపోయి నాలుగు సంవత్సరాలు గడిచిందనీ ఆయన పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన దళితుల పక్షపాతిగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కే.డి.రమేష్,జీ.రాజయ్యబి.రంగారెడ్డి, బంటు వెంకటేష్, డోలాక్ విజయ్, వరంగల్ గద్దర్ సాంబ న్న,నల్లమల్ల మురళి, సి. యల్.క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సంపాదన కాదు.. సాయం చేసే మనసుండాలి..

**- మానవత్వం చాటుకున్న బీజేపీ నాయకులు**
**- ప్రార్థించే పెదవులకన్నా, సహాయం చేసే చేతులు మిన్న**
**- యాక్సిడెంట్ అయి చికిత్స పొందుతున్న వ్యక్తికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేత**
**- మానవత్వం చాటుతూ ఆర్థిక సహాయం అందించాలన్న బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్**





చేవెళ్ల, సెప్టెంబర్ 25 (నిజం న్యూస్) : సంపాదనే ధ్యేయంగా బతుకుతున్న రోజులివి. ఆపదలో ఉన్న వారికి సాయం చేసేవారు కరువవుతున్నారు. కానీ ఆపదలో ఉన్న ఓ కుటుంబానికి మేమున్నామని ముందుకు వచ్చి తమకు తోచిన ఆర్థిక సహాయం అందిస్తూ ఆ కుటుంబానికి ఆపద్బాంధవులుగా నిలిచారు చేవెళ్ల మండల బీజేపీ నాయకులు. లోకంలో ఇతర జీవులతో పోలిస్తే, ఆపదలో ఉన్న సాటి వారికి సాయం చేసే గొప్ప మనసు మనిషికి మాత్రమే ఉంటుంది. అందుకే ప్రార్థించే పెదవులకన్నా, సహాయం చేసే చేతులు మిన్న అని మదర్ థెరెసా అన్న మాటలను బీజేపీ నాయకులు నిరూపించారు. చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన తంగడపల్లి యాదయ్యకు గత గురువారం రోజు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగింది. నగరంలోని ఆలివ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీజేపీ చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, బీజేపీ నాయకులు బొబ్బిలి కుమార్ గౌడ్, డాక్టర్ విజయ్ కుమార్, గోటూరి శంకర్ గౌడ్, పెద్దోళ్ల కృష్ణ బుధవారం ఆసుపత్రికి వెళ్లి యాదయ్యకు, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపి, చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.20 వేలు ఆర్థిక సహాయంను కుటుంబ సభ్యులకు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. యాదయ్య ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. మానవత్వం చాటుతూ మరింత మంది ముందుకు వచ్చి ఆపదలో ఉన్న యాదయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. చేసే సాయం కొంతదైన ఆపదలో ఉన్న వారికి ఆ సహాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దాతలు ముందుకు వచ్చి యాదయ్య కుటుంబానికి భరోసాను ఇవ్వాలన్నారు. ఎవరైనా సాయం చేయదలచిన 9515087612, 9652733847 నంబర్లకు ఫోన్ పే, గోగుల్ పే గాని చేయాలని కోరారు. సాయం అందించిన వారికి యాదయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, సౌకర్యాల ప్రతిపాదనలు సమర్పించాలి**
**- జిల్లా ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం బ్యూరో సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం ) న్యూస్ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, ఏఎంసి, జనరల్ వార్డులు, వెయిటింగ్ హాల్, ఐసియూ, ఫార్మసి, మెడికల్ రూమ్ లు, ఓపి, ఫిజియోథెరపి రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో కలెక్టర్ మాట్లాడి, అందుతున్న సేవలు, ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాల, సౌకర్యాల గురించి ప్రతిపాదనలు త్వరగా అందించాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అందించే పౌష్టికాహారం, భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో మందుల రికార్డులు, ఇతర రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలోని ఆర్.ఓ.బి. ప్లాంట్ నిర్వహణ వివరాలు తెలుసుకున్న కలెక్టర్ అవసరాల మేరకు నూతన ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. టూ వీలర్ పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగికి వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్డిఎస్ కమిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, సీఎస్ఆర్ఎంఓ డా. కళావతి బాయి, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

**- పిల్లల ప్రవర్తన పై తల్లిదండ్రులు గమనించాలి.**
**- పట్టణ ఎస్ఐలు విజయలక్ష్మి, పీ.వీ.ఎన్ రావు**




భద్రాచలం సెప్టెంబర్ 25 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:డ్రగ్స్ నివారణపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు ఏఎస్పి అంకిత్ కుమార్ సంఖ్వర్ గార్ల ఆదేశానుసారం పట్టణ యస్.ఐలు విజయలక్ష్మి,పి.వి.ఎన్ రావుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ కొరకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యస్ ఐ లు మాట్లాడుతూ.కొందరు యువకులు డ్రగ్స్ బారిన పడి, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని అన్నారు. వ్యసనాలకు డబ్బులు లేకపోవడంతో దొంగతనాలకు పాల్పడుతూ యువత జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు అని అన్నారు.యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా జన్మనిచ్చిన తల్లిదండ్రుల కొరకు, కుటుంబం కొరకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ తమ పిల్లల ప్రవర్తనను పర్యవేక్షించాలని కోరారు. గంజాయి కి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసువారికి సమాచారం తెలపాలని కోరారు. సమాచారం తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు .ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు కందుల ప్రసాద్, రవి,ప్రసాద్ బాబు లు కూడా పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన జెడ్ పి హెచ్ ఎస్ బేతంపూడి విద్యార్థులు



టేకులపల్లి సెప్టెంబర్ 25 (నిజం చెబుతాం న్యూస్) టేకులపల్లి మండలంలోని బేతంపూడి జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులు రుద్రంపూర్ లో ఈ నెల 23, 24 తేదీలలో జరిగిన జోనల్ స్థాయి ఆటల పోటీలో ప్రతిభను చాటారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ధారావత్ శ్రీజ అండర్ 14 కేటగిరీ లో జిల్లా స్థాయి కబడ్డీ జట్టు కు ఎంపికయింది. అలాగే 9వ తరగతి విద్యార్థి బోడ సాయి కుమార్ 400మీటర్ ల పరుగు పందెంలో మొదటి బహుమతి, మరియు 600 మీటర్ల పరుగు పందెం లో 2వ బహుమతి ని సాధించి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అదేవిధంగా మాలోత్ అక్షయ్ షాట్ పుట్ లో 3వ బహుమతి , బానోత్ జ్యోతిక 200మీటర్ల పరుగుపందెంలో 3వ బహుమతి పొందడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ తారా సింగ్ గెలుపొందిన విద్యార్థులను మరియు పాఠశాల పి ఈ టి నాగలక్ష్మి ని అభినందిస్తూ జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు నాగేశ్వర్రావు, సరోజ్ కుమార్, సైదులు, గోపాల కృష్ణ, హైమావతి, ధనపూర్ణ పాల్గొని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఆకలి ఉన్నంతకాలం కమ్యూనిజం ఉంటుంది

**- సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**



భద్రాచలం సెప్టెంబర్ 25 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమ్యూనిస్టుల పని అయిపోయిందని కమ్యూనిజానికి కాలం చెల్లిందని కారు కూతలు కూసే మత ఛాందసవాదులకు శ్రీలంక ఎన్నికల ఫలితాలు ఒక చెంపపెట్టు లాంటిది అని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం అశోక్ నగర్ శాఖ ఏడవ మహాసభ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ సమాజంలో ఆకలి బాధలు ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని సమస్యలు ఉన్నంతకాలం పోరాటాలు కొనసాగుతాయని అన్నారు. దేశంలో రోజు,రోజుకు పెరిగిపోతున్న మతోన్మాదులకు బుద్ధి చెప్పేది ఒక కమ్యూనిస్టు పార్టీ లేనని అన్నారు.రాష్ట్రంలో కూడా పోరాటాలను ప్రారంభించే సమయం ఆసన్నమైందని ఎన్నికల అప్పుడు రేవంత్ ఇచ్చిన ఐదు గ్యారెంటీ లపై పోరాటాలకు ప్రజలు సిద్ధంగాఉండాలనిపిలుపునిచ్చారు. అశోక్ నగర్ కాలనీలో నెలకొన్న స్థానిక సమస్యలను అధ్యయనం చేసి ఈ మహాసభల వేదికలో పోరాటం రూపొందించుకోవాలని ప్రజా సమస్యలపై పోరాటాలే ఎజెండాగా మహాసభలు నిర్మించాలని మచ్చా కోరారు. శాఖ నుండి ఆల్ ఇండియా వరకు సాగే మహాసభలలో భవిష్యత్తు ఉద్యమాలకు కావలసిన పలు తీర్మానాలను మహాసభలు ఆమోదిస్తున్నాయని ఈ మహాసభలకు ప్రజల నుండి కూడా అపూర్వ స్పందన కలుగుతుందని మచ్చ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ అధ్యక్షత వహించగా మాజీ పార్లమెంట్ సభ్యులు విజయం బాబురావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట రామారావు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించగా పట్టణ కమిటీ సభ్యులు నాగరాజు, డి సీతాలక్ష్మి స్థానిక నాయకులు డి సతీష్ బాబు పుణ్యవతి తడికల కుమారి గణపతి అమ్మ, సూరమ్మ, సావిత్రమ్మ, రాణి ,వెంకటేశ్వర్లు, శివకుమారి, సీతమ్మ ,రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షా కవచ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



భద్రాచలం సెప్టెంబర్ 25 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గీత కార్మికులకు కాటమయ్య రక్షా కవచ్ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.గీత కార్మికులను ఆపద నుండి ఆదుకోవడానికి ప్రభుత్వం ఐఐటీ నిపుణులతో తయారు చేయించిన 'కాటమయ్య రక్షణ కవచం(మోకులు)' సేఫ్టీ కిట్లను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో గౌడలన్నకు శిక్షణ ఇచ్చి కిట్లు అందచేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మండల నాయకులు లంక అబ్బులు, మట్టా శివాజీ, పిలక వెంకటరమణ రెడ్డి, కోడి చంటి తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారవారోత్సవాల సందర్భంగా అంగన్వాడి కేంద్రాన్ని పర్యటించిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం సెప్టెంబర్ 25 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలం కాశీనగరం గ్రామంలో పోషకాహార వారోత్సవాలు సందర్భంగా అంగన్వాడి కేంద్రాన్ని పర్యటించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుఅంగన్వాడి కేంద్రంలో పోషకాహారానికి సంబంధించిన కూరగాయలు ఆకుకూరలు గుడ్లు మరియు సీట్లను పిల్లల తల్లిదండ్రులకు సందర్శన కొరకు ఏర్పాటు చేశారు.అంగన్వాడి ద్వారా పిల్లలకు పోషకాహారం అందే విధంగావార్డెన్లు,అంగన్వాడి ఆయాలు చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి తెల్లం సీతమ్మ, అంగన్వాడి టీచర్ పూసం రత్నవలి, పోనెం వీరమ్మ, కారం అలివేలు, మొర్రం లక్ష్మి, మీడియం సమ్మక్క, ఏ ఎన్ ఎం పుసం భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడి పై 308 సెక్షన్లు పెట్టి జైలుకు పంపిన కాంగ్రెస్ నాయకులు

**- సబ్ జైలులో వీరన్నతో మూలఖత్ అయినా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు**
**- అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్న అయా శాఖల అధ్యక్షకార్యదర్శులు సభ్యులు వీరన్న అభిమానులు ,**
**- ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే జైలుకి**

( నిజం చెబుతాం న్యూస్ ) సెప్టెంబర్ 25 తిరుమలాయపాలెం,,తిరుమలాయపాలెం పోలీసులు సోమవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో మీతో మాట్లడాలి అని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి ఎటువంటి విచారణ చేయకుండా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న పై కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ఉద్దేశంతో అతనిని జైలుకు పంపాలని సెక్షన్ 308 సబ్ క్లాజ్ 5 తప్పుడు కేసు పెట్టి రిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తల



పై అక్రమ కేసులు నాయకులను భయపెట్టాలని. బి ఆర్ ఎస్ ని దెబ్బతీయాలని చూస్తే అది మీ అవివేకం తప్ప మరొకటి ఉండదు బిఆర్ఎస్ ఉద్యమ ఉద్యమ నాయకుడైన మా కెసిఆర్ కు కేసులు కొత్తకాదు పోరాడి తెలంగాణ సాధించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బాపు కెసిఆర్ ఏర్పాటే దేయంగా పని చేస్తామని తెలియజేస్తూ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న పై పెట్టిన అక్రమ కేసులకు ఖండించిన మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, మండల కందాళ అధ్యక్షుడు దాసరి ఉదయ్, పగిడికత్తుల శ్రీకాంత్, పగిడికత్తుల సిద్దు, పాల్గొన్నారు

# పట్టణాల పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు దిశగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- డంప్ షెడ్ లకు వెంటనే సిసి రోడ్లు వేయించాలి**
**- తడి, పొడి చెత్త సెగ్రిగేట్ చేసేందుకు సంపూర్ణ ప్రణాళిక రూపొందించాలి**
**- పారిశుధ్య సిబ్బందిని క్షేత్రస్థాయిలో సంపూర్ణంగా వినియోగించాలి**
**- మున్సిపాలిటీల అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం బ్యూరో సెప్టెంబర్ 25 ( నిజం చెపుతాం న్యూస్)పట్టణాల పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మున్సిపాలిటీల అభివృద్ధి, పరిపాలనలో ప్రాధాన్యతలను ముందుగా గుర్తించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పారిశుధ్య అంశంలో గ్రిప్ కొంత కోల్పోతున్నామని, పట్టణాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణాల ఎంట్రీ, ఎగ్జిట్ వద్ద చెత్త ఉంటే మనం ఎంత ప్రయత్నం చేసినా పట్టణ పారిశుద్ధ్యానికి మంచి పేరు రాదని కలెక్టర్ తెలిపారు. డంప్ షెడ్ పై అధికారులు శ్రద్ధ వహించాలని, భూమి అందుబాటులో ఉంటే వెంటనే డంప్ షెడ్ కు సిసి రోడ్డు వేయాలని, భూమి లేని పక్షంలో భూ సేకరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి మున్సిపాలిటీ నుంచి రోజుకు ఎంత చెత్త వస్తుందో అంచనాలు రూపొందించాలని, దీనికి అనుగుణంగా డంప్ షెడ్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. డంప్ షెడ్ వద్ద సెగ్రిగేషన్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఇంటి నుంచి డంప్ యార్డ్ వరకు తడి, పొడి చెత్త సెగ్రిగేట్ చేసేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు నిరంతరం అవగాహన కల్పన, క్షేత్ర స్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించిన తర్వాత క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు మొదలగు వివిధ వర్గాలకు చెందిన ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. పట్టణాల్లో చెత్త అధికంగా ఉండే స్పాట్స్ లలో 15 స్పాట్స్ ను గుర్తించి వాటిని ముందుగా శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలలో మనం చేస్తున్న పనిని ప్రజలకు తెలిసేలా చూడాలని, శుభ్రం చేసిన ప్రాంతాల ఫోటోలు శుభ్రం చేయడానికి ముందు, తర్వాత తీసి వాటిని ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణాల్లో ఉన్న వ్యాపార, వాణిజ్య సంస్థల చెత్త తొలగింపుకు వారితో సమన్వయం చేసుకుంటూ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని



అన్నారు.పట్టణాల్లోని పారిశుధ్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో వంద శాతం రెగ్యులర్ గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అటెండెన్స్ పక్కాగా పర్యవేక్షించాలని, ప్రతి ఒక్కరికి నిర్దిష్ట బాధ్యతలు అప్పగించాలని అన్నారు. జిల్లాలో ఉన్న 3 మున్సిపాలిటీలు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పన్ను వసూలు పై శ్రద్ధ వహించి పూర్తి స్థాయిలో చేయాలని, అదే విధంగా స్థానిక పరిస్థితుల ఆధారంగా వాణిజ్య వ్యాపార సంస్థల ప్రాపర్టీ టాక్స్ రివాల్యుయేషన్ చేయాలనీ కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు టి.యూ.ఎఫ్.ఐ.డి.సి, డి.ఎం.ఎఫ్.టి, పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి నిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతినీ అదనపు కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు రవి బాబు, అహ్మద్ షఫీఉల్లా, వేణు, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

భద్రాచలం సెప్టెంబర్ 25 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలం చిన్న బండి రేవు గ్రామంలో ప్రాథమిక వైద్య శిబిరాన్ని సందర్శించి అనారోగ్యంతో బాధపడుతున్న వారి సమస్యలు అడిగి తెలుసుకుని,వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



వెంకట్రావు.మాట్లాడుతూహాస్పిటల్లోని డాక్టర్లతో మాట్లాడి పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందే విధంగా చుడాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని ఏదైనా అనారోగ్య సమస్య వస్తే వెంటనే డాక్టర్లను కలిసి సమస్యకు తగ్గ వైద్యం చేయించుకోవాలని తెలియజేశారు.వైద్యం పరంగా నిత్యం ప్రభుత్వ ఆసుపత్రులను పర్యటిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. గిరిజనులు గిరిజనేతరులు మరియు గ్రామీణ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.కిఅభినందనలుతెలియజేస్తున్నారఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, నాయకులు లంక అబ్బులు,మట్టా శివాజీ, దర్శి సాంబశివరావు మరియు గ్రామ యువకులు,అంగన్వాడి టీచర్ పూసం రత్నవలి, పోనెం వీరమ్మ, కారం అలివేలు, మొర్రం లక్ష్మి , మీడియం సమ్మక్క, ఏ ఎన్ ఎం పుసం భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్ట్ పార్టీ ( మార్క్సిస్ట్ ) కాకరవాయి గ్రామ శాఖ 15వ మహాసభ

**- పాలేరు సిపిఎం ఇన్చార్జి బండి రమేష్**
**- మాజీ మండల కార్యదర్శి అంగిరేకుల నరసయ్య**
**- డివైఎఫ్ఐ అధ్యక్షుడు షేక్ బషీరుద్దీన్**
**- గ్రామ కార్యదర్శి వీరబోయిన నాగయ్య**

( నిజం చెబుతాం న్యూస్ ) సెప్టెంబర్ 25 తిరుమలాయపాలెం,, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామ బాబు సిపిఎం ఆధ్వర్యంలో నూతన గ్రామ శాఖను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా కార్యవర్గ సభ్యులు పాలేరు ఇన్చార్జి బండి రమేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్కె బషీరుద్దీన్ సిఐటియు




మండల కార్యదర్శి వీరన్న సిపిఎం మండల మాజీ కార్యదర్శి బింగి రమేష్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం సిపిఎం సభ్యులు మండల కమిటీ సభ్యులు కొత్తపెల్లి వెంకన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వీరబోయిన నాగయ్య ని గ్రామ సిపిఎం కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొత్తపెల్లి ఎంకన్న గుండాల ఎంకన్న కుల్లోజు పరిపూర్ణాచారి కొత్తపెల్లి మధు సురిగి సతీష్ కొత్తపెల్లి నాగరాజు పెనుగొండ గోవిందయ్య కొత్త మధు కొత్తపెల్లి నవీన్ మక్కల ఉపేందర్ కుంభం నరసయ్య అనిత,కొత్తపెల్లి,పద్మ, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో సిపిఎం సభ్యులు సిపిఎం సానుభూతిపరులు పాల్గొని విజయవంతంగా నిర్వహించినారు

## ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలి

**- సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య**

భద్రాచలం సెప్టెంబర్ 25 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలం భీమవరం గ్రామంలో జరిగిన మారాయిగూడెం 7వ శాఖా మహాసభ, భీమవరం 8వ శాఖ మహాసభ కామ్రేడ్ మాజీ మండల కమిటీ సభ్యులు అమరజీవి సోయం వీరస్వామి నగర్ మాజీ సర్పంచ్ సోయం భద్రయ్య ప్రాంగణంలో కామ్రేడ్ అపక సత్యం, అపక రంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ రెండు మహాసభలలో సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య లు మాట్లాడుతూ ప్రతి సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, దుమ్ముగూడెం మండలంలో సిపిఎం పార్టీని పూర్వ వైభవం తీసుకొని రావాలని అమరవీరుల స్ఫూర్తితో ఆందోళన పోరాటాలు చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు, కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం జమిలీ ఎన్నికలు అనే పేరుతో మరో మోసానికి తెరలేపుతుందని వారు ఈ సందర్భంగా విమర్శించారు, రాజ్యాంగ ఉల్లంఘన చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని దుమ్ముగూడెం మండలంలోని కాదు ఈ రాష్ట్రం దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు బిజెపి పార్టీ కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని సందర్భంగా వారు గుర్తు చేశారు, తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారాల్లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు మా తీసేస్తామని మాయమాటలు చెప్పి మోసం చేశారని అన్నారు రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, అదేవిధంగా కొత్త రేషన్



కార్డులు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, మారాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివాసీ రైతులు తరతరాలుగా సాగు చేస్తున్న ప్రభుత్వ భూములకు ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదని, గత 2002 సంవత్సరంలో ఇచ్చిన పట్టాలు చల్లని ఇప్పుడు రెవిన్యూ అధికారులు అదేవిధంగా గత తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కొత్త పట్టాలు ఇవ్వలేదని వెంటనే ప్రభుత్వ అసైన్మెంట్ భూములలో సాగు చేస్తున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని అన్నారు ,అదేవిధంగా త్రీఫేస్ కరెంట్ సౌకర్యం కల్పించాలని గత నాలుగు సంవత్సరాల క్రితం కట్టిన వాళ్లకు ఇంతవరకు త్రీఫేస్ కరెంట్ లైన్లు ఇవ్వలేదని ప్రభుత్వానికి అధికారులకు గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఎం మండల కమిటీ సభ్యులు సోయం నాగమణి మాజీ సర్పంచ్ తోడం తిరుపతిరావు, నూతనంగా మళ్ళీ తిరిగి శాఖ కార్యదర్శిగా ఎన్నికైన కోడి వీరస్వామి, మారాయిగూడెం నూతన కార్యదర్శిగా ఎన్నికైన సున్నం వెంకటేశ్వర్లు, సోడే రాముడు, సోంది అర్జున్, సోయం ముత్తయ్య, సోంది శివశంకర్, సున్నం సురేష్, వెంకటరమణ, మచ్చా పుల్లయ్య, సుబ్బయ్య, రాజు, భూపతి, సోడే వెంకటేశ్వర్లు, సోయం కామయ్య, గణేష్, రవి, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్యు 50 వసంతల పోస్టర్స్ ఆవిష్కరణ

భద్రాచలం సెప్టెంబర్ 25 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇల్లందు:ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు ఏర్పడి అక్టోబర్- 12,13 తేదీలలో 50 వసంతాలు (సంవత్సరాలు) పూర్తికావస్తున్న సందర్భంగా బుధవారం:ఇల్లందు పట్టణంలోని డిగ్రీ కళాశాల నందు పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ.తెలంగాణ రైతాంగ పోరాటం, నక్సల్బరీ, శ్రీకాకుళం గిరిజనుల పోరాటాల ప్రేరణతో, జాతీయ ఉద్యమ నాయకుల స్ఫూర్తితో శాస్త్రీయ విద్యాసాధనకై, సమ సమాజ స్థాపన లక్ష్యంతో పిడిఎస్ యు ఏర్పడింది.ఉస్మానియా యూనివర్సిటీలో అనుభౌతిక శాస్త్రం గోల్డ్ మెడల్ సాధించిన జార్జిరెడ్డి క్యాంపస్ పరిస్థితులను, సమాజ స్థితిగతులను అధ్యయనం చేసి పిడి ఎస్ యు ని స్థాపించగా జార్జిరెడ్డి మరణానంతరం, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని రాష్ట్రమంతా విస్తరించి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా 1974 అక్టోబర్ 12, 13 తేదీలలో ప్రథమ మహాసభను జరిపి పి డి ఎస్ యు ని నిర్మాణం చేశాడు.గతంలో ప్రస్తుతం పరిస్థితుల రూపాలు మారినవి తప్ప విద్యరంగ సమస్యలు, సమాజంలో అసమానతలు అలాగే ఉన్నాయని విద్యార్థులపై తమ చుట్టూ ఉన్న పరిసరాలు తప్పక ప్రభావితం చూపుతాయని ఇలాంటి క్రమంలో విద్యార్థులు తమ చదువులతో పాటు సమాజంలో ఉన్న అణిచివేత, అసమానతల పై ఉద్యమాలను



కొనసాగించాలని విద్యారంగంలో సమస్యల పరిష్కారం కొరకు, కనీస వసతులు ఏర్పాటు కొరకు ప్రగతిశీల విద్యార్థులు చేసిన పోరాటాలు ఎన్నో ఫలితాలు ఇచ్చాయని నేడు కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో విద్యా వ్యవస్థను కాషాయీకరణ చేయాలని చూస్తున్నాయని, ప్రైవేటు, కార్పొరేటు శక్తులు విద్యాను వ్యాపార సరుకుగా మార్చటం వలన నేడు అనేకమంది పేద విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని, ఎన్ని చట్టాలు వచ్చిన బాల కార్మిక వ్యవస్థ రూపుమాపడం లేదని సమాజంలో రోజు రోజుకీ పసి పిల్లల మొదలు వృద్ధ మహిళలు అని తేడా లేకుండా అత్యాచారాలు పెరుగుతున్నాయని, విద్య వ్యాపార సరుకుగా మారటం మూలాన కనీస విలువలు అందడం లేదని ఇవన్నీ కూడా సామ్రాజ్యవాద విజయ సంస్కృతి రూపాలని వీటన్నింటిని విద్యార్థులు ప్రగతిశీల భావాలతో తిప్పి కొట్టాలని సమాజంలో అణిచివేత దోపిడీలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కే.ప్రశాంతి. వి.వివేక్.పవన్.గౌతమి.నవీన్.జె.సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ను వెంటనే అమలు చేయాలి

**-సేవాలాల్ సేన మండల అధ్యక్షులు తేజావత్ సురేష్ నాయక్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి( నిజం చెపుతాం) సెప్టెంబర్ 25: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ను వెంటనే అమలు చేయాలని మణుగూరు మండల సేవాలాల్ సేన అధ్యక్షులు తేజావత్ సురేష్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో బుధవారం సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తేజావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ ..రైతు భరోసా ఇస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించి అధికారంలోకి వచ్చి నెలలు



గడుస్తున్న ఇప్పటికీ దానిపై స్పష్టమైన ప్రకటన చేయడం లేదని ఘాటుగా ఆరోపించారు. రబీ సీజన్ లో గత కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధునే ఆలస్యంగా ఇచ్చి చేతులు దులిపేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వానాకాలం పంటలు ప్రారంభమై రోజులు గడిచిపోతున్న సర్కార్ లో ఎలాంటి చలనం లేకుండా పోతుందని ఒకపక్క రుణమాఫీ పై రైతుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుందని అర్హులైన చాలామందికి రుణమాఫీ సక్రమంగా జరగడం లేదని దీంతో రైతులు బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క వానాకాలం పంటల సాగులో రైతులు మునిగిపోయారు ఈ నేపథ్యంలో వారికి అందాల్సిన పెట్టుబడి సాయం వారికి అంద కుండ పోతుందని అన్నారు. రైతు భరోసా ఇస్తారా లేదంటే రైతుబంధునే ఇస్తారా అన్న తర్జనభర్జనలో రైతులు ఉన్నారని అన్నారు. సమయానికి ఇంత పెట్టుబడి సాయం అందితే రైతులకు ఎంతో ఆసరా అవుతుందని గత ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రారంభిస్తే క్రమేపి ఆ పథకం లక్ష్యాన్ని నీరు గార్చేలా రేవంత్ సర్కార్ వ్యవహరిస్తుందని అన్నారు. ఇస్తానన్న రైతు భరోసా ఇవ్వకుండా రైతులపై భారం మోపుతోందని విమర్శించారు. రైతులు ఆశగా ఎదురు చూసిన రుణమాఫీ పై రకరకాల కండిషన్లు పెడుతూ దాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని ఇంకా నాన్చుడు ధోరణిలోనే సర్కారు పనిచేస్తుందని అన్నారు. వానాకాలం దాటిపోతున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడం రైతులను నిరశకు గురి చేస్తుందని పంట సాగు కోసం అప్పులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్ నుంచి రైతుబంధులో మార్పులు వస్తాయని రైతుల ఆశించారు కానీ ఫలితం లేకుండా పోయిందని అన్నారు కేసీఆర్ సర్కార్ ఎకరాకు రూ 5000 ఇచ్చింది అయితే కాంగ్రెస్ దాన్ని రైతు భరోసాగా పేరు మార్చి ఎకరాకు రూ 7500 ఇస్తామని ప్రకటించి ఈరోజు వరకు ఇవ్వకుండా రైతులకు మోసం చేస్తూ వస్తుందని అన్నారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది కానీ అధికారం చేపట్టాక ఎవరికి కౌలు భరోసా ఇవ్వలేదని అన్నారు. రబీ సీజన్ లో కుడా ఎకరాకు రూ 5000 మాత్రమే ఇచ్చిందని కౌలు రైతులను అసలు పరిగణలోకి తీసుకోలేదు దీంతో ఖరీఫ్ సీజన్ లో అయిన పరిస్థితి మారుతుందని రైతు భరోసాను ప్రభుత్వం ఇస్తుందని అందరూ భావించారు కానీ వాస్తవ పరిస్థితులు దానికి విరుద్ధంగా ఉన్నాయి రైతు రుణమాఫీ చుట్టే అధికార గణమంతా ఉంటే ఇక రైతు భరోసా ఎప్పుడు ఇస్తుందో అర్థం కావడం లేదని అన్నారు ఇదిలా ఉంటే రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులు ఉండగా కౌలు రైతులు 25 లక్షల వరకు ఉంటారని కౌలు రైతులను గుర్తించే విధివిధానాలను మంత్రివర్గ ఉపసంఘం ఇంకా ఖరారు చెయ్యనే లేదు ఇవన్నీ పూర్తి అయితే కానీ రైతు భరోసా పడే అవకాశం లేకుండా పోయిందని ఇటు రైతు బంధు రాక అటు రైతు భరోసా పడక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసాను కౌలు రైతులకు కూడా కౌలు రైతు భరోసాను వెంటనే ప్రకటించకపోతే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో కలసి వచ్చే ప్రజా సంఘాల తో పోరాటం ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన ప్రేమ్ కుమార్, నాగేశ్వరరావు, నరేష్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అసంబద్ధమైన సర్దుబాటు జి ఓ ను ఉపసంహరించుకో వాలి



టేకులపల్లి సెప్టెంబర్ 25( నిజం చెబుతాం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అసంబద్ధమైన సర్దుబాటు జి ఓ 25 ను ఉపసంహరించుకో వాలని టి ఎస్ టి టీ ఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర సహ అధ్యక్షులు హత్తిరామ్ నాయక్ డిమాండ్ చేశారు.బుధవారం సులానగర్ ఉన్నత పాఠశాల లో జరిగిన ప్రశస్త ఆప్ ట్రైనింగ్ లో మాట్లాడారు. వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తూ పెద విద్యార్దులకు విద్యకు దూరం చేయడమే నని అన్నారు. పీ ఆర్ సి నీ వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 5 డి ఎ లను వెంటనే ఇవ్వాలని, 317 జి ఓ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ టీ ఏ రాష్ట్ర నాయకులు సారయ్య, టి ఎస్ టీ టీ ఎఫ్ మండల అద్యక్షులు పూల్సింగ్, వెంకట్రావు, సర్వాన్, మంగిలాల్, క్రిష్ణ, వీరన్న, పార్వతీ, సుశీల, జ్యోతి, విజయ, లక్మి , సీతా, సుహాసిని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో పిడిఎస్యు అర్థ శతాబ్ద ఉత్సవాలను జయప్రదం చేయండి

**- మండలం బచ్చోడు గ్రామంలో పిడిఎస్యు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ**
**- పి డి ఎస్ యు అర్థ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి**
**- పిడిఎస్యు పూర్వ విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా నాయకులు గొర్రెపాటి రమేష్**

( నిజం చెబుతాం న్యూస్ ) సెప్టెంబర్ 25 పాలేరు,,హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఠాగూర్ ఆడిటోరియంలో అక్టోబర్ 24న జరగబోయే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు అర్థ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం కోరుతూ తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో పూర్వ పిడిఎస్యు నాయకుల ఆధ్వర్యంలో సంఘం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా పూర్వ పిడిఎస్యు ఖమ్మం జిల్లా నాయకులు గొర్రెపాటి రమేష్ మాట్లాడుతు ఉస్మానియా యూనివర్శిటీ లో జార్జ్ రక్తంతో తడిసిన బిగి పిడికిలి పతాకం నేడు విప్లవ విద్యార్థి శ్రేణులకు ఆదర్శమని తను అమరత్వం పొందిన తర్వాత జె.సి. ఎస్. ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, కోలా శంకర్స్నేహలత, రంగవల్లి లాంటి త్యాగాల చరిత్రతో విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేశాయని పీ.డీ.ఎస్.యూ కోట్లాది విద్యార్థులకు మార్గదర్శమని అన్నారు. ఈ దేశంలో పేదలు అట్టడుగు వర్గాలకు చెందిన




విద్యార్థులందరికీ సమానమైన, శాస్త్రీయమైన విద్యను అందించాలని, విద్యార్థి ఉద్యమాలను కొనసాగిస్తున్నారని వారు అన్నారు అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయిలో జరిగే 50 అర్థ శతబ్ద వసంతోత్సవ సభలో 50 ఏళ్ల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించి, విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు.సభకు విద్యార్థులు, పూర్వ, ప్రస్తుత పీడీఎస్యు నాయకులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, సభను విజయవంతం చేయాలని కోరారు.0ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పూర్వ జిల్లా నాయకులు దారమల్ల శంకర్,నందిపాటి గురవయ్య, శ్రీరామ్,లక్ష్మణ్,సతీష్, వెంకన్న, రవి, గజ్జి నవీన్, శివ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.